

చంద్రబాబుకు బుద్ధిని ఇవ్వాలని పూజ చేసేందుకు వెళితే తమపై కేసు పెట్టారు


# అఖండ భూమి

AKANDA BHOOMI TELUGU DAILY

ఎడిటర్ : యం. ఈశ్వరయ్య సంచలన దినపత్రిక




మున్సిపల్ ఎన్నికలు... రెబల్స్‌కు జగ్గారెడ్డి గట్టి హెచ్చరిక


ప్రచురణ:కర్నూలు,ఆంధ్రప్రదేశ్ సంపుటి : 03 సంచిక : 349 ఎడిటర్ : ఎం ఈశ్వరయ్య పేజిలు : 08, బుధవారం 04-02-2026 సెల్ : 9440912389, 9490315559 వెల రూ. 2 రూ/

Published From kurnool : Circulated at Srikakulam,VishakaPatanam,Vijayanagaram, East Godavari, West Godavari, Krishna, Guntur, Prakasam, Nellore, Chittoor, Kurnool,


# రాష్ట్రంలో హింసను ప్రేరేపించాలని చూస్తోంది..

## రెచ్చగొట్టే ప్రయత్నాలు చేస్తోందని... ఆ ట్రాప్ లో పడొద్దు

- వైసీపీపై చంద్రబాబు ఫైర్
- అధికారం కోల్పోయామనే అసహనంతో రెచ్చగొట్టేందుకు యత్నం
- ఆ పార్టీ ట్రాప్ లో పడొద్దంటూ పార్టీ నేతలకు సూచన
- మంత్రులు, టీడీపీ సీనియర్ నేతలతో సీఎం టెలీకాన్ఫరెన్స్




అమరావతి: ఆంధ్రప్రదేశ్ లో అలజడి సృష్టించాలని, హింసను ప్రేరేపించాలని వైసీపీ ప్రయత్నిస్తోందని ముఖ్యమంత్రి చంద్రబాబు ఆరోపించారు. ఇందులో భాగంగానే రెచ్చగొట్టే ప్రయత్నాలు చేస్తోందని... ఆ ట్రాప్ లో పడొద్దని టీడీపీ నేతలకు ఆయన సూచించారు. ఈ మేరకు మంత్రులు, పార్టీ సీనియర్ నేతలతో ఆయన ఈ రోజు ఉదయం టెలీకాన్ఫరెన్స్ నిర్వహించారు. అధికారం కోల్పోయామనే అసహనంతోనే వైసీపీ రెచ్చగొట్టాలని చూస్తోందని చంద్రబాబు చెప్పారు. మిగతా..2లో

## ఇదేనా మీ రూల్ ఆఫ్ లా?

### కూటమి ప్రభుత్వంపై రోజా ఫైర్



- చంద్రబాబు ప్రభుత్వంపై మాజీ మంత్రి రోజా తీవ్ర విమర్శలు
- అధికారంలోకి రాగానే వైసీపీ నేతలపై దాడులు చేస్తున్నారని ఆరోపణ
- పలువురు మాజీ మంత్రులు, నేతల ఇళ్లపై దాడులు జరిగాయన్న రోజా
- ఇదేనా చంద్రబాబు చెప్పిన 'రూల్ ఆఫ్ లా' అని సూటి ప్రశ్న
- సాక్షి, డెక్కన్ క్రానికల్ కార్యాలయాలపైనా దాడులని వెల్లడి

## పసిడి ప్రియులకు శుభవార్త.. బంగారం, వెండి ధరలు రికార్డు స్థాయిలో పతనం!

తులం బంగారంపై ఒక్కరోజే రూ.9,050 పతనం



కిలో వెండిపై ఏకంగా రూ.50,000 తగ్గుదల

లాభాల స్వీకరణతోనే తగ్గుతున్నాయని అంచనా

# కేంద్ర ప్రభుత్వానికి ఆలోచనలు కరవయ్యాయి

- బడ్జెట్‌పై ఖర్గే విమర్శలు.. దీటుగా బదులిచ్చిన బీజేపీ
- ప్రభుత్వానికి విధానపరమైన దార్శనికత లోపించిందన్న ఖర్గే
- ప్రధాని మోదీకి వికసిత్ భారత్ పై స్పష్టమైన విజన్ ఉందన్న కమలం
- ఆర్థిక క్రమశిక్షణ, జాతీయ భద్రతకు బడ్జెట్‌లో ప్రాధాన్యమన్న బీజేపీ



ఢిల్లీ: కేంద్ర బడ్జెట్ 2026-27పై కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే చేసిన తీవ్ర విమర్శలకు బీజేపీ గట్టిగా బదులిచ్చింది. ప్రధాని మోదీ అభివృద్ధి అజెండాను, ప్రపంచ ఆర్థిక వాస్తవాలను కాంగ్రెస్ విస్మరిస్తోందని కమలం పార్టీ అధికార ప్రతినిధి ప్రతుల్ షా డియో మండిపడ్డారు. ఈ సందర్భంగా ప్రతుల్ షా మాట్లాడుతూ, మిగతా..2లో

## 93 ఏళ్ల వయసులో 'మెట్రోమ్యాన్' కొత్త లక్ష్యం..

# కేరళ హైస్పీడ్ రైలుపై శ్రీధరన్ పట్టు



93 ఏళ్ల వయసులోనూ తగ్గని స్ఫూర్తితో 'మెట్రోమ్యాన్' శ్రీధరన్

కేరళ హైస్పీడ్ రైలు ప్రాజెక్టు కోసం కార్యాలయం ప్రారంభం

# చైనా యుద్ధ ట్యాంకులు భారత్ సరిహద్దులను దాటాయి

- రాహుల్ గాంధీ వ్యాఖ్యలపై లోక్‌సభలో వాగ్వాదం
- రాహుల్ గాంధీ వ్యాఖ్యలపై బీజేపీ సభ్యుల నిరసన
- ఆర్మీ మాజీ చీఫ్ పుస్తకంలోని అంశాలను ప్రస్తావించిన రాహుల్ గాంధీ
- ప్రచురణ కాని పుస్తకంలోని అంశాల గురించి మాట్లాడవద్దన్న బీజేపీ



ఢిల్లీ: ఐదేళ్ల క్రితం నాటి డొక్లామ్ సరిహద్దు ఉద్రిక్తతల అంశాన్ని లోక్ సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ ప్రస్తావించడంతో గందరగోళం ఏర్పడింది. చైనా యుద్ధ ట్యాంకులు భారత్ సరిహద్దులను దాటాయని రాహుల్ గాంధీ లోక్‌సభలో అన్నారు. ఆయన వ్యాఖ్యలపై బీజేపీ సభ్యులు నిరసన తెలిపారు. మిగతా..2లో

## ఫోన్ ట్యాపింగ్ కేసు విచారణపై

# కవిత కీలక వ్యాఖ్యలు

- సిట్ పిలిస్తే విచారణకు వెళతానన్న జాగృతి అధ్యక్షురాలు
- విచారణ సుదీర్ఘంగా కొనసాగడంపై విమర్శలు
- త్వరగా పూర్తిచేసి దోషులను శిక్షించాలని డిమాండ్




హైదరాబాద్: తెలంగాణలో సంచలనం సృష్టించిన ఫోన్ ట్యాపింగ్ కేసుపై జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత కీలక వ్యాఖ్యలు చేశారు. ట్యాపింగ్ వ్యవహారంలో విచారణను తొందరగా ముగించి దోషులకు శిక్ష పడేలా చేయాలని డిమాండ్ చేశారు. ఫోన్ ట్యాపింగ్ కేసును సిట్ విచారిస్తున్న విషయం తెలిసిందే. ఈ కేసులో అధికారులకు మిగతా..2లో

## ఏపీ, తెలంగాణలకు హైస్పీడ్ రైళ్లు గేమ్ ఛేంజర్..

### బెంగళూరుకు 2 గంటల్లో చేరుకోవచ్చు: అశ్వినీ వైష్ణవ్



తెలంగాణ, ఏపీ, తమిళనాడు మధ్య ఆర్థిక, హెల్త్ టూరిజం అభివృద్ధి చెందుతుందన్న కేంద్రమంత్రి

బడ్జెట్‌లో తెలంగాణలో రైల్వే పనులకు రూ.5,454 కోట్లు కేటాయింపు



# నిడదవోలులో 3 ఎక్స్‌ప్రెస్ రైళ్లు ఆపండి...

## కేంద్ర మంత్రికి పురందేశ్వరి విజ్ఞప్తి

- కేంద్ర రైల్వే మంత్రి అశ్వినీ వైష్ణవ్‌ను కోరిన రాజమండ్రి ఎంపీ పురందేశ్వరి
- జన్మభూమి, కోకనాడ, లోకమాన్య తిలక్ ఎక్స్‌ప్రెస్‌ల నిలుపుదలకు వినతి
- ప్రయాణికుల ఇబ్బందులను తొలగించి, రైల్వే ఆదాయం పెంచాలని సూచన

అమరావతి: ప్రయాణికుల సౌకర్యార్థం తూర్పు గోదావరి జిల్లా మిగతా..2లో

## తెలంగాణకు అప్పుడే తాడిచెర్ల-

# 1 గనులు కేటాయించాం

2015 ఆగస్ట్ 31న తెలంగాణ విద్యుత్ సంస్థకు కేటాయించినట్లు వెల్లడి

రాజ్యసభలో ప్రశ్నోత్తరాల సమయంలో తాడిచెర్ల కోల్ బ్లాక్ గురించి స్పందించిన కేంద్రమంత్రి



బొగ్గు గనులను ప్రభుత్వరంగ సంస్థలకు కేటాయించడం లేదన్న తమిళనాడు ఎంపీ

ఢిల్లీ: తాడిచెర్ల-1 బొగ్గు గనుల విషయంలో కేంద్ర ప్రభుత్వం స్పష్టతనిచ్చింది. 2015 ఆగస్ట్ 31న తెలంగాణ విద్యుత్ సంస్థకు దీనిని కేటాయించినట్లు తెలిపింది. ఈ మేరకు కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి రాజ్యసభలో వెల్లడించారు. 2019 మార్చిలో ఉన్నత స్థాయి కమిటీ నివేదిక ఆమోదం అనంతరం, 2020 జూన్ నుంచి బొగ్గు గనుల కేటాయింపుల ప్రక్రియ మారినట్లు తెలిపారు. మిగతా..2లో




## ఇప్పుడు రేవంత్ రెడ్డికి సమాచారం ఎలా వస్తుందో, నాడు కేసీఆర్‌కు అలాగే వచ్చింది

- ఫోన్ ట్యాపింగ్ చేయాల్సిన అవసరం తమకు లేదన్న కేటీఆర్
- పరిస్థితి చూస్తుంటే మళ్లీ ఉద్యమం రోజులు గుర్తుకు వస్తున్నాయని వ్యాఖ్య
- ఫోన్ ట్యాపింగ్ కేసులో అబద్ధాలు ఒక్కటొక్కటి తెలిపోతున్నాయన్న కేటీఆర్

# నేరాలు చేస్తాం.. ప్రశ్నించవద్దంటే ఎలా?

"నిజాం పాలకులకు వ్యతిరేకంగా రావి నారాయణరెడ్డి పోరాటం చేశారు

నాడు ప్రజల కష్టాలు, రాచరిక పోకడలు, అరాచక చర్యలపై పోరాడారు




హైదరాబాద్: రావి నారాయణరెడ్డి స్ఫూర్తితో తాము పనిచేస్తున్నామని తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. అమరవీరుల స్మారక ట్రస్టు ఆధ్వర్యంలో హైదరాబాద్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో రావి నారాయణరెడ్డి పురస్కారాన్ని జస్టిస్ సుదర్శన్‌రెడ్డికి సీఎం ప్రదానం చేశారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడారు. "నిజాం పాలకులకు వ్యతిరేకంగా రావి నారాయణరెడ్డి పోరాటం చేశారు. నాడు ప్రజల కష్టాలు, రాచరిక పోకడలు, అరాచక చర్యలపై పోరాడారు. 500 ఎకరాల భూమిని పేదలకు పంచి ఆదర్శంగా నిలిచారు. స్వేచ్ఛను హరించి, హక్కులకు భంగం కలిగిస్తే తిరుగుబాటు వస్తుంది. ప్రజల తిరుగుబాటు సాయుధ పోరాటంగా మారుతుందని ఆయన చాటి చెప్పారు. 60 ఏళ్లు వచ్చేసరికి రాజకీయ పదవీ విరమణ చేసిన గొప్ప నాయకుడు రావి నారాయణరెడ్డి. ప్రజల నుంచి తిరస్కారం పొందినా.. నేటి నేతలకు పదవీ వ్యామోహం పోవడం లేదు. తెలంగాణలో పదవులన్నీ కేసీఆర్ కుటుంబం అనుభవించింది. వందల ఎకరాల ఫామ్‌హౌస్‌లు, వేల కోట్ల వ్యాపారాలు మీకెలా వచ్చాయి..? బీఆర్ఎస్ నేతలు చేయాల్సిన తప్పులన్నీ చేశారు. నేరాలు చేస్తాం.. పశ్నించవద్దని మీరెలా అంటారు? అక్రమ మార్గాలు ఎంచుకున్నప్పుడు ప్రజాస్వామ్యబద్ధంగా విచారణ తప్పదు" అని సీఎం స్పష్టం చేశారు. రావి నారాయణ రెడ్డి నేషనల్ అవార్డు పొందడం ఎంతో గొప్పదిగా భావిస్తానని అవార్డు గ్రహీత జస్టిస్ సుదర్శన్ రెడ్డి అన్నారు. రావి నారాయణ రెడ్డి నిత్య చైతన్య స్ఫూర్తి అని కొనియాడారు. సొంత ఆస్తులను ప్రజలకు పంచిన మహానుభావుడని ప్రశంసించారు.

### ఇదేనా మీ రూల్ ఆఫ్ లా?

## కూటమి ప్రభుత్వంపై రోజా ఫైర్

అమరావతి: తెలుగుదేశం పార్టీ నేతృత్వంలోని కూటమి ప్రభుత్వంపై వైసీపీ నేత, మాజీ మంత్రి రోజా తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. రాష్ట్రంలో టీడీపీ అధికారంలోకి వచ్చిన నాటి నుంచి వైసీపీ నేతలు, వారి ఆస్తులు, పార్టీ కార్యాలయాలే లక్ష్యంగా దాడుల పరంపర కొనసాగుతోందని ఆమె తీవ్ర ఆరోపణలు చేశారు. రాష్ట్రంలో శాంతిభద్రతలు పూర్తిగా క్షీణించాయని, ఈ పరిస్థితులకు ప్రభుత్వమే బాధ్యత వహించాలని ఆమె డిమాండ్ చేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబు చెబుతున్న 'రూల్ ఆఫ్ లా' (చట్టబద్ధమైన పాలన) ఇదేనా? అంటూ ఆమె సూటిగా ప్రశ్నించారు. ఈ సందర్భంగా, రాష్ట్రవ్యాప్తంగా వైసీపీ నేతలపై జరిగిన దాడుల జాబితాను ఆమె వివరించారు. మాజీ మంత్రులు అంబటి రాంబాబు, జోగి రమేశ్, కొడాలి నాని, పేర్ని నాని, దాడిశెట్టి రాజా ఇళ్లతో పాటు, వల్లభనేని వంశీ, ముద్రగడ పద్మనాభం, భూమన కరుణాకర్ రెడ్డి, కేతిరెడ్డి పెద్దారెడ్డి, నల్లపురెడ్డి ప్రసన్న కుమార్ రెడ్డి వంటి సీనియర్ నేతల నివాసాలపై దాడులు జరిగాయని ఆమె పేర్కొన్నారు. హిందూపురం వైసీపీ కార్యాలయం, మార్గాని భరత్ కార్యాలయాలపై కూడా దాడి చేశారని తెలిపారు. అంతేకాకుండా, దేవినేని అవినాశ్, విడదల రజినిపై దాడికి యత్నించారని, ఎమ్మెల్సీ రమేశ్ యాదవ్‌పై దాడి జరిగిందని వివరించారు. తనపై కూడా ఓ వ్యక్తిని ప్రయోగించి బూతులతో దాడి చేయిస్తున్నారని రోజా ఆవేదన వ్యక్తం చేశారు. ఈ దాడులు కేవలం రాజకీయ నాయకులకే పరిమితం కాలేదని, పత్రికా కార్యాలయాలపైనా జరిగాయని రోజా ఆరోపించారు. సాక్షి, డెక్కన్ క్రానికల్ మీడియా సంస్థల ఆఫీసులపై జరిగిన దాడులను ఆమె తీవ్రంగా ఖండించారు. రాష్ట్రంలో ఇంత జరుగుతున్నా ప్రభుత్వం ఎందుకు మౌనంగా ఉందని ఆమె ప్రశ్నించారు. అధికారంలోకి వచ్చాక ప్రతిపక్ష నేతలను లక్ష్యంగా చేసుకోవడం దారుణమని, చంద్రబాబు పాలనలో ప్రజాస్వామ్యం అపహాస్యం పాలవుతోందని రోజా విమర్శించారు. ఈ దాడులన్నింటికీ ప్రభుత్వమే నైతిక బాధ్యత వహించాలని ఆమె స్పష్టం చేశారు.

### పసిడి ప్రియులకు శుభవార్త.. బంగారం,

## వెండి ధరలు రికార్డు స్థాయిలో పతనం!

డిల్లీ: బంగారం, వెండి ధరలు భారీగా పతనమయ్యాయి. ఆల్ టైమ్ గరిష్ఠ స్థాయికి చేరిన తర్వాత, గత నాలుగైదు రోజులుగా పసిడి, వెండి ధరలు నేలచూస్తున్నాయి. ఈ క్రమంలో ఇవాళ ఒక్కరోజే బంగారం ధర రికార్డు స్థాయిలో పడిపోయింది. ఈ పరిణామం పెట్టుబడిదారులకు షాక్ ఇవ్వగా, కొనుగోలుదారులకు ఊరటనిచ్చింది. (ఫిబ్రవరి 2) ఉదయం 9:30 గంటల సమయానికి హైదరాబాద్ మార్కెట్లో 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర ఏకంగా రూ.9,050 తగ్గి రూ.1,51,530కి చేరింది. అలాగే, 22 క్యారెట్ల తులం బంగారం ధర రూ.8,300 తగ్గి రూ.1,38,900 వద్ద ట్రేడ్ అవుతోంది. దేశ రాజధాని ఢిల్లీలో కూడా దాదాపు ఇదే పరిస్థితి కొనసాగుతోంది. అక్కడ 24 క్యారెట్ల పసిడి ధర రూ.1,51,680గా నమోదైంది.

#### పసిడి బాటలోనే వెండి

బంగారం బాటలోనే వెండి కూడా పయనిస్తోంది. కిలో వెండి ధర నిన్నటితో పోలిస్తే ఏకంగా రూ.50,000 పతనమైంది. ప్రస్తుతం హైదరాబాద్, ఢిల్లీ మార్కెట్లలో కిలో వెండి ధర రూ.3 లక్షల వద్ద ఉంది. కొద్ది రోజుల క్రితం కిలో వెండి ధర రూ.4.25 లక్షల వరకు చేరడం గమనార్హం. ఇటీవల రికార్డు గరిష్ఠాలకు చేరడంతో పెట్టుబడిదారులు భారీ ఎత్తున లాభాల స్వీకరణకు (ప్రాఫిట్ బుకింగ్) మొగ్గు చూపడమే ఈ పతనానికి ప్రధాన కారణంగా బులియన్ మార్కెట్ నిపుణులు విశ్లేషిస్తున్నారు. ఈ ధరల పతనం పెట్టుబడిదారులను ఆందోళనకు గురిచేస్తుండగా, కొనుగోలు చేయాలనుకునే వారికి ఊరటనిస్తోంది.

## ఏపీ, తెలంగాణలకు హైస్పీడ్ రైళ్లు గేమ్ ఛేంజర్..

## బెంగళూరుకు 2 గంటల్లో చేరుకోవచ్చు: అశ్వినీ వైష్ణవ్

హైదరాబాద్ : హైస్పీడ్ రైళ్లు గంటకు 350 కిలోమీటర్ల వేగంతో పరుగు పెడతాయని, హైదరాబాద్ నుంచి బెంగళూరుకు 2 గంటల్లో వెళ్లవచ్చని కేంద్ర మంత్రి అశ్వినీ వైష్ణవ్ తెలిపారు. హైస్పీడ్ కారిడార్‌తో తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు మధ్య ఆర్థిక, హెల్త్ టూరిజం అభివృద్ధి చెందుతుందని ఆయన తెలిపారు. బడ్జెట్‌లో తెలంగాణలో రైల్వే పనులకు రూ.5,454 కోట్లు కేటాయించినట్లు చెప్పారు. ఈ హైస్పీడ్ రైళ్లు ఉభయ తెలుగు రాష్ట్రాలకు (ఆంధ్రప్రదేశ్, తెలంగాణ) గేమ్ ఛేంజర్‌గా మారతాయని వెల్లడించారు. హైదరాబాద్ నుంచి చెన్నై, పుణే, బెంగళూరుకు 3 హైస్పీడ్ రైళ్లు రానున్నాయని, దీంతో హైదరాబాద్ నుంచి బెంగళూరుకు 2 గంటల్లో వెళ్లవచ్చని అన్నారు. పుణేకు గంట 55 నిమిషాలు, చెన్నైకి 2 గంటల 55 నిమిషాల్లో చేరుకోవచ్చని అన్నారు.

## ఇప్పుడు రేవంత్ రెడ్డికి సమాచారం

## ఎలా వస్తుందో, నాడు కేసీఆర్‌కు అలాగే వచ్చింది

హైదరాబాద్: ఫోన్ ట్యాపింగ్ చేయాల్సిన అవసరం తమకు లేదని, ఈరోజు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి సమాచారం ఎలా వస్తుందో, నాడు కేసీఆర్ ప్రభుత్వానికి కూడా అలాగే వచ్చిందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. హైదరాబాద్‌లో ఆయన మీడియాతో మాట్లాడుతూ, కేసీఆర్‌కు సిట్ నోటీసులు ఇవ్వడాన్ని నిరసిస్తూ నిన్న రాష్ట్రంలోని అన్ని గ్రామాలు, పట్టణాలలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు కదిలారని అన్నారు. ప్రస్తుత పరిస్థితి చూస్తుంటే మళ్లీ ఉద్యమ రోజులు గుర్తుకువస్తున్నాయని అన్నారు. రాష్ట్రంలో పాలనా వైఫల్యం స్పష్టంగా కనిపిస్తోందని, మేడారం జాతర ఏర్పాట్లలో కూడా ప్రభుత్వం విఫలమైందని అన్నారు. దావోస్ ఒప్పందాల ద్వారా వచ్చిన పెట్టుబడులపై రాష్ట్ర ప్రభుత్వం శ్వేతపత్రం విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఫోన్ ట్యాపింగ్ కేసులో వారు చెబుతున్న అబద్ధాలు ఒక్కటొక్కటి తేలిపోతున్నాయని అన్నారు. మొదట వ్యాపారవేత్తలు, ఆ తర్వాత సినిమా తారల ఫోన్లు ట్యాప్ చేశారని చెప్పారని, ఇప్పుడు ఏమీ లేదని అంటున్నారని విమర్శించారు. ఫోన్ ట్యాపింగ్ చేయాల్సిన ఖర్మ తమకు లేదని స్వయంగా కేసీఆర్ చెప్పారని గుర్తు చేశారు. ప్రభుత్వం ఇకనైనా పాలనపై దృష్టి సారించాలని హితవు పలికారు. ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంలో సజ్జనార్ తీర్పు చెప్పడానికి ఆయన జడ్జి కాదని ఎద్దేవా చేశారు. ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంలో వచ్చిన అభియోగాలపై కోర్టులు తేల్చుతాయని అన్నారు. హైదరాబాద్ నగరంలో పట్టపగలు కాల్పులు, దోపిడీ ఘటనలు చోటు చేసుకుంటున్నాయని కేటీఆర్ ఆందోళన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో సహజ వనరుల దోపిడీ జరుగుతోందని ఆరోపించారు. సింగరేణి కుంభకోణం అంశంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నుంచి స్పష్టమైన సమాధానం రాలేదన్నారు. బొగ్గు కుంభకోణంపై సిట్టింగ్ జడ్జి, సీబీఐ విచారణ కోరుతుంటే ఎందుకు వెనక్కి పోతున్నారని ప్రశ్నించారు. ఈ వ్యవహారంలో సృజన్ రెడ్డి కాల్ డేటా తీస్తే అన్ని విషయాలు బయటకు వస్తాయని అన్నారు. ప్రభుత్వ వైఫల్యాలపై బీఆర్ఎస్ నిలదీస్తోందని, అందుకే సిట్‌ల పేరిట విచారణలు చేస్తూ ప్రజలను పక్కదారి పట్టిస్తున్నారని మండిపడ్డారు. పైశాచిక ఆనందం కోసం కేసీఆర్‌ను అంతసేపు విచారణ పేరుతో కూర్చోబెట్టారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కేంద్ర బడ్జెట్‌పై కేటీఆర్ పెదవి విరిచారు. ఉపాధి హామీని కుదించారని, ఎరువులు, ఆహార రాయితీ, స్వచ్ఛ భారత్ నిధులు తగ్గించారని ఆరోపించారు. బయో ఫార్మా తయారీకి రూ.10 వేల కోట్లు కేటాయించిన కేంద్రం హైదరాబాద్‌కు రూ.10 కూడా కేటాయించలేదని విమర్శించారు. ఢిల్లీకి 60 సార్లు వెళ్లిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సాధించిందేమిటని ప్రశ్నించారు. రెండు పార్టీల నుంచి 8 మంది చొప్పున ఎంపీలు గెలిచినా రాష్ట్రానికి కలిగిన ప్రయోజనం ఏమీ లేదన్నారు.

### 93 ఏళ్ల వయసులో 'మెట్రోమ్యాన్' కొత్త లక్ష్యం..

## కేరళ హైస్పీడ్ రైలుపై శ్రీధరన్ పట్టు

ఢిల్లీ: భారత 'మెట్రోమ్యాన్'గా పేరుగాంచిన ఇ.శ్రీధరన్, 93 ఏళ్ల వయసులోనూ తనలోని కార్యదీక్ష, పట్టుదల ఏమాత్రం తగ్గలేదని నిరూపించారు. కేరళలో ప్రతిపాదిత హైస్పీడ్ రైలు ప్రాజెక్టును వాస్తవరూపంలోకి తెచ్చేందుకు ఆయన నడుం బిగించారు. ఇందులో భాగంగా ఇవాళ మలప్పురం జిల్లాలోని పొన్నానిలో తన నివాసానికి సమీపంలో ప్రాజెక్టు అధికారిక కార్యాలయాన్ని ప్రారంభించారు. నిరాడంబరంగా జరిగిన ఈ కార్యక్రమంలో శ్రీధరన్ అర్ధాంగి జ్యోతి ప్రజ్వలన చేయడం విశేషం. ఈ సందర్భంగా శ్రీధరన్ మాట్లాడుతూ... ఒక ప్రొఫెషనల్ మాస్టర్ బిల్డర్‌గా తన పనిని కొనసాగిస్తానని స్పష్టం చేశారు. కేంద్ర బడ్జెట్‌లో ఈ ప్రాజెక్టు గురించి ప్రస్తావన లేకపోవడం తన సంకల్పాన్ని ఏమాత్రం నీరుగార్చలేదని అన్నారు. రైల్వే మంత్రిత్వ శాఖ నుంచి అనుమతి లభిస్తుందన్న గట్టి నమ్మకం తనకు ఉందని, ఇలాంటి భారీ ప్రాజెక్టులకు పట్టుదల, స్పష్టమైన లక్ష్యం ఎంతో అవసరమని ఆయన పేర్కొన్నారు. ప్రారంభ దశలో ఈ కార్యాలయం ప్రజలకు ప్రాజెక్టుపై ఉన్న సందేహాలను నివృత్తి చేసే కేంద్రంగా పనిచేస్తుంది. ఈ నెల 15 నుంచి ప్రాజెక్టుకు సంబంధించిన సాంకేతిక, ఆర్థిక, సామాజిక అంశాలను ప్రజలకు వివరించేందుకు సమావేశాలు నిర్వహించనున్నారు. తొలిదశ సమావేశాలు మలప్పురంలో ప్రారంభించి, ఆ తర్వాత ప్రాజెక్టు మార్గం వెళ్లే ఇతర జిల్లాల్లోనూ కొనసాగిస్తారు. కేంద్ర రైల్వే మంత్రితో జనవరి 16న జరిపిన చర్చలు ఫలవంతమయ్యాయని శ్రీధరన్ తెలిపారు. డీటెయిల్డ్ ప్రాజెక్ట్ రిపోర్ట్ సిద్ధం చేయాలని మంత్రి ఆదేశించారని, ఈ బాధ్యతను ఢిల్లీ మెట్రో రైల్ కార్పొరేషన్ కు అప్పగిస్తూ అధికారిక ఉత్తర్వులు మరో 3-4 రోజుల్లో వస్తాయని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. తనకు వయసు అడ్డంకి కాదని, దేశానికి సేవ చేయడమే ముఖ్యమని ఆయన స్పష్టం చేశారు.

## నిడదవోలులో 3 ఎక్స్‌ప్రెస్ రైళ్లు ఆపండి...

అమరావతి: ప్రయాణికుల సౌకర్యార్థం తూర్పు గోదావరి జిల్లా నిడదవోలు రైల్వే స్టేషన్‌లో మూడు ముఖ్యమైన ఎక్స్‌ప్రెస్ రైళ్లకు నిలుపుదల (హాల్ట్) కల్పించాలని రాజమండ్రి ఎంపీ, బీజేపీ నేత దగ్గుబాటి పురందేశ్వరి కేంద్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్‌ను కలిసి ఆమె ఒక వినతిపత్రం అందజేశారు. విజయవాడవిశాఖపట్నం, విజయవాడనర్సాపురం ప్రధాన మార్గాలను అనుసంధానించే కీలకమైన జంక్షన్‌గా నిడదవోలు ఉందని పురందేశ్వరి తన వినతిలో పేర్కొన్నారు. లోకమాన్య తిలక్ ఎక్స్‌ప్రెస్ (18519/18520), జన్మభూమి ఎక్స్‌ప్రెస్ (12805/12806), కోకనాడ ఎక్స్‌ప్రెస్ (12775/12776) రైళ్లకు ఇక్కడ హాల్ట్ లేకపోవడంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని వివరించారు. ముంబై వెళ్లే చిన్న వ్యాపారులు, రోజువారీ కూలీలు, ఉద్యోగులతో పాటు ద్వారకా తిరుమల, విజయవాడ, మంగళగిరి వంటి పుణ్యక్షేత్రాలకు వెళ్లే యాత్రికులు ఈ రైళ్ల కోసం ఇతర స్టేషన్లకు వెళ్లాల్సి వస్తోందని ఆమె తెలిపారు. సాధ్యత నివేదిక (ఫీజిబిలిటీ రిపోర్ట్) ప్రకారం, ఈ రైళ్లను నిడదవోలులో ఆపడానికి కేవలం 4 నుంచి 5 నిమిషాల అదనపు సమయం మాత్రమే పడుతుందని, దీనివల్ల ఇతర రైళ్ల రాకపోకలకు ఎలాంటి ఆటంకం ఉండదని స్పష్టం చేశారు. ఈ నిర్ణయంతో రైల్వేకు అదనపు ఆదాయం కూడా సమకూరుతుందని పురందేశ్వరి పేర్కొన్నారు. ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకుని తక్షణమే ఈ రైళ్లకు నిడదవోలులో హాల్ట్ మంజూరు చేయాలని ఆమె కేంద్రాన్ని కోరారు.

## చైనా యుద్ధ ట్యాంకులు

## భారత్ సరిహద్దులను దాటాయి

మొదటి పేజి తరువాయి

బీజేపీ సభ్యులు నిరసన తెలిపారు. చైనా సైన్యం భారత సరిహద్దులోకి చొరబడుతోందని ఆర్మీ మాజీ చీఫ్ మనోజ్ ముకుంద్ నరవణే తన పుస్తకంలో రాసిన కొన్ని అంశాలను ఒక మ్యాగజైన్ ప్రచురించింది. ఆ వివరాలను రాహుల్ గాంధీ లోక్‌సభలో ప్రస్తావించారు. లద్దక్, డోక్లామ్ ప్రతిష్ఠంభనకు సంబంధించి దేశ సైనికులకు వాస్తవాలు తెలుసని రాహుల్ గాంధీ అన్నారు. దేశ ప్రజలకు వాస్తవాలు దాచిపెట్టే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు. ఆయన వ్యాఖ్యలను మంత్రులు అమిత్ షా, రాజ్‌నాథ్ సింగ్ ఖండించారు. సభను అవమానించేలా రాహుల్ గాంధీ మాట్లాడుతున్నారని అమిత్ షా ఆగ్రహం వ్యక్తం చేశారు. రాహుల్ గాంధీ చెబుతున్న పుస్తకం ఇంకా ప్రచురణ కాలేదని, ప్రచురితం కాని పుస్తకంలోని అంశాల గురించి ఎలా మాట్లాడతారని రాజ్‌నాథ్ సింగ్ ప్రశ్నించారు. రాహుల్ గాంధీ నిబంధనల ప్రకారం మాట్లాడాలని కేంద్రమంత్రి కిరణ్ రిజిజు సూచించారు. వార్తాపత్రికల క్లిప్పింగ్‌లు, ప్రచురణ కాని పుస్తకాలకు సంబంధించిన విషయాలను లోక్‌సభలో ప్రస్తావించకూడదని స్పీకర్ ఓం బిర్లా రూల్ బుక్ నియమాలను చదివి వినిపించారు. రాష్ట్రపతి ప్రసంగంపై ధన్యవాదాలు చెప్పే తీర్మానంపై మాట్లాడాలని రాహుల్ గాంధీకి సూచించారు.

## కేంద్ర ప్రభుత్వానికి

## ఆలోచనలు కరవయ్యాయి

మొదటి పేజి తరువాయి

"వికసిత్ భారత్ నిర్మాణంలో ప్రధాని మోదీకి స్పష్టమైన దార్శనికత ఉంది. కాంగ్రెస్ హయాంలో ఆర్థిక క్రమశిక్షణ గాడితప్పింది. ద్రవ్య లోటు ఎప్పుడూ అదుపులో ఉండేది కాదు. ఈసారి ద్రవ్య లోటు కేవలం 4.3 శాతంగా ఉంది" అని గుర్తుచేశారు. ప్రభుత్వానికి విధానపరమైన దృష్టి లేదన్న ఖర్గే ఆరోపణలను ఆయన తోసిపుచ్చారు. ప్రపంచ ఆర్థిక వ్యవస్థలు మాంద్యంలో ఉన్నప్పటికీ, భారత్ ఒక ప్రకాశవంతమైన శక్తిగా నిలుస్తోందని, బడ్జెట్ అన్ని కీలక రంగాలకు ప్రాధాన్యత ఇచ్చిందని వివరించారు. అంతకుముందు ఆదివారం, కేంద్ర ప్రభుత్వానికి ఆలోచనలు కరవయ్యాయని ఖర్గే విమర్శించారు. ఉద్యోగాలు, తయారీ రంగం, ద్రవ్యోల్బణం, రైతుల సమస్యలకు బడ్జెట్‌లో ఎలాంటి పరిష్కారాలు చూపలేదని ఆయన 'ఎక్స్' వేదికగా ఆరోపించారు. ఎగుమతుల క్షీణత, వాణిజ్య లోటు వంటి అంశాలను ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ప్రస్తావించలేదని అన్నారు. ఖర్గే ఆరోపణలను తిప్పికొడుతూ, దేశ రక్షణ రంగాన్ని బలోపేతం చేయడం అత్యవసరమని ప్రతుల్ షా అన్నారు. "ఆపరేషన్ సిందూర్ సమయంలో మన సాయుధ బలగాలు పాకిస్థాన్‌లోకి వెళ్లి తమ పరాక్రమాన్ని చూపాయి. సరిహద్దుల్లో శత్రుదేశాల నుంచి ముప్పు ఉన్నందున మనం సన్నద్ధంగా ఉండాలి" అని తెలిపారు. ఆర్థిక వివేకం, వృద్ధి, జాతీయ భద్రతకు సమ ప్రాధాన్యత ఇస్తూ బడ్జెట్ రూపొందించామని, కాంగ్రెస్ కేవలం రాజకీయ కారణాలతో ప్రజలను తప్పుదోవ పట్టిస్తోందని బీజేపీ ఆరోపించింది.

### ఫోన్ ట్యాపింగ్ కేసు విచారణపై

## కవిత కీలక వ్యాఖ్యలు

మొదటి పేజి తరువాయి

ఈ కేసులో అధికారులకు సహకరించేందుకు తాను సిద్ధమని చెప్పారు. అధికారులు పిలిస్తే తాను విచారణకు హాజరవుతానని కవిత తెలిపారు. ఈ మేరకు ఈ హైదరాబాద్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో కవిత మాట్లాడుతూ.. ఫోన్ ట్యాపింగ్ కేసు విచారణ మొదలై రెండు సంవత్సరాలు గడిచిందని గుర్తుచేశారు. విచారణ సుదీర్ఘంగా కొనసాగడంపై విమర్శలు గుప్పించారు. విచారణ ఇంకెప్పుడు ముగుస్తుందని, దోషులను ఎప్పుడు శిక్షిస్తారని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. సిట్ విచారణలో ఏం జరిగిందనే వివరాలను కేసీఆర్ బయటపెడతారని భావిస్తున్నట్లు ఆమె చెప్పారు. కేసు విచారణనే తప్పుబడుతున్నట్లు కేటీఆర్ మాట్లాడటం సరికాదని కవిత అభిప్రాయపడ్డారు. చట్టాలను గౌరవించాల్సిన బాధ్యత, అధికారులకు సహకరించాల్సిన విధి ప్రతీ పౌరుడిపైనా ఉందని వ్యాఖ్యానించారు. గుంట నక్కలతో కలిసి డ్రామాలాడుతోందంటూ కాంగ్రెస్ పార్టీపై ఆమె మండిపడ్డారు. తన ఫోన్ ను, తన భర్త ఫోన్ ను ట్యాప్ చేశారనే అనుమానిస్తున్నట్లు చెప్పిన కవిత.. సిట్ విచారణకు అధికారులు పిలిస్తే వెళతానని ఈ సందర్భంగా స్పష్టం చేశారు.

## 2026-27 కేంద్ర బడ్జెట్‌లో

## తెలంగాణకు మరోసారి మొండిచెయ్యే

హైదరాబాద్: ఎప్పటిలాగే కేంద్ర బడ్జెట్ తెలంగాణకు తీవ్ర నిరాశను మిగిల్చింది. కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ప్రవేశపెట్టిన 202627 వార్షిక బడ్జెట్‌లో రాష్ట్ర ఆర్థికాభివృద్ధి కోసం ఎలాంటి ప్రత్యేక కేటాయింపులు చూపెట్టలేదు. దేశ వ్యాప్తంగా ప్రకటించిన ఏడు రైల్వే కారిడార్లు ( మూడు హైదరాబాద్ మీదుగా) మినహా ఈసారి బడ్జెట్‌లో కూడా తెలంగాణ ప్రస్తావన కనిపించలేదు. విజన్2047కు అనుగుణంగా రీజినల్ రింగురోడ్డు నుంచి ఫ్యూచర్ సిటీలో మౌలిక సదుపాయాల కల్పన వరకు రాష్ట్ర ప్రభుత్వం అడిగిన ఏ కార్యక్రమానికీ నిధులు కేటాయించలేదు. సాగునీటి ప్రాజెక్టుకు జాతీయ హోదా, జాతీయ స్థాయి విద్యా సంస్థలు, పరిశ్రమల ఏర్పాటు విషయంలోనూ తెలంగాణకు ఎలాంటి ఊరట దక్కలేదు. కేంద్ర బడ్జెట్‌ను పరిశీలిస్తే దేశవ్యాప్తంగా అమలు చేసే పథకాల్లో భాగంగానే రాష్ట్రానికి ప్రయోజనం చేకూరాలి తప్ప ఎలాంటి ప్రత్యేక ప్రయోజనం లేదని ఆర్థిక నిపుణులు అభిప్రాయపడుతున్నారు.

ఈసారి కేంద్ర బడ్జెట్‌పై తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గంపెడాశలు పెట్టుకుంది. రాష్ట్రంలో ప్రస్తుతమున్న ఆర్థిక పరిస్థితుల నేపథ్యంలో మూడు అంశాల్లో కేంద్ర సహకారాన్ని ఆశించింది. ముఖ్యంగా 2047 నాటికి త్రీ ట్రిలియన్ ఆర్థిక వ్యవస్థగా తెలంగాణను తీర్చిదిద్దాలన్న ప్రభుత్వ లక్ష్యానికి అనుగుణంగా నిధులు వస్తాయని, 2014 సంవత్సరం నుంచి పెండింగ్‌లో ఉన్న బకాయిలకు మోక్షం కలుగుతుందని, విభజన హామీల్లో కొన్నింటికైనా ఈసారి కేటాయింపులు ఉంటాయని రాష్ట్రం భావించింది. అయితే తెలంగాణకు సంబంధించి ఎలాంటి ప్రత్యేక కేటాయింపులు లేకుండానే బడ్జెట్ ప్రతిపాదనలు జరిగాయి. ముఖ్యంగా రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన పలు ప్రతిష్టాత్మక పథకాలకు రూ.1.65 లక్షల కోట్లు అవసరమవుతాయని రాష్ట్ర ప్రభుత్వం లెక్కలు కట్టింది. ఇందుకోసం పలుమార్లు కేంద్రాన్ని రాష్ట్ర పెద్దలు కలిశారు. సీఎం రేవంత్‌రెడ్డి, డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్కకు తోడు రాష్ట్ర ఎంపీలు, తమ శాఖలకు నిధుల కేటాయింపు కోసం రాష్ట్ర మంత్రులు ఇప్పటికే కేంద్ర మంత్రులు, ఆర్థికమంత్రి, ప్రధాన మంత్రిని కూడా కలిసి విజ్ఞప్తి చేశారు. కానీ ఈ విజ్ఞప్తులేవీ కేంద్రం పట్టించుకోలేదు. రీజనల్ రింగు రోడ్డు, మూసీ పునరుజ్జీవ ప్రాజెక్టు, మెట్రో ప్రాజెక్టు విస్తరణ, హైదరాబాద్‌లో సీవరేజి మాస్టర్ ప్లాన్, వరంగల్‌లో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, రేడియల్ రోడ్లు, గ్రీన్‌ఫీల్డ్ హైవే, ఇండస్ట్రియల్ హబ్‌లు, లాజిస్టిక్, రీక్రియేషన్ పార్కులు, ఫ్యూచర్ సిటీలో మౌలిక సదుపాయాల కల్పనకు నిధులు, పారిశ్రామిక కారిడార్ల ఏర్పాటు, కరీంనగర్, జనగామ జిల్లాల్లో లెదర్ పార్కులు, తెలంగాణలోని గోదావరి వ్యాలీ బొగ్గు బ్లాక్‌లను సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్‌కు కేటాయింపు, సెమీకండక్టర్ మిషన్ కేంద్రంగా హైదరాబాద్ అభివృద్ధి, కేంద్రీయ విద్యాలయాలు, జిల్లాకో నవోదయ పాఠశాల, పాలమూరురంగారెడ్డికి జాతీయ హోదాలకు తోడు రాష్ట్రంలో ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ మేనేజ్‌మెంట్ (ఐఐఎం) ఏర్పాటు చేయాలన్న ప్రతిపాదలన్నింటినీ కేంద్ర బడ్జెట్ బుట్టదాఖలు చేసింది. రాష్ట్రంలో కొత్త ఎయిర్‌పోర్టుల నిర్మాణానికి సహకారం ఉంటుందని ఆశించినా, అది కూడా దక్కలేదు. ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలల్లాంటి సోషల్ ఇంజనీరింగ్ కార్యక్రమాలకు కూడా ఎలాంటి ఆర్థిక సాయం ప్రకటించలేదు. మిర్చిబోర్డు, స్కిల్ వర్సిటీ లాంటి ఊసు కూడా లేకుండానే పార్లమెంటు ముందుకొచ్చిన కేంద్ర వార్షిక బడ్జెట్ రాష్ట్రాన్ని నిరాశలో ముంచెత్తింది. ఈ బడ్జెట్ ప్రభావం రాష్ట్ర ప్రభుత్వం వచ్చే ఆర్థిక సంవత్సరానికి ప్రవేశపెట్టనున్న వార్షిక బడ్జెట్‌పై కూడా ప్రభావం చూపుతుందని ఆర్థిక నిపుణులు అంచనా వేస్తున్నారు. కేంద్ర బడ్జెట్‌లో ప్రకటించిన కొన్ని పథకాలు, కార్యక్రమాల విషయంలో తెలంగాణ చొరవ తీసుకుంటే... కేంద్ర ప్రభుత్వం సహకరిస్తే మాత్రం కొంతమేర ప్రయోజనం కలుగుతుందని ఆర్థిక నిపుణులు చెబుతున్నారు. ముఖ్యంగా హైస్పీడ్ రైల్ కారిడార్లకు అనుసంధానంగా రోడ్డు కనెక్టివిటీని పెంచుకోవడం ద్వారా అభివృద్ధికి బాటలు వేయవచ్చని అంటున్నారు. డాటా సెంటర్లకు ట్యాక్స్ హాలిడే, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్‌కు సహకారం, ఇతర దేశాల నుంచి పెట్టుబడుల సమీకరణ, వాణిజ్య పంటలకు ప్రోత్సాహం తదితర అంశాల్లోనూ రాష్ట్ర ప్రభుత్వం అనుసరించే విధానాలు, కేంద్రం అందించే సాయం బట్టి కొంత ఉపయోగం ఉంటుందని చెబుతున్నారు. ఇక, ఆదాయ పన్ను విషయంలో ఎలాంటి మార్పు లేకపోవడం, ఎంఎస్ఎంఈలు, స్టార్టప్‌ల విషయంలోనూ విధానాల్లో ఎలాంటి మార్పు ప్రకటించకపోవడంతో వేతన జీవులు, ఔత్సాహిక పారిశ్రామికవేత్తలకు కూడా ఈ బడ్జెట్ ద్వారా ఆశించిన ప్రయోజనాలు కనిపించడం లేదని ఆర్థిక నిపుణులు చెబుతుండడం గమనార్హం. కేంద్ర పన్నుల్లో వాటా ఈసారి బడ్జెట్‌లో స్వల్పంగా పెరిగింది. దేశవ్యాప్తంగా అన్ని రాష్ట్రాలకు కలిపి గతంలో ఉన్న 41 శాతం పన్నుల్లో వాటాను ఈసారి 16వ ఆర్థిక సంఘం సిఫారసులకు అనుగుణంగా 42.5 శాతానికి పెంచారు. ఇందుకు అనుగుణంగా రాష్ట్రానికి వచ్చే పన్నుల్లో వాటా కూడా గత ఏడాది కంటే కొంచెం పెరిగింది. గత ఆర్థిక సంవత్సరంలో 2.102 శాతంగా ఉన్న పన్నుల్లో వాటా ఈసారి 2.174 శాతానికి పెరగడం గమనార్హం. ఈ మేరకు రానున్న ఆర్థిక సంవత్సరంలో రాష్ట్రానికి కేంద్ర పన్నుల్లో వాటా కింద రూ. 33,181 కోట్లు వస్తాయని అంచనాలు చెబుతున్నాయి. ప్రతి నెలా సగటున రూ.2,370 కోట్ల చొప్పున మొత్తం 14 విడతల్లో ఈ మొత్తం వస్తుందని రాష్ట్ర ఆర్థిక శాఖ అంచనా వేస్తోంది. అయితే, పన్నుల్లో వాటి ఈసారి రూ.4వేల కోట్ల వరకు పెరిగింది. గత బడ్జెట్‌లో రూ.29,280 కోట్లు రాగా, ఈసారి అది రూ.33వేల కోట్లకు పెరగడం ఒక్కటే తెలంగాణకు ఈసారి కేంద్ర బడ్జెట్‌లో దక్కిన ఊరట అని చెప్పుకోవచ్చు.

## రాష్ట్రంలో హింసను

## ప్రేరేపించాలని చూస్తోంది..

మొదటి పేజి తరువాయి

వైసీపీ రెచ్చగొట్టాలని చూస్తోందని చంద్రబాబు చెప్పారు. అందుకే ఆ పార్టీ నేతలు బూతులు మాట్లాడుతున్నారని, సంయమనం పాటించాలని చెప్పారు. ఈ టెలీకాన్ఫరెన్స్ లో టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు, మంత్రులు పయ్యావుల కేశవ్, అచ్చెన్నాయుడు, అనగాని సత్యప్రసాద్ తదితరులు పాల్గొన్నారు. వైసీపీ రెచ్చగొట్టే చర్యలకు దిగుతోందన్న చంద్రబాబు.. ఆ పార్టీ ఉచ్చులో పడి టీడీపీ శ్రేణులు సంయమనం కోల్పోకుండా చూసుకోవాల్సిన బాధ్యత సీనియర్ నేతలదేనని చెప్పారు. హింస, విధ్వంసం, అవినీతి పునాదులపై వైసీపీ పుట్టిందని, ఆ పార్టీ ట్రాప్‌లో పడితే వారికీ మనకూ తేడా ఉండదని అన్నారు. ఈ సందర్భంగా తప్పుచేసిన ప్రతి ఒక్కరినీ చట్టపరంగా శిక్షించి తీరుతామని చంద్రబాబు స్పష్టం చేశారు. తిరుమల లడ్డూ కల్తీ వ్యవహారంలో అడ్డంగా దొరికిపోయిన వైసీపీని రాష్ట్ర ప్రజలు చీదరించుకుంటున్నారని అన్నారు. ఈ క్రమంలో తాము చేసిన పాపాల నుంచి ప్రజల దృష్టి మళ్లించాలని ఆ పార్టీ నేతలు కుట్రలు పన్నుతున్నారని చెప్పారు. రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపించాలన్న టీడీపీ అజెండా సహజంగానే వైసీపీ నేతలకు నచ్చదని చంద్రబాబు గుర్తుచేశారు. అందుకే అడ్డుకునేందుకు కుట్రలు చేస్తున్నారని తెలిపారు.

### తెలంగాణకు అప్పుడే తాడిచెర్ల-

## 1 గనులు కేటాయించాం

మొదటి పేజి తరువాయి

రాజ్యసభలో ప్రశ్నోత్తరాల సమయంలో తాడిచెర్ల కోల్ బ్లాక్ గురించి కేంద్రమంత్రి స్పందించారు. రాజ్యసభలో ప్రశ్నోత్తరాల సమయంలో కాంగ్రెస్ పార్టీ ఎంపీ అనిల్ కుమార్ యాదవ్ కేంద్ర బడ్జెట్‌పై అసంతృప్తి వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్రానికి 2026-27 ఆర్థిక సంవత్సరానికి గాను ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో కేటాయింపులు లేవని, ఇది తెలంగాణ ప్రజలను నిరాశపరిచిందని అన్నారు. 2020 జూన్ నుంచి బొగ్గు వేలం ప్రక్రియలో ప్రభుత్వరంగ సంస్థలకు బొగ్గు బ్లాక్‌లు కేటాయించలేదని తమిళనాడుకు చెందిన ఎంపీ డాక్టర్ తంబిదురై అన్నారు. వేలం ప్రక్రియలో రాష్ట్రాలకు ప్రాధాన్యత ఇవ్వకుండా, ప్రైవేటు రంగ కొనుగోలుదారులకు కట్టపెడుతున్నారని ఆరోపించారు. దీంతో కేంద్రమంత్రి కిషన్ రెడ్డి స్పందిస్తూ, తెలంగాణ విద్యుత్ సంస్థకు తాడిచెర్ల-1 బొగ్గు గనులను కేటాయించినట్లు తెలిపారు.

## కవిత వ్యాఖ్యలపై కేటీఆర్ స్పందన

హైదరాబాద్: కేటీఆర్ మాట్లాడుతున్న మాటలు రాచరికపు పోకడలకు, నియంతృత్వానికి నిదర్శనంగా ఉన్నాయని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత వ్యాఖ్యానించిన సంగతి తెలిసిందే. మున్సిపల్ ఎన్నికల్లో బీఆర్ఎస్ తరపున ఎవరు నిలబడ్డా... కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కేటీఆర్ అంటున్నారని... మున్సిపల్ ఎన్నికల్లో గుణం చూసి ఓటు వేయాలని చెప్పారు. పని చేసే వాళ్లకు, మంచి అభ్యర్థులకు మాత్రమే ఓటు వేయాలని అన్నారు. చెడ్డ వాళ్లకు ఓటు వేయాలని కేటీఆర్ చెబుతున్నారా? అని ప్రశ్నించారు. జాగృతి అభ్యర్థులు ఫార్వర్డ్ బ్లాక్ గుర్తుపై పోటీ చేస్తారని తెలిపారు. కవిత వ్యాఖ్యలపై కేటీఆర్ స్పందిస్తూ... కవితపై బీఆర్ఎస్ పార్టీ ఇప్పటికే చర్యలు తీసుకుందని అన్నారు. ఆమె గురించి తాను ప్రత్యేకంగా స్పందించాల్సిన అవసరం లేదని చెప్పారు. రాజకీయాల్లో రోజూ ఎంతో మంది మాట్లాడుతుంటారని... ప్రతి వ్యక్తికి, ప్రతి వ్యాఖ్యకు కౌంటర్ ఇవ్వాల్సిన అవసరం లేదని అన్నారు.

## దలైలామాకు గ్రామీ అవార్డు.. తీవ్రంగా స్పందించిన చైనా

డిల్లీ: టిబెట్ బౌద్ధమత అత్యున్నత గురువు దలైలామా ప్రతిష్మాత్మక గ్రామీ అవార్డు గెలుచుకున్నారు. బెస్ట్ ఆడియో బుక్, నెరేషన్ అండ్ స్టోరీ టెల్లింగ్ రికార్డింగ్ జాబితాలో ఆయన ఈ అవార్డును సొంతం చేసుకున్నారు. 90 ఏళ్ల వయస్సులో 'మెడిటేషన్' అనే ఆల్బమ్‌కు గాను దలైలామాను ఈ అవార్డు వరించింది. దలైలామాకు గ్రామీ అవార్డు ఇవ్వడాన్ని చైనా తీవ్రంగా ఖండించింది. దీనిని ఉపయోగించుకుని చైనా వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడటాన్ని వ్యతిరేకిస్తున్నట్లు పేర్కొంది. దలైలామా పూర్తిగా ఆధ్యాత్మికపరమైన వ్యక్తి కాదని చైనా విదేశాంగ శాఖ అధికార ప్రతినిధి లిన్ జియాన్ ఓ మీడియా సమావేశంలో అన్నారు. మతం ముసుగులో చైనా వ్యతిరేక వేర్పాటువాద కార్యకలాపాలకు పాల్పడుతున్న రాజకీయ ప్రవాసి అని ఆయనపై ఆరోపణలు గుప్పించారు. ఈ అవార్డును బీజింగ్ వ్యతిరేక కార్యకలాపాలకు ఒక సాధనంగా ఉపయోగించుకోవడాన్ని వ్యతిరేకిస్తున్నామని అన్నారు. దలైలామా మతం ముసుగులో చైనా వ్యతిరేక వేర్పాటువాద కార్యకలాపాలను ప్రోత్సహించే వ్యక్తి అన్నారు. తనకు గ్రామీ అవార్డు రావడంపై దలైలామా స్పందించారు.

## కోర్టు తేల్చకముందే అక్రమమని ఎలా అంటారు?

### సజ్జనార్ పై హరీశ్ రావు ఫైర్

హైదరాబాద్: ఫోన్ ట్యాపింగ్ కేసు దర్యాప్తు చేస్తున్న సిట్ (ప్రత్యేక దర్యాప్తు బృందం) చీఫ్ వీసీ సజ్జనార్ తీరుపై బీఆర్ఎస్ సీనియర్ నేత, మాజీ మంత్రి హరీశ్ రావు తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు. న్యాయస్థానం తుది తీర్పు ఇవ్వకముందే ఫోన్ ట్యాపింగ్‌ను "అక్రమం" అని అధికారికంగా ఎలా ప్రకటిస్తారని ఆయన ప్రశ్నించారు. సిట్ చీఫ్ హోదాలో ఉన్న వ్యక్తి ఇలాంటి వ్యాఖ్యలు చేయడం చట్టబద్ధంగా నిలవదని, ఇది తీవ్ర ఆందోళన కలిగించే విషయమని అన్నారు. ఈ అంశంపై హరీశ్ రావు మాట్లాడుతూ.. రాజ్యాంగబద్ధమైన ప్రజాస్వామ్యంలో, ఒక ఆరోపణ నేరమని తేల్చాల్సింది న్యాయస్థానం మాత్రమేనని స్పష్టం చేశారు. రాజ్యాంగంలోని ఆర్టికల్ 21 ప్రకారం, నిందితుడు నిరపరాధి అనే భావన ప్రాథమిక సూత్రమని, దీనిని విస్మరించరాదని అన్నారు. దర్యాప్తు చేయడం మాత్రమే పోలీసుల విధి అని, విచారణ దశలోనే ఒక చర్యను చట్టవిరుద్ధమని ప్రకటించడానికి వారేమీ న్యాయమూర్తులు కాదని హరీశ్ రావు అభిప్రాయపడ్డారు.

## రాజకీయాల్ని నేరమయం చేయటమే వైకాపా సంస్కృతి

అమరావతి: వైకాపా పాలనలో వారు విధ్వంసం చేసిన వ్యవస్థలను పునర్నిర్మిస్తుంటే.. అది చూసి ఓర్వలేక ఆ పార్టీ నాయకులు రగిలిపోతున్నారని ముఖ్యమంత్రి చంద్రబాబు ధ్వజమెత్తారు. రాజకీయాల్ని నేరమయం చేయడం (క్రిమినలైజేషన్ ఆఫ్ పాలిటిక్స్) వైకాపా ప్రధాన సంస్కృతి అని, చట్టరహిత పరిపాలనకు వారి హయాం హాల్‌మార్క్ వంటిదని విమర్శించారు. '2024లో మేం అధికారం చేపట్టాక రాష్ట్రంలో చట్టబద్ధ పాలన పునరుద్ధరించాం. ప్రజలకు సేవ చేయడం, వారికి సాధికారత కల్పించడం మా సంస్కృతి. వైకాపా నిజస్వరూపం రోజురోజుకు బయట పడుతుండటంతో ఆ పార్టీ నాయకులు ప్రతిపక్షంలో ఉన్నప్పటికీ నిరాశ, నిస్పృహలకు లోనై అసభ్య దూషణలకు తెగబడుతున్నారు. ఏదీ ఏమైనా శాంతిభద్రతలను కాపాడతాం. చట్టమే మాకు సుప్రీం. చట్టబద్ధ పాలనను (రూల్ ఆఫ్ లా) ఉల్లంఘించడానికి ఎవర్నీ అనుమతించం' అని హెచ్చరించారు. తాజా పరిణామాల నేపథ్యంలో ఎక్స్‌లో ఆదివారం రాత్రి ఆయన ఈ ట్వీట్ చేశారు.

## ఏపీ అభివృద్ధికి ఈ బడ్జెట్ ఊతం ఇస్తుంది

అమరావతి: 'వికసిత్ భారత్ లక్ష్యాలు సాధించేలా కేంద్ర బడ్జెట్ ఉంది. యువశక్తిని మేల్కొల్పి, ప్రతి అవకాశాన్నీ అందిపుచ్చుకుని మౌలిక ప్రగతికి బాటలు వేస్తూ 2047 నాటికి భారత్‌ను ప్రబల ఆర్థికశక్తిగా నిలపాలన్న ప్రధాని మోదీ సంకల్పం ఈ బడ్జెట్‌లో కనిపిస్తోంది. ఆంధ్రప్రదేశ్ అభివృద్ధికి ఇది ఊతం ఇచ్చేలా ఉంది' అని ఉపముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ అభిప్రాయపడ్డారు. ఆయన ఈ మేరకు ఒక ప్రకటన విడుదల చేశారు. 'సంస్కరణలు, సంక్షోభ నివారణ, మౌలిక ప్రగతి, దేశ భద్రత, రైతు సంక్షేమం, వికసిత గ్రామీణ భారతం, ఆర్థిక స్వావలంబన తదితర అంశాలకు ఈ బడ్జెట్ పెద్దపీట వేసింది' అని ఉప ముఖ్యమంత్రి పేర్కొన్నారు. 'పర్యాటక రంగంలో ఇస్తున్న ప్రోత్సాహకాలు అరకు వంటి పర్యాటక ప్రాంతాలకు ఊతం ఇస్తాయి.

### చంద్రబాబుకు బుద్ధిని ఇవ్వాలని

### పూజ చేసేందుకు వెళితే తమపై కేసు పెట్టారు

మాజీ మంత్రి, వైసీపీ నాయకురాలు విడదల రజనిపై పోలీసులు కేసు నమోదు చేసిన సంగతి తెలిసిందే. కేసు నమోదైన తర్వాత రజని మాట్లాడుతూ... కూటమి ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు గుప్పించారు. తిరుమల లడ్డూలో కల్తీ జరగలేదని... ఆ విషయంలో క్షమాపణ చెప్పాలని వైసీపీ అడుగుతున్నందున చంద్రబాబు హింసను రాజేస్తున్నారని మండిపడ్డారు. అంబటి రాంబాబు, జోగి రమేశ్ పై ఒక ప్లాన్ ప్రకారమే దాడి చేస్తున్నారని విమర్శించారు. అంబటి రాంబాబు ఇంటి మీదకు మళ్లీ వస్తాం... మళ్లీ కొడతామని ఎమ్మెల్యే మాధవి అంటున్నారని రజని మండిపడ్డారు. అసలు మీ పార్టీలో మీ పరిస్థితి ఏమిటో చూసుకోవాలని అన్నారు. అంబటి రాంబాబుకు సినిమా చూపిస్తామని కేంద్ర మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ వార్నింగ్ ఇస్తున్నారని... రాష్ట్రంలో లా అండ్ ఆర్డర్ ఎక్కడకు వెళుతోందని ప్రశ్నించారు. తిరుమల లడ్డూలో జంతువుల కొవ్వు కలవలేదని సీబీఐ చెప్పిందని తెలిపారు.

## మున్సిపల్ ఎన్నికలు... రెబల్స్‌కు జగ్గారెడ్డి గట్టి హెచ్చరిక

తెలంగాణలో త్వరలో మున్సిపల్ ఎన్నికలు జరగనున్నాయి. ఈ నేపథ్యంలో అన్ని పార్టీలకు కూడా రెబల్స్ బెడద తప్పడం లేదు. ఈ క్రమంలో టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ ఎమ్మెల్యే జగ్గారెడ్డి సంగారెడ్డి, సదాశివపేట మున్సిపాలిటీలలో కాంగ్రెస్ పార్టీ రెబల్స్ అభ్యర్థులకు హెచ్చరిక జారీ చేశారు. తనను, పార్టీ నిర్ణయాన్ని కాదని ఎవరైనా నామినేషన్ వేస్తే వారిని వెంటనే పార్టీ నుంచి సస్పెండ్ చేస్తామని హెచ్చరించారు.సంగారెడ్డి మున్సిపాలిటీలో అధికార కాంగ్రెస్ పార్టీకి ఎనిమిది వార్డుల్లో రెబల్స్ పోరు ఉంది. అయితే పార్టీ అధిష్ఠానం ఇప్పటికే అభ్యర్థులకు బీ-ఫామ్‌లు అందజేసింది. పోటీకి ఆసక్తి చూపుతున్న మిగిలిన అభ్యర్థులు తమ నామినేషన్లను ఉపసంహరించుకుని పార్టీ బీ-ఫామ్ ఇచ్చిన అభ్యర్థులకు సహకరించాలని జగ్గారెడ్డి సూచిస్తున్నారు.

## శ్రీ సుబ్రహ్మణ్యస్వామివారికి విశేష అభిషేకం



**శ్రీశైలం ఫిబ్రవరి 03 (అఖండ భూమి న్యూస్):** లోకకల్యాణం కోసం దేవస్థానం ఆలయప్రాంగణంలోని శ్రీసుబ్రహ్మణ్యస్వామి కుమారస్వామి వారికి విశేష పూజలను నిర్వహించడం జరిగింది. ప్రతి మంగళవారం మరియు కృత్తికానక్షత్రం, షష్ఠితిథి రోజులలో శ్రీ సుబ్రహ్మణ్యస్వామి వారికిఈ విశేషఅభిషేకం మరియు పూజాదికాలు దేవస్థానంసేవగా సర్కారిసేవగా నిర్వహించబడుతున్నాయి. కుమారస్వామివారికి పూజలు జరపడం వలన లోకకల్యాణమే కాకుండా ప్రతి ఒక్కరికి ఉద్యోగ, వ్యాపార, వ్యవహారాలలో ఆటుపోట్లు తొలగి ఆయా పనులు సక్రమంగా జరుగుతాయి. సుబ్రహ్మణ్యస్వామి అనుగ్రహంతో శత్రుబాధలు, గ్రహపీడలు, దృష్టి దోషాలు మొదలైనవి తొలగిపోతాయి. అలాగే సంతానం కోసం పూజించేవారికి తప్పక సంతానభాగ్యం లభిస్తుందని చెప్పబడుతోంది. ఈ అభిషేకానికి ముందుగా దేశం శాంతిసౌభాగ్యాలతో విలసిల్లాలని, ప్రకృతివైపరీత్యాలు సంభవించకుండా సకాలంలో తగినంత వర్షాలు కురిసి, పంటలు బాగా పండాలని, పాడి సమృద్ధిగా ఉండాలని, జనులకు ఆయురారోగ్యాలు కలిగి వారికి అకాలమరణాలు రాకుండా ఉండాలని, దేశంలో అగ్నిప్రమాదాలు, వాహన ప్రమాదాలు మొదలైనవి జరగకుండా ఉండాలని, జనులందరూ సుఖశాంతులతో ఉండాలంటూ అర్చకస్వాములు సంకల్పాన్ని పఠించారు. తరువాత కార్యక్రమం నిర్విఘ్నంగా జరిగేందుకు మహాగణపతిపూజ జరిపించబడింది. అనంతరం శ్రీసుబ్రహ్మణ్యస్వామివారికి అభిషేకము, అర్చన తరువాత సుబ్రహ్మణ్యస్తోత్ర పారాయణలు చేయబడ్డాయి. సుబ్రహ్మణ్యస్వామి అభిషేకంలో స్వామివారికి పంచామృతాలైన పాలు,పెరుగు,తేనె,నెయ్యి, కొబ్బరి నీళ్ళు మరియు వివిధ పండ్ల రసాలతో అభిషేక కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ముఖ్యంగా వివిధ పండ్ల రసాలతో చేసే అభిషేకంతో ఎంతో ఫలితం ఉంటుందని ఆగమాలు చెబుతున్నాయి.

## కేంద్ర ప్రభుత్వ నిరంకుశ చట్టాలకు వ్యతిరేకంగా పోరాడుదాం...!!

వ్యవసాయ కార్మిక సంఘం,జూపాడు బంగ్లా మండల కన్వీనర్,ఎం.కర్ణ...



**నందికొట్కూరు ఫిబ్రవరి 03 (అఖండ భూమి న్యూస్):** కేంద్ర బి.జె.పి ప్రభుత్వం నిరంకుశ చట్టాలకు వ్యతిరేకంగా ఈ నెల12వ తారీకున సి.ఐ.టి.యు, రైతు,వ్యాకాస.దేశవ్యాప్తంగా సమ్మె నిర్వహించడం జరుగుతుందని,ఈ సమ్మెలో ఆశా కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని తమ హక్కులు సాధించుకోవాలని ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు ఎం.కర్ణ.తెలిపారు.మండలంలోని పారుమంచాల ఆరోగ్య కేంద్రంలో మంగళవారం నాడు ఆశా కార్యకర్తలతో కలిసి సమ్మె వినతి పత్రం బుట్టలయ్యకి సమర్పించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ కార్మికులు కర్షకులు బ్రిటిష్ పాలనలో పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలను నేడు బి.జె.పి ప్రభుత్వం కార్మిక చట్టాలను కాలరాస్తూ కార్పొరేట్ శక్తులకు వుడియం చేస్తుందని మండిపడ్డారు.లేబర్ కోడులను రద్దు చేయాలని కార్మిక చట్టాలను ప్రతిష్టంగా అమలు జరపాలని ఆశా కార్యకర్తలకు కనీస వేతనం ఇవ్వాలని రాజకీయ జోక్యం ఉండకూడదని వారికి ఉద్యోగ భద్రత కల్పించాలని తదితర డిమాండ్ల పరిష్కారం కొరకు ఈనెల 12వ తారీకున జూపాడుబంగ్లా మండలంలో సమ్మె నిర్వహించడం జరుగుతుందని ఈ సమ్మెలో ప్రతి ఆశా కార్యకర్త పాల్గొని మన హక్కులను సాధించుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో ఆశా కార్యకర్తలు లక్ష్మీదేవి, ప్రమీలమ్మ, జయమ్మ, తదితరులు పాల్గొన్నారు.

## కూటమి ప్రభుత్వంలో డైవర్షన్ పాలిటిక్స్..!! శాంతి భద్రతలు విఫలం..!!

వై.ఎస్.ఆర్సి.పి నందికొట్కూరు సమన్వయకర్త డాక్టర్.దారా. సుధీర్...!!



**నందికొట్కూరు ఫిబ్రవరి 03 (అఖండ భూమి న్యూస్):** నందికొట్కూరు పట్టణంలోని అర్బన్ పోలీస్ స్టేషన్ నందు కల్తీ నెయ్యి అంశంపై,సీట్ (సిట్)చార్జ్ షిట్ కు విరుద్ధంగా మాజీ ముఖ్యమంత్రి వర్యులు వై.ఎస్ జగన్మోహన్ రెడ్డి,వై.వి.సుబ్బారెడ్డి మరియు భూమన.కరుణాకర్ రెడ్డి ఫోటోలతో కూడిన ఫ్లెక్సీలను ఏర్పాటు చేసి తప్పుడు,అపవాదులు కలిగిన పోస్టర్లు ఏర్పాటు చేసి ప్రజల్లో శాంతి భద్రతలకు భంగం కల్గించే విధంగా ప్రచారం చేస్తున్న తెలుగుదేశం పార్టీ నాయకులు మరియు కార్యకర్తలను గుర్తించి వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరుతూ నందికొట్కూరు పోలీస్ స్టేషన్ లో వై.ఎస్.ఆర్సీ.పీ సమన్వయకర్త డాక్టర్,దారా. సుదీర్ మరియు పార్టీనాయకులు కలిసి ఫిర్యాదు చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టీ.డీ.పీ మూకలు మాజీ మంత్రి అంబటి,పార్టీ ఆఫీస్ దాడి పై టీ.డీ.పీ రౌడి మూకల దాడిని తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు.చంద్ర బాబు రాష్ట్రంలో రెడ్ బుక్ పాలన కొనసాగిస్తున్నారని అన్నారు.పట్టపగలు కర్రలు,రాళ్ళతో రోడ్లపైకి టీ.డీ.పీ రౌడీ మూకలు వస్తే పోలీసులు ఏమి చేస్తున్నారని,చంద్రబాబు మళ్ళీ ఫ్యాక్షన్ ను ప్రోత్సహిస్తున్నారా? అని అన్నారు. మా వై.సీ.పీ కార్యాలయంలో టీ.డీ.పీ నేతలు దాడులు చేస్తుంటే పోలీసులు పేక్షక పాత్ర పోషిస్తున్నారని,టీ.డీ.పీ రౌడీలు మాజీ మంత్రి అంబటి.రాంబాబుపై దాడి హేనమైన చర్యని,ఈ చంద్రబాబు ప్రభుత్వం రాష్ట్రంలో డైవర్సన్ పోల్టిక్స్ నడిపిస్తున్నరు తప్ప సంక్షేమాన్ని గాలికి వదిలేశారని అన్నారు.శాంతి భద్రతలు కాపాడాల్సిన పోలీసులు ఏమి చేస్తున్నరని అన్నారు.తిరుమల లడ్డులో జంతు కొవ్వు కలవలేదు అని సిట్ చెప్తే,చంద్రబాబు యూ టూర్న్ తీసుకుని దాడులకు పాల్పడుతున్నరా.? సనాతన ధర్మాం అంటూ తిరుగుతున్న పవన్ కళ్యాణ్ ఎక్కడ ఉన్నారు? చంద్రబాబు,పవన్ కళ్యాణ్ కలసి హిందువుల మనోభావాలు దెబ్బతీసారని తెలిపారు.ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.

## కార్మిక హక్కుల కొరకు పోరాడుదాం...!! సి.ఐ.టి.యు



**నందికొట్కూరు ఫిబ్రవరి 03 (అఖండ భూమి న్యూస్):** కార్మిక హక్కులు పోరాడి సాధించుకోవాలని సి.ఐ.టి.యు మండల కార్యదర్శి ఆకుల రాము అన్నారు.జూపాడు బంగ్లా మండల ఆరోగ్య కేంద్రంలోఅశ కార్యకర్తలతో కలిసి మంగళవారం డాక్టర్.సభకి సమ్మె వినత పత్రం సమర్పించారు.ఈ సందర్భంగా సి.ఐ.టి.యు మండల కార్యదర్శి ఆకుల రాము మాట్లాడుతూ బ్రిటిష్ కాలం లొ పోరాడి సాధించుకున్న 29 కార్మిక చట్టాలను కాపాడు కునేందుకు ఈనెల 12వ తారీకున దేశవ్యాప్త సమ్మె నిర్వహించడం జరుగుతుందని ఈ సమ్మెకు కార్మికులంతా ఐక్యమై కార్మిక చట్టాలను కాపాడుకోవాలని తెలిపారు.సమాన పనికి సమాన వేతనం ఉద్యోగ భద్రత పనిగంటల తగ్గింపు తదితర అంశాలపై 12వ తారీకు జూపాడుబంగ్లా మండల సెంటర్లో సమ్మె నిర్వహించడం జరుగుతుందని ఈ సమ్మెలో పెద్ద ఎత్తున అన్ని రంగాల కార్మికులు పాల్గొని జయప్రదం చేయాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆశ భారతి తోపాటు ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఫిబ్రవరి 05 చలో.. పోతులపాడు..!!

వైయస్సార్సీపీ పార్టీ ఆధ్వర్యంలో...!!




**నందికొట్కూరు ఫిబ్రవరి 03 (అఖండ భూమి న్యూస్):** వై.సీ.పీ యువజన విభాగం రాష్ట్ర అధ్యక్షుడు బైరెడ్డి.సిద్ధార్థ రెడ్డి,నందికొట్కూరు నియోజకవర్గ సమన్వయకర్త డాక్టర్.దారా.సుదీర్ ఆధ్వర్యంలో ఈనెల 05 న "ఛలో పోతులపాడు'కు వై.సీ.పీ పిలుపు మేరకు జూపాడుబంగ్లా వై.ఎస్.రాజశేఖర్ రెడ్డి విగ్రహం వద్ద "ఛలో పోతిరెడ్డిపాడు పోస్టర్ ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో ఎస్.ఇ.సి సభ్యులు జెడ్పిటీసీ పోచా. జగదీశ్వర్ రెడ్డి జిల్లా అధికార ప్రతినిధి,సర్పంచ్, కేశవరెడ్డి,నాగార్జున రెడ్డి వై.సి.పి మండలాధ్యక్షుడు తోకల కృష్ణా రెడ్డి,బీ.సీ,సెల్ అధ్యక్షుడు విజయకుమార్,మోహన్ రెడ్డి,వై.వి రమణ,కోసిక తరుణ్ కుమార్ రెడ్డి,హుస్సేన్,నరసింహా యాదవ్,నక్కమల్లయ్య,శ్రీనివాస రెడ్డి,రాముడు,అజీమ్,దినేష్ సురేష్,వీరశేఖర్ రెడ్డి పాల్గొన్నారు.

## 2026-2027 కేంద్ర బడ్జెట్లో ఏ.పీ రాష్ట్రానికి తీవ్ర అన్యాయం..!!



సి.పి.ఎం పార్టీ జిల్లా కార్యదర్శి..ఎం. నాగేశ్వరావు

**నందికొట్కూరు ఫిబ్రవరి 03 (అఖండ భూమి న్యూస్):** కంద్ర బడ్జెట్లో రాష్ట్రానికి తీవ్ర అన్యాయం జరిగిందని సి.పి.ఎంపార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం.నాగేశ్వరావు ఆరోపించారు. మంగళవారం నందికొట్కూరు కొత్త బస్టాండ్ దగ్గర భారత్ కాంప్లెక్స్ ఆవరణలో సి.పి.ఎం పార్టీ ఆధ్వర్యంలో కేంద్ర బడ్జెట్ లో ఆంధ్ర రాష్ట్రానికి జరిగిన అన్యానికి నిరసనగా నల్ల జెండా ఎగురవేసి నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన తెలియజేయడం జరిగింది.ఈ కార్యక్రమానికి సి.పి.ఎం పార్టీ నాయకులు పి.పకీర్ సాహెబ్ అధ్యక్షతన జరిగింది.ఈ సందర్భంగా ఎం.నాగేశ్వరావు మాట్లాడుతూ కేంద్రంలో 2026-2027 ప్రవేశపెట్టిన ఆర్థిక శాఖ మంత్రి నిర్మల సీతారాం బడ్జెట్ ప్రజా వ్యతిరేకమైన బడ్జెట్,పెట్టుబడిదారు లు,కార్పొరేట్ శక్తుల ప్రయోజనాల కోసం బడ్జెట్ కేటాయించారని,రైతులను,కార్మికులను,పేదలను విస్మరించారని వారు ఆరోపించారు.ఆంధ్ర రాష్ట్రానికి ప్రత్యేక ప్యాకేజీ గానీ,విభజన హామీలు గాని ఏ ఒక్కటి అమలుకు నోచుకోలేదన్నారు.పోలవరం జాతీయ ప్రాజెక్టుకు 21వేల కోట్లు అవసరం ఉండగా కేవలం 3000 కోట్లు మాత్రమే కేటాయించారని చంద్రబాబు నాయుడు 2027 కు పూర్తి చేస్తామని చెప్పడం ఇది ప్రజల్ని మభ్య పెట్టడం తప్ప ఇంకోటి కాదన్నారు,కడప స్టీల్ ప్లాంట్ ఒక రూపాయి నిధులు కేటాయించలేదని, వెనుకబడిన రాయలసీమ ఉత్తరాంధ్ర ఏడు జిల్లాలకు ప్రతి సంవత్సరం ప్రతి జిల్లాకు 50 వేల కోట్లు నిధులు కేటాయిస్తామని విభజన హామీలు ప్రకటించిన మోడీ వచ్చిన తర్వాత నిధులు కేటాయించడం లేదని వారు ఆరోపించారు.వ్యవసాయ సంక్షోభాన్ని నివారించేందుకు,రైతుల ఆత్మహత్యలు నివారించేందుకు గాని,స్వామినాథన్ కమిషనర్ సిఫారసులు ఇంప్లిమెంట్ కోసం బడ్జెట్లో కేటాయించలేదని,రైతాంగాన్ని పూర్తిగా విస్మరించారని వారు ఆరోపించారు.విద్య,వైద్య రంగాన్ని నిర్లక్ష్యం చేశారని వారు తెలిపారు,ఉపాధి హామీ చట్టానికి 125 రోజులపాటు పని కల్పిస్తామని వి.బి.జి.రాంజీ కొత్త చట్టంలో చెప్పినప్పటికీ వాటి కనుగుణంగా 2 లక్షల 50 వేల కోట్ల రూపాయలు బడ్జెట్లో కేటాయించాలి. కానీ కేవలం 95 వేల కోట్లు మాత్రమే కేటాయించారని వారి ఆరోపించారు. ఉద్యోగులు,కార్మికుల యొక్క సంక్షమాన్ని విస్మరించారన్నారు.ఆంధ్ర రాష్ట్రం ఎం.పీల యొక్క సహకారంతో కేంద్ర ప్రభుత్వం మనగడ సాగిస్తుందని ఇలాంటి తరుణంలో ఆంధ్ర రాష్ట్రానికి నిధులు రాబట్టడంలో వైఫల్యం చెందారని వారు ఆరోపించారు.ఈ కార్యక్రమంలో సి.పి.ఎం పార్టీ ప్రజాసంఘాల నాయకులు పి.గోపాలకృష్ణ, ఎం కర్ణ,ఈ ఓబులేసు,సి నాగన్న,బెస్త రాజు,ఎస్.ఉస్మాన్ భాష,ఆర్ జయరాన్ని,సంపంగి.వెంకటేశ్వర్లు, కే.తారేస్,సీనియర్ దళిత నాయకుడు గాబ్రియల్,శేఖర్,మాసూం,ఆటో కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

## పాణ్యం ఎమ్మెల్యే గౌరు.చరిత రెడ్డి, నందికొట్కూరు ఎమ్మెల్యే గిత్త.జయసూర్య ధ్వజం..!!రాయలసీమ ఎత్తిపోతల పథకంలో భారీ అవినీతి ఆరోపణలు..!!



**నందికొట్కూరు ఫిబ్రవరి 03 (అఖండ భూమి న్యూస్):** రాయలసీమ ఎత్తిపోతల పథకాన్ని పరిశీలించిన అనంతరం నంద్యాల జిల్లా టి.డి.పి అధ్యక్షురాలు,ఎమ్మెల్యే గౌరు.చరిత రెడ్డి మరియు ఎమ్మెల్యే, గిత్త.జయసూర్య వై.సీ.పీ ప్రభుత్వంపై తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు.ఈ పథకం పేరుతో భారీ అవినీతి జరిగిందని,వైసీపీ నాయకులు సుమారు ?700 కోట్ల వరకు అక్రమాలు చేసినట్లు వారు ఆరోపించారు.రాయలసీమ అభివృద్ధి పేరుతో ప్రజలను మోసం చేశారని,కానీ ప్రాజెక్టుల పనులు భూమిపై కనిపించలేదని నేతలు పేర్కొన్నారు.గత వైసీపీ ప్రభుత్వం అధికారంలో ఉన్న సమయంలో ఏ ప్రాజెక్టుకూ సరైన నిర్వహణ నిధులు కేటాయించలేదని విమర్శించారు.ప్రస్తుతం కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాతే ప్రాజెక్టుల కోసం ?200 కోట్ల నిధులు కేటాయించబడినట్టు తెలిపారు.తిరుపతిలో కల్తీ లడ్డూల అంశాన్ని ప్రస్తావిస్తూ,నెయ్యి బదులు రసాయనాలు ఉపయోగించారనే ఆరోపణలు భక్తుల మనోభావాలను దెబ్బతీస్తున్నాయని అన్నారు.ఈ వ్యవహారంపై సమగ్ర దర్యాప్తు జరగాలని డిమాండ్ చేశారు.గత ఎన్నికల్లో ప్రజలు వై.సీ.పీకి గట్టి హెచ్చరిక ఇచ్చారని,150 సీట్ల నుంచి కేవలం 11 సీట్లకు పరిమితం చేశారని గుర్తు చేశారు.ఈసారి ఒక్క సీటు కూడా రాకుండా ప్రజలే తగిన బుద్ధి చెబుతారు.అని ఎమ్మెల్యేలు వ్యాఖ్యానించారు.స్కిల్ డెవలప్మెంట్ కేసులో నారా.చంద్రబాబు నాయుడును అక్రమంగా అరెస్టు చేసి 53 రోజుల పాటు జైలులో ఉంచారని,అది రాజకీయ కక్షసాధింపుకే నిదర్శనమని విమర్శించారు.వై.సీ.పీ చేసిన పాపాలే ఇప్పుడు ప్రజలకు భారంగా మారాయి"అని వ్యాఖ్యానిస్తూ,రాయలసీమ అభివృద్ధికి కూటమి ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తోందని తెలిపారు.పెండింగ్ ప్రాజెక్టులను పూర్తి చేసి సాగునీటి సమస్యలకు శాశ్వత పరిష్కారం తీసుకురావడమే లక్ష్యమని వెల్లడించారు.ఈనెల 5వ తేదీన వై.సీ.పీ చేపట్టనున్న రైతు శంఖారావం'కార్యక్రమాన్ని కూడా విమర్శిస్తూ,ప్రజలను మభ్యపెట్టే రాజకీయ కార్యక్రమమని అన్నారు.ఈ కార్యక్రమంలోటి.డి.పి.నాయకులు,కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## గంపరాయిలో సెల్ సిగ్నల్ కష్టాలు తీరేది ఎప్పుడు!

అధికారులు ప్రజాప్రతినిధులు స్పందించాలని గ్రామస్తులు విన్నపం



**కొయ్యూరు అల్లూరి జిల్లా ఫిబ్రవరి 03 (అఖండ భూమి న్యూస్):** తమ గ్రామంలో సెల్ టవర్ నిర్మాణం చేపట్టి అలంకారప్రాయంగా వదిలివేయడంతో సెల్ సిగ్నల్ కోసం అష్ట కష్టాలు పడవలసిన దుస్థితి కుర్ర అప్పారావు వంతల భీమరాజు పాంగి లక్ష్మణ్ ఏర్పడిందని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మండలంలో అంతాడ పంచాయితీ గంపరాయి గ్రామంలో ఏడాది క్రితం బిఎస్ఎన్ఎల్ సెల్ టవర్ ను నిర్మాణం చేపట్టారని కానీ నేటి వరకు ఒక్క రోజు కూడా సెల్ సిగ్నల్ రాలేదని అన్నారు. నెట్వర్క్ సదుపాయం లేకపోవడంతో అంగన్వాడి సెంటర్లో ఉండే చిన్నపిల్లలను ఈ కేవైసీ చేయడానికి రెండు కిలోమీటర్లు దూరంలో అటవీ ప్రాంతంలోకి పిల్లలను తీసుకెళ్లి ఈకేవైసీ చేయించడం జరుగుతుందన్నారు. అలాగే వంట చేస్తున్న బుక్ చేయడానికి కూడా ఇదే ప్రాంతానికి వచ్చి మహిళలు గ్యాస్ కోసం తంబు వేయించుకోవడం జరుగుతుందని తెలిపారు ముఖ్యంగా సచివాలయ ఈ కేవైసీ కానీ ఇతర ఏ పనులు అయినా ఉంటే వారు తమ గ్రామంలో సిగ్నల్ వ్యవస్థ లేకపోవడంతో తమ గ్రామానికి రావడం లేదన్నారు. బిఎస్ఎన్ఎల్ టవర్ బదులు ప్రైవేట్ వ్యక్తులకు అప్పగించిన తమ గ్రామంలో సెల్ సిగ్నల్ అందుబాటులో ఉండేవని అన్నారు గంపరాయి గ్రామంలో సెల్ టవర్ కేవలం అలంకారానికి మాత్రమే నిర్మించాలని ఎద్దేవా చేశారు ఇప్పటికైనా అధికారులు ప్రజాప్రతినిధులు పట్టించుకోని తమ గ్రామానికి సెల్ సిగ్నల్ వచ్చే విధంగా చర్యలు చేపట్టాలని కోరారు

## విధి నిర్వహణలో కొమ్మిక హెల్త్ అసిస్టెంట్ మృతి.



**కొయ్యూరు, అల్లూరి జిల్లా ఫిబ్రవరి 03 (అఖండ భూమి న్యూస్):** కొయ్యూరు మండలం కొమ్మిక సెక్షన్ లో పనిచేస్తున్న కొమ్మిక సబ్ సెంటర్ లో పనిచేసే తూబిరి బాలరాజు (45) డ్యూటీ లో పిల్లలకు వైద్య సేవలు అందిస్తూ గుండె పోటు తో అక్మిసికంగా మృతి చెందారు.ఈ మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. కొమ్మిక గిరిజన సంక్షేమ ఆశ్రమ బాలికల పాఠశాలలో మంగళవారం విధ్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహిస్తుండగా ఒక్కసారి గా కుప్ప కూలిపోవటంతో అక్కడే ఉన్న హెచ్ ఏం మరియూ ఉపాధ్యాయులు హెల్త్ అసిస్టెంట్ ను సీపీ ఆర్ చేశారు. అయినా ఉపయోగం లేకపోవటంతో అతనిని హుటహుటిన సమీపంలో ఉన్న కంటారం పి హెచ్ సి కి తరలించగా అక్కడ వైద్యరాలు భాగ్యలక్ష్మి, సౌజన్య లు తక్షణమే వైద్య సేవలు అందించినప్పటికి హెల్త్ అసిస్టెంట్ ప్రాణం ధక్కలేదు. హెల్త్ అసిస్టెంట్ అప్పటికే మృతి చెందినట్టు వైద్యలు నిర్ధరించినట్టు తెలిపారు. గుండె పోటు తో మృతి చెందిన బాలరాజు స్వగ్రామం నడింపాలెం కావటంతో కుటుంబానికి సమాచారం చెర వేసినట్టు హెల్త్ సిబ్బంది, పాఠశాల ఉపాధ్యాయులు తెలిపారు. అతనికి భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు. డ్యూటీలో ఉంటూ హెల్త్ అసిస్టెంట్ బాలరాజు ఆకస్మిక మృతి తో సబ్ సెంటర్ హెల్త్ సిబ్బంది పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు విచారం వ్యక్తం చేశారు.

## ర్యాలీలో గాయపడ్డ మొల్లేటి సాంబశివ, రాపేటి చిరంజీవి లను పరామర్శించిన జిల్లా టిడిపి అధ్యక్షులు జ్యోతుల నవీన్







**కాకినాడ జిల్లా కిర్లంపూడి ఫిబ్రవరి 03 (అఖండ భూమి న్యూస్):** ఫిబ్రవరి ఒకటో తేదీన జిల్లా టిడిపి అధ్యక్షులు జ్యోతుల నవీన్ ప్రమాణస్వీకారం మహోత్సవానికి జగ్గంపేట నుండి కాకినాడ ర్యాలీగా వేలాదిమంది నాయకులు, కార్యకర్తలు బైక్ ర్యాలీగా వెళ్లిన సందర్భంలో కిర్లంపూడి మండలం జగపతినగరం గ్రామానికి చెందిన కిర్లంపూడి మండల తెలుగుదేశం పార్టీ మీడియా కో ఆర్డినేటర్ మొల్లేటి సాంబశివ, రాపేటి చిరంజీవి బైక్ ప్రమాదంలో గాయపడ్డారు. మంగళవారం కాకినాడ జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు జ్యోతుల నవీన్ జగపతినగరంలోని వారి స్వగృహాలకు వెళ్లి పరామర్శించి ఆరోగ్య విషయాలు యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఏలేరు ప్రాజెక్టు కమిటీ చైర్మన్ బసవ వీరబాబు, ఎంపీపీ తోట రవి, వీరవరం సొసైటీ చైర్మన్ తోట గాంధీ, జిల్లా టిడిపి ఆర్గనైజింగ్ సెక్రెటరీ చదరం చంటిబాబు, రాష్ట్ర తెలుగు యువత కార్యదర్శి నీలం శ్రీను, టిడిపి నాయకులు తూముకుమార్, కుర్ల చినబాబు, గుడాల రాంబాబు, కాళ్ల వెంకటేష్, కిర్లంపూడి గ్రామ టిడిపి అధ్యక్షులు మద్దాల మణికంఠ స్వామి, కిర్లంపూడి గ్రామ తెలుగు యువత అధ్యక్షులు దాడి బాబి తదితరులు పాల్గొన్నారు.

## మూలపేట లో రూ.32 లక్షలతో పంచాయితీ భవన నిర్మాణానికి శంకుస్థాపన.

సర్పంచ్ వెంకటలక్ష్మి ఎంపీటీసీ బిడిజిన అప్పారావు



**కొయ్యూరు, అల్లూరి జిల్లా ఫిబ్రవరి 03 (అఖండ భూమి న్యూస్):** కొయ్యూరు మండలం మూలపేట లో గ్రామ పంచాయితీకి ఎన్ ఆర్ ఈ జి ఎస్ నిధులతో నూతనంగా రూ.32లక్షల తో నిర్మించనున్న భవనానికి సర్పంచ్ రావేల వెంకటలక్ష్మి, వైస్ సర్పంచ్, ఎంపీటీసీ బిడిజాన అప్పారావు లు శంకుస్థాపన చేశారు. ఈ మేరకు మంగళవారం గ్రామంలో నిర్ణయించిన ప్రదేశంలో విరాంతా శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ కొంతకాలంగా సొంత భవనం లేక ఇబ్బంది పడుతున్న నేపథ్యంలో పంచాయితీ భవన నిర్మాణానికి నిధులు మంజూరు కావటం పట్ల స్థానిక ప్రజాప్రతినిధులు,గ్రామస్తులు అభినందనలు వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, వివిధ పార్టీల నాయకులు, పిసా ఉపాధ్యక్షులు , మార్కెట్ కమిటీ డైరక్టర్ కార్యదర్శి రవీంద్రా, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ట్రాఫిక్ అంతరాయం లేకుండా చర్యలు తీసుకోవాలి నంద్యాల జిల్లా ఎస్పీ

ప్రభుత్వ శాఖలు సమన్వయంతో శివరాత్రి బ్రహ్మోత్సవాలను విజయవంతం చేయాలి,

భక్తులు ఇతరులకు ఆటంకం లేకుండా పోలీసు వారి సూచనలను పాటిస్తూ తమ వాహనాలను పార్కింగ్ చేసుకోవాలని విజ్ఞప్తి...





**శ్రీశైలం ఫిబ్రవరి 03 (అఖండ భూమి న్యూస్):** నంద్యాల జిల్లా శ్రీశైలం నందు జరగనున్న మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల సందర్భంగా శ్రీ భ్రమరాంబిక మల్లికార్జున స్వామి వారిని దర్శనం నిమిత్తం వచ్చే భక్తుల భద్రతను దృష్టిలో ఉంచుకొని వారికి ఎలాంటి ఆటంకాలు, అవాంఛనీయ సంఘటనలు ట్రాఫిక్ సమస్య తలెత్తకుండా పటిష్ట చర్యలు తీసుకోవాలని నంద్యాల జిల్లా ఎస్పీ శ్రీ సునీల్ షోరాణ్ ఐపీఎస్ గారు పోలీస్ అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ గారు సంబంధిత పోలీస్ అధికారులతో సమావేశం నిర్వహించడం జరిగింది అనంతరం శ్రీశైలం నందు భక్తులకు ట్రాఫిక్ అంతరాయం లేకుండా తీసుకునే చర్యలలో భాగంగా శ్రీశైలం నందు గల పార్కింగ్ ప్రదేశాలను అనగా రింగ్ రోడ్డు వద్ద గల పార్కింగ్ ప్రదేశాలను,=ఆజబస్టాండ్, సాక్షి గణపతి, హటకేశ్వరం సుండిపెంట గ్రామం నందు లింగాల గట్టు మొదలగుప్రదేశాలలో స్వయంగా పర్యటించి ట్రాఫిక్ సమస్య తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని, మరియు లింగాలగట్టు స్నానఘాట్ లను కూడా పరిశీలించి సంబంధిత అధికారులకు దిశానిర్దేశం చేయడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ గారు మాట్లాడుతూ భ్రమరాంబిక మల్లికార్జున స్వామి వారి దర్శనం నిమిత్తం విచ్చేయు భక్తులు పోలీసు వారి సూచనలను పాటిస్తూ తమ వాహనాలను ఇతరులకు ఆటంకం లేకుండా పార్కింగ్ చేసుకోవాలని,రోడ్డుకు ఇరువైపులా ఎట్టి పరిస్థితుల్లో పార్కింగ్ చేయరాదని విజ్ఞప్తి చేశారు.,,,

## 8నప్రజా సంకల్ప వేదిక ( ఆర్ టి ఐ) రాష్ట్ర కమిటీ ప్రమాణ స్వీకారం

అల్లూరి జిల్లా ఆర్టిఐ అధ్యక్షులు గుమ్మ "అప్పన్న బాబు "



**కొయ్యూరు అల్లూరి జిల్లా ఫిబ్రవరి 03 (అఖండ భూమి న్యూస్):** ఈ నెల 8న విశాఖపట్నంలో జరిగే ప్రజా సంకల్ప వేదిక ఆర్టిఐ రాష్ట్ర కమిటీ ప్రమాణ స్వీకారోత్సవానికి కార్యకర్తలు సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని అల్లూరి జిల్లా ఆర్టిఐ అధ్యక్షులు గుమ్మ అప్పన్న బాబు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా అప్పన బాబు మాట్లాడుతూ నూతనంగా ఎన్నికైన రాష్ట్ర కమిటీతో పాటు జిల్లా కమిటీలు సభ్యులు ప్రమాణ స్వీకారం విశాఖపట్నంలో అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహించినట్లు తెలియజేశారు ఈ విశిష్ట కార్యక్రమానికి జాతీయ అధ్యక్షులు మధురై రంగసాయిరెడ్డి ఆర్టిఐ రాష్ట్ర అధ్యక్షులు జక్కు నరసింహమూర్తి ఉత్తరాంధ్ర జిల్లాల ఇన్చార్జి బి బంగార్రాజు ముఖ్య అతిథులుగా హాజరవుతున్నారని తెలియజేశారు. అల్లూరు జిల్లాకు చెందిన సభ్యులందరూ ఈ చారిత్రాత్మక సభకు తరలివచ్చి కమిటీని బలోపేతం చేయాలని ఆయనే ఈ సందర్భంగా కోరారు ఈ ప్రమాణ స్వీకారం సంబంధించి మరిన్ని వివరాలు కావలసినవారు జిల్లా ఇన్చార్జ్ ఉల్లి తలుపులు 99 510460 27 ను సంప్రదించాలని అప్పన బాబు తెలిపారు.

# ప్రణాళికతో చదివితే విజయం ఖాయం : ఎస్ఐఓ



యర్రగొండపాలెం ఫిబ్రవరి 03 (అఖండ భూమి న్యూస్): స్టూడెంట్స్ ఇస్లామిక్ ఆర్గనైజేషన్ ఆఫ్ ఇండియా (ఎస్ఐఓ) ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యాప్త పరీక్ష ఉద్యమంలో భాగంగా యర్రగొండపాలెం మండలంలోని కృష్ణవేణి టాలెంట్ స్కూల్, ప్రభుత్వ ఉన్నత పాఠశాల, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, గౌతమీ జూనియర్ కళాశాలలలో చదువుతున్న విద్యార్థులకు రాబోయే పబ్లిక్ పరీక్షలకు సమగ్రంగా ఎలా సిద్ధమవ్వాలనే అంశంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐఓ ఆంధ్రప్రదేశ్ ఆర్గనైజింగ్ సెక్రటరీ అమీర్ యాహ్యా ఖాన్ ముఖ్య అతిథిగా పాల్గొని విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. పబ్లిక్ పరీక్షలు విద్యార్థుల విద్యా జీవితంలోనే కాకుండా వారి భవిష్యత్తును నిర్ణయించే కీలక దశ అని ఆయన పేర్కొన్నారు. ఈ సమయంలో విద్యార్థులు భయాన్ని దూరం చేసుకొని సరైన ప్రణాళికతో క్రమశిక్షణగా చదివితే మంచి ఫలితాలు సాధించడం సాధ్యమని తెలిపారు. అమీర్ యాహ్యా ఖాన్ మాట్లాడుతూ పరీక్షలకు ముందస్తు ప్రణాళిక అత్యంత అవసరమని అన్నారు. రోజువారీ టైమ్ టేబుల్ రూపొందించుకొని దాన్ని కచ్చితంగా పాటించాలని, ప్రతి సబ్జెక్ట్‌కు సమాన ప్రాధాన్యత ఇస్తూ కష్టమైన అంశాలను ముందుగా పూర్తిచేయాలని సూచించారు. గత సంవత్సరాల ప్రశ్నాపత్రాలు, మోడల్ పేపర్లను టైమ్ లిమిట్‌తో ప్రాక్టీస్ చేయడం ద్వారా పరీక్షా విధానంపై స్పష్టత పెరుగుతుందని చెప్పారు. విద్యార్థులు చదువుతో పాటు ఆరోగ్యాన్ని కూడా నిర్లక్ష్యం చేయకూడదని ఆయన అన్నారు. సరైన నిద్ర, పోషకాహారం తీసుకోవడం, మొబైల్ ఫోన్ వినియోగాన్ని పరిమితం చేయడం ద్వారా ఏకాగ్రత పెరుగుతుందని తెలిపారు. తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల మార్గదర్శకత్వాన్ని అనుసరిస్తూ ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగితే విజయం తప్పకుండా సాధ్యమవుతుందని విద్యార్థులకు భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కోస్టల్ ఆంధ్ర రీజియన్ పీఆర్ ఓ మీడియా సెక్రటరీ రియాజ్, జిల్లా అధ్యక్షుడు సఫీయుల్లా ఖాన్, పట్టణ అధ్యక్షులు ఇర్ఫాన్ బేగ్, పట్టణ కార్యదర్శి నోమాన్ ఖాన్, పట్టణ క్యాంపస్ సెక్రటరీ నాసర్, సభ్యులు వసీఖ్ తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమానికి హాజరైన విద్యార్థులు తమ సందేహాలను నివృత్తి చేసుకోగా, ఇటువంటి అవగాహన కార్యక్రమాలు తమకు ఎంతో ఉపయోగకరమని తెలిపారు. గ్రామీణ ప్రాంత విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించడంలో ఇలాంటి కార్యక్రమాలు కీలక పాత్ర పోషిస్తాయని ఉపాధ్యాయులు అభిప్రాయపడ్డారు.

# తిరుపతి లడ్డూ ప్రసాదంపై తప్పుడు ప్రచారాలు చర్యలు తీసుకోవాలని పోలీసులకు వైఎస్ఆర్‌సీపీ ఫిర్యాదు

రంపచోడవరం,ఫిబ్రవరి 03;(అఖండ భూమి న్యూస్) పోలవరం జిల్లా రంపచోడవరం మండలం లో దేశంలో ప్రసిద్ధిగాంచిన తిరుపతి లడ్డూ ప్రసాదంలో జంతువుల కొవ్వు కలిసిందంటూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ మరియు కూటమి నేతలు చేసిన విష ప్రచారం పూర్తిగా అసత్యమని కోర్టుకు సమర్పించిన చార్జ్‌షీట్‌లో స్పష్టమైందని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నేతలు తెలిపారు. కోర్టులో నిజాలు వెలుగులోకి వచ్చినప్పటికీ, సిట్ చార్జ్‌షీట్‌కు విరుద్ధంగా తిరుపతి లడ్డూ నెయ్యి కల్తీ అంశాన్ని రాజకీయంగా వాడుకుంటూ పట్టణ కేంద్రాలలో తప్పుడు ప్రచారాలు కొనసాగుతున్నాయని వారు ఆగ్రహం వ్యక్తం చేశారు. మాజీ ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్ మోహన్ రెడ్డి, వై.వి. సుబ్బా రెడ్డి, భూమన కరుణాకర్ రెడ్డి ఫోటోలతో అపవాదులు కలిగించే పోస్టర్లు ఏర్పాటు చేసి, వాటిని సామాజిక మాధ్యమాల్లో విస్తృతంగా ప్రచారం చేయడం ద్వారా ప్రజల్లో శాంతిభద్రతలకు భంగం కలిగిస్తున్నారని ఆరోపించారు. ఈ నేపథ్యంలో, ఇలాంటి తప్పుడు ప్రచారాలకు పాల్పడుతున్న తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలను గుర్తించి



వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరుతూ పోలవరం జిల్లా రంపచోడవరం నియోజకవర్గంలోని రంపచోడవరం పోలీస్ స్టేషన్‌లో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ నాగులపల్లి ధనలక్ష్మి ఫిర్యాదు చేశారు. ఈ ఫిర్యాదు కార్యక్రమంలో జడ్పిటిసి పండా రామకృష్ణ వెంకటలక్ష్మి, ఎంపీపీ బంధం శ్రీదేవి, వైస్ ఎంపీపీ కొమ్మిశెట్టి బాలకృష్ణ, మండల పార్టీ అధ్యక్షుడు జల్లేపల్లి రామన్న దొర, వైస్ ఎంపీపీ పండా కుమారి, సర్పంచులు మంగ బొజ్జయ్య, వడగల ప్రసాద్, కోసు రమేష్ బాబు, కుంజం వెంకటలక్ష్మి, ఎంపీటీసీలు ఉలవల లక్ష్మి, కారు కోడి పూజ, రుతు, రామకృష్ణ, నాగన్న దొరతో పాటు గంగవరం మండల పార్టీ అధ్యక్షుడు ఇజ్జి వెంకటేశ్వరరావు, మారేడుమిల్లి మండల ఎంపీపీ సార్ల లలిత కుమారి, బొప్ప శేఖర్, రత్న రాజు, చితుకుల రెడ్డి, కాజవల్లి తదితరులు పాల్గొన్నారు.అలాగే యూత్ విభాగం నాయకులు పండు, బాబురావు, శివ, త్రినాథ్, ఇబ్రహీం, షేక్ లాలి, సత్తిబాబు, పండా సూరిబాబు, కుంజం రాజన్న దొర, డాక్టర్ సెల్వ స్టార్, ఏనుపల్లి వెంకటేశ్వరరావు, నందూరి రాంబాబు, చాకలి నాగేశ్వరావు, వీక నాగేశ్వరావు, సంకుమల్ల యేసు, రేమల రాజు, కొండరాజు, బుల్లబ్బాయి తదితర పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. తిరుపతి లడ్డూ వంటి పవిత్రమైన అంశాన్ని రాజకీయ లాభాల కోసం వాడుకోవడం తగదని, అసత్య ప్రచారాలపై కఠిన చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నేతలు డిమాండ్ చేశారు.

# వేలు పెట్టడానికే ఆలోచించే సమస్యలో.. జగన్ ఏకంగా కాలు పెట్టాడు : ప్రత్తిపాటి

భూ రక్ష పేరుతో ప్రజలభూముల భక్షణకు ప్రయత్నించాడు.

జగన్ సృష్టించిన భూ సమస్యలు పల్లెల్లో కొట్లాటకు దారితీశాయి.

చిన్న అక్షరం కూడా తప్పులేని పాసుపుస్తకాలు ప్రతి రైతుకు అందించేవరకు సమస్యను ముఖ్యమంత్రి విడిచిపెట్టరు.

గణపవరం, సాతులూరు రైతులకు ప్రభుత్వ పట్టాదారు పాసుపుస్తకాలు పంపిణీ చేసిన మాజీమంత్రి ప్రత్తిపాటి.





చిలకలూరిపేట ఫిబ్రవరి 03 (అఖండ భూమి న్యూస్): దేశంలో ఏ ముఖ్యమంత్రి చేయని పెద్ద తప్పు గతంలో జగన్ చేశాడని, సున్నితమైన ప్రజల భూముల సమస్యలో వేలుపెట్టాలంటేనే ఎవరైనా వెనుకాడతారని, అలాంటిది జగన్ ఏకంగా కాలు పెట్టి, భూ రక్ష పేరుతో ప్రజల భూముల భక్షణకు ప్రయత్నించాడని మాజీమంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు తెలిపారు. మంగళవారం ఆయన నాదెండ్ల మండలం గణపవరం, సాతులూరు గ్రామాల్లో కూటమిప్రభుత్వం రాజముద్రతో ముద్రింపచేసిన పట్టాదారు పాసుపుస్తకాలను కూటమినాయకులు, రెవెన్యూ అధికారులతో కలిసి రైతులకు అందజేశారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సభను ఉద్దేశించి ఆయన మాట్లాడారు.

**ఐక్యంగా ఉండే గ్రామాల్లో కొట్లాటలు**

చిన్న అక్షరం కూడా తప్పులేని సమగ్ర సమాచారంతో కూడిన పట్టాదారు పాసుపుస్తకాలు అర్హులైన ప్రతి రైతుకు అందించేవరకు ఈ సమస్యను ముఖ్యమంత్రి చంద్రబాబు అంత తేలిగ్గా విడిచిపెట్టరని ఈ సందర్భంగా ప్రత్తిపాటిచెప్పారు. జగన్ భూ రక్ష సమగ్ర సర్వే పేరుతో రైతుల భూముల గట్లు, హద్దురాళ్లు, అడంగల్ మ్యాపులు, భూవివరాలు అన్నీ మార్చేయించాడని, వైసీపీనేతలు ఇష్టానుసారం భూముల హద్దులు మార్చి రైతుల్ని ఇబ్బందులకు గురిచేశారని ప్రత్తిపాటి పేర్కొన్నారు. జగన్ సృష్టించిన సమస్యవల్ల ఐక్యంగా ఉండే గ్రామస్తులు.. తమలో తామే కొట్లాడుకునే పరిస్థితులు వచ్చాయన్నారు. ప్రజల ఆస్తుల మధ్య జగన్ రాజేసిన చిచ్చును సరిచేయడానికి కూటమిప్రభుత్వం ఇప్పటికీ ఎన్నో కష్టాలు ఎదుర్కుంటోంద న్నారు. రైతుల సమక్షంలోనే భూ సర్వే చేయాలని, భూమి హద్దుదారులందరి సమ్మతి తెలియచేశాకే, భూ యజమానికి ఎలాంటి తప్పులులేని పట్టాదారు పాసుపుస్తకాలు అందచేయాలని ప్రభుత్వం ఇప్పటికే జీవోకూడా జారీచేసిందని ప్రత్తిపాటి వివరించారు.

**భూ సమస్యలపై ఎవరూ ఆందోళన చెందాల్సిన పనిలేదు**

రైతులెవరూ తమ భూ సమస్యలపై ఎలాంటి ఆందోళన చెందాల్సిన పనిలేదన్న ప్రత్తిపాటి, గణపవరం గ్రామ పరిధిలో 1326 పాసు పుస్తకాలకు గాను అధికారులు 1256 పుస్తకాలు పంపిణీ చేశారన్నారు. పాసుపుస్తకాలు పొందిన ప్రతి ఒక్కరూ ఎలాంటి తప్పులు గుర్తించినా, వెంటనే రెవెన్యూ సిబ్బందికి తెలియచేసి, సమస్య పరిష్కారానికి వారికి సహకరించాలని ప్రత్తిపాటి సూచించారు. రైతుల ఆవేదనను గ్రహించి రెవెన్యూ యంత్రాంగం భూ సమస్యల పరిష్కారంపై ఎప్పటికప్పుడు వేగంగా దృష్టి పెట్టాలని చెప్పారు. కార్యక్రమంలో ఆర్డీవో మధులత , టీడీపీ సమన్వయకర్త నెల్లూరి సదాశివరావు, మార్కెట్ యార్డ్ చైర్మన్ షేక్ కరిముల్లా, మండల అధ్యక్షులు బండారుపల్లి సత్యనారాయణ, జవ్వాజి మదన్ మోహన్, కామినేని సాయిబాబు, ఎమ్మార్వో కుటుంబ రావు, సొసైటీ చైర్మన్ శేషయ్య, నాయకులు కెల్లంపల్లి ఆచయ్య, సర్నే కోటయ్య స్వామి, ఉప సర్పంచి నార్నె సరవయ్య గ్రామ నాయకులు టీడీపీ నాయకులు , తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ మహిళా వైద్యుల దినోత్సవ శుభాకాంక్షలు



యర్రగొండపాలెం ఫిబ్రవరి 03 (అఖండ భూమి న్యూస్): జాతీయ మహిళా వైద్యుల దినోత్సవం సందర్భంగా యర్రగొండపాలెం ప్రభుత్వ ఏరియా హాస్పిటల్ లో గైనకాలజిస్ట్ గా విధులు నిర్వహిస్తున్న డాక్టర్ చైతన్య గారికి మరియు యర్రగొండపాలెం మాచర్ల రోడ్డు బ్రిడ్జి దగ్గర ఉన్న లిమ్రా హాస్పిటల్ చిన్న పిల్లల డాక్టర్ షేక్ గని షరీఫ్ కుమార్తెలు డాక్టర్ పర్వీన్ సుల్తానా కి యాస్మిన్ సుల్తానా కి యర్రగొండపాలెం తెలుగుదేశం పార్టీ ముస్లిం మైనారిటీ నాయకులు,ముస్లిం యూత్ సొసైటీ అధ్యక్షులు డాక్టర్ షేక్ ఇస్మాయిల్ జాతీయ మహిళా వైద్యుల దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు...లి ఈ కార్యక్రమంలో ముస్లిం యూత్ సొసైటీ సభ్యులు షేక్ షరీఫ్, షేక్ సత్తార్,సయ్యద్ ముక్తియర్,షేక్ బాషా,షేక్ చోటు తదితరులు పాల్గొన్నారు.

# దిగజారుడు వ్యాఖ్యలు తగవు... ప్రజలే తగిన బుద్ధి చెబుతారు.

పీఏసీఎస్ డైరెక్టర్ కిముడు కళ్యాణం.



జి.మాడుగుల, ఫిబ్రవరి 03 (అఖండ భూమి న్యూస్): మాజీ మంత్రి అంబటి రాంబాబు, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడిపై దిగజారుడు వ్యాఖ్యలు తగవనీ... ప్రజలే తగిన బుద్ధి చెబుతారనీ పీఏసీఎస్ డైరెక్టర్ కిముడు కళ్యాణం తెలిపారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో అన్ని వర్గాలకు న్యాయం చేసే దిశగా కూటమి ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తోందన్నారు. ముఖ్యమంత్రి, టీడీపీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు తన వయస్సును కూడా లెక్కచేయకుండా అహర్నిశలు శ్రమిస్తున్నారని, దాని ఫలితంగా రాష్ట్ర అభివృద్ధి వేగంగా జరుగుతోందని పేర్కొన్నారు. ఈ అభివృద్ధిని ఓర్వలేక ప్రతిపక్ష వైసీపీ నాయకులు, మాజీ మంత్రులు అంబటి రాంబాబు, జోగి రమేష్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్పై దిగజారుడు వ్యాఖ్యలు చేయడం తీవ్ర అభ్యంతరకరమని కిముడు కళ్యాణం మండిపడ్డారు. రాజకీయాల్లో విమర్శ--ప్రతివిమర్శలు సహజమేనని, కానీ ఇలాంటి అసభ్యకరమైన మాటలు సమంజసం కాదన్నారు. ఇలాంటి వ్యాఖ్యలు కొనసాగితే ప్రజలే తగిన బుద్ధి చెబుతారని, రాజకీయంగా వారిని భూస్థాపితం చేసే రోజులు దగ్గరలోనే ఉన్నాయని హెచ్చరించారు. ఇప్పటికే ప్రజలు సరైన తీర్పు ఇచ్చారని, ఇకపై కూడా ప్రజాభిప్రాయం స్పష్టంగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధికార ప్రతినిధి రీమలి కొండబాబు, ఎస్టీ సెల్ ప్రధాన కార్యదర్శి వంతల గణపతి, బోయితెలి యూత్ ఇంచార్జ్ రమేష్, మహిళా నాయకులు కిముడు మణికుమారి, వరలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# గుప్తా వెంకటేశ్వర్లు చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించిన ప్రత్తిపాటి



చిలకలూరిపేట ఫిబ్రవరి 03 (అఖండ భూమి న్యూస్): రూరల్ మండలం గోవిందపురం గ్రామం తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు గుత్తా వెంకటేశ్వర్లు ఇటీవల స్వర్గస్తులయ్యారు,గోవిందపురం గ్రామం నందు జరుగుచున్న వారి పెద్దకర్మ కార్యక్రమానికి హాజరై, వారి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి, వారి కుటుంబ సభ్యులను పరామర్శించిన మాజీ మంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు,ఈ కార్యక్రమంలో జీ.డి.సి.సి. బ్యాంక్ మాజీ చైర్మన్ మానం వెంకటేశ్వర్లు , టీడీపీ సమన్వయకర్త నెల్లూరి సదాశివరావు , మార్కెట్ యార్డ్ చైర్మన్ షేక్ కరిముల్లా , మండల అధ్యక్షులు జవ్వాజి మధన్ మోహన్ , బండారుపల్లి సత్యనారాయణ , కామినేని సాయిబాబు, అంబటి సోంబాబు , దగ్గుమల్లి సాంబశివరావు , గుర్రం నాగపూర్ణ చంద్రరావు , గ్రామ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# అంగన్వాడీ స్కీమ్ వర్కర్లకు కేంద్ర బడ్జెట్లో తీవ్ర అన్యాయం

శంఖవరం ఐసిడిఎస్ కార్యాలయం ఎదుట నిరసన తెలిపిన అంగన్వాడీలు



శంఖవరం: ఫిబ్రవరి 03 (అఖండ భూమి న్యూస్): రెండు రోజుల క్రితం కేంద్ర ప్రభుత్వం విడుదల చేసిన కేంద్ర బడ్జెట్లో అంగన్వాడీ స్కీమ్ వర్కర్లకు తీవ్ర అన్యాయం చేసిందని ఆరోపిస్తూ శంఖవరం ఐసిడిఎస్ ప్రాజెక్టు కార్యాలయం ఎదుట అంగన్వాడీలు నిరసన తెలిపారు. అఖిల భారత అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ సమాఖ్య ఆధ్వర్యంలో చేపట్టిన నిరసనలో భాగంగా ప్రాజెక్టు నాయకురాలు గెద్దం బుల్లమ్మ మాట్లాడుతూ దేశ వ్యాప్తంగా 26లక్షల మంది అంగన్వాడీలు, ఒక కోటి మంది స్కీమ్ వర్కర్ల దుస్థితి, హక్కులపై కేంద్ర బడ్జెట్లో ఘోరమైన నిశ్శబ్దాన్ని వహించడాన్ని తీవ్రంగా ఖండించారు. అంగన్వాడీల వ్యవస్థ 50ఏళ్ళు పూర్తి చేసుకున్నప్పటికీ చాలా అంగన్వాడీ కేంద్రాల్లో నేటికీ తాగునీరు, మరుగుదొడ్ల సౌకర్యాలు లేవన్నారు. డిజిటలైజేషన్ అని పిలవబడే మొబైల్ ఫోన్ లను అందించడానికి, భర్తీ చేయడానికి ఎటువంటి కేటాయింపులు లేవన్నారు. ఈ బడ్జెట్ సాధారణంగా కార్మికుల గురించి ముఖ్యంగా కేంద్ర ప్రభుత్వం నేరుగా నియమించిన స్కీమ్ వర్కర్ల గురించి మౌనం వహించడం దారుణమన్నారు. ఈ కార్పోరేట్ అనుకూల ప్రజా వ్యతిరేక ప్రభుత్వానికి మోసపూరిత బడ్జెట్ కు వ్యతిరేకంగా అంగన్వాడీలు, ఇతర స్కీమ్ వర్కర్లు నిరసన తెలుపుతూ బడ్జెట్ ప్రతులను తగులబెట్టారు. ఫిబ్రవరి 12న సార్వత్రిక సమ్మెను పూర్తి సమ్మె చేస్తూ, రాస్తా రోకో, రైల్ రోకోల ద్వారా తమ బలాన్ని చూపిస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో నేతలు బి రత్నకుమారి, బి సత్యవేణి, ఆశాజ్యోతి, నూకరత్నం, రాజ్యలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# పవన్ కళ్యాణ్ ఆదర్శం గా తీసుకుని తుమ్మలల్లి రమేష్ డొక్కా సీతమ్మ క్యాంటీన్ నిర్వహణ

తుమ్మలపల్లి రమేష్ సొంత ఖర్చులతో గత రెండు సంవత్సరాల నుండి నిర్విరామంగా నిర్వహణ



కాకినాడ జిల్లా జగ్గంపేట ఫిబ్రవరి 03 (అఖండ భూమి న్యూస్): జగ్గంపేట నియోజకవర్గం జగంపేట టౌన్ పాత పోలీస్ స్టేషన్ ఆవరణలో తుమ్మలపల్లి సత్యనారాయణ భూపతి చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ మరియు జగ్గంపేట జనసేన పార్టీ ఇంచార్జ్ తుమ్మలపల్లి రమేష్ ఆధ్వర్యంలో డొక్కా సీతమ్మ కాంటీన్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జగ్గంపేట జనసేన ఇంచార్జ్ తుమ్మలపల్లి రమేష్ జనసేన నాయకులతో కలిసి హాజరయ్యి పేదలకు అన్నం వడ్డించారు. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ని ఆదర్శం గా తీసుకుని డొక్కా సీతమ్మ క్యాంటీన్ పేరుతో నిరుపేద ప్రజలకు భోజనాన్ని అందించే కార్యక్రమం గత రెండు సంవత్సరాల నుండి నిర్వహిస్తున్నాను అని,పేదవాడి ఆకలి తీర్చడం లో ఉన్న సంతృప్తి ఏ పని లో లేదు అని తుమ్మలపల్లి రమేష్ అన్నారు. ఈ సందర్భంగా జనసేన నాయకులు మాట్లాడుతుపవన్ కళ్యాణ్ గారిని స్ఫూర్తి గా తీసుకుని మా నాయకులు తుమ్మలపల్లి రమేష్ తన సొంత ఖర్చులతో ప్రతి మంగళవారం నిర్విరామంగా డొక్కా సీతమ్మ క్యాంటీన్ నిర్వహిస్తున్నారని, సేవా కార్యక్రమాలను చేస్తున్నారని అన్నారు. ఈరోజు డొక్కా సీతమ్మ కాంటీన్ ద్వారా సుమారు 500 మందికి అన్నదానం నిర్వహించారు.ఈ కార్యక్రమం లో వివేక్ రెడ్డి, మాదారపు వీరబాబు, కురుమల్ల నాగేశ్వరావు, పాబోలు స్వామి, సత్తి సోమరాజు,గంధం శ్రీనివాస్, గండికోట శ్రీను,అడబాల వీరబాబు,రావుల చక్రధర్, డ్రిల్ మాస్టారు తదితరులు పాల్గొన్నారు

# ఆర్థిక అక్షరాస్యత కేంద్రం చొరవతో బాధితులకు 8 లక్షల చెక్కు అందజేత

సామాజిక సేవకుడు అర్జున్ రెడ్డి



కొయ్యూరు అల్లూరి జిల్లా ఫిబ్రవరి 03 (అఖండ భూమి న్యూస్): కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెడుతున్న పథకాలు పై ప్రజలకు అవగాహన కల్పించడమే ఆర్థిక అక్షరాస్యత కేంద్రం సొసైటీ ఫర్ సోషల్ ట్రాన్సురేషన్ ముఖ్య ఉద్దేశమని సామాజిక కార్యకర్త అర్జున్ రెడ్డి తెలిపారు. అల్లూరి జిల్లాలో పెదబయలు ముంచంగిపుట్టు డుంబ్రిగూడ మండలాల్లో గంట బలరాం ముత్యం వెంకట శిరీష వంతల త్రినాథ్ ముగ్గురు కౌన్సిలర్లు ఆధ్వర్యంలో డుంబ్రిగూడ ప్రధాన కేంద్రంగా ఈ సంస్థ కార్యకలాపాలు నిర్వహిస్తుందన్నారు. ఇటీవల రోడ్డు ప్రమాదంలో మరణించిన ముగ్గురు బాధిత కుటుంబాలకు ప్రధానమంత్రి సురక్ష బీమా యోజన అనారోగ్యంతో మరణించిన బాధిత కుటుంబానికి ప్రధానమంత్రి జీవనజ్యోతి బీమా యోజన పథకాలు ద్వారా యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా మేనేజర్ అమర్నాథ్ చేతుల మీదగా ఎనిమిది లక్షల రూపాయలు చెక్కులు మద్దిపుట్టు గ్రామానికి చెందిన కుమ్మడిశెట్టి అన్నపూర్ణ కుమారుడు మోహన్ కి జాకర వలస గ్రామానికి చెందిన కిల్లో దుంబు భార్య సుమోనికి మంత్రి కూడా గ్రామానికి చెందిన కిల్లో అచ్చన్న భార్య దుబాయ్ కి బెల్లపుట్టు గ్రామానికి చెందిన కుర్ర ఓనమతి సోదరుడు భీమరాజుకు రెండు లక్షల చొప్పున వారి ఖాతాల్లో జమ చేయడం జరిగిందన్నారు. బలరాం వెంకట శిరీష త్రినాథ్ ఆర్బిఐ ఆర్థిక అక్షరాస్యత కేంద్రం సొసైటీ ఫర్ సోషల్ ట్రాన్స్ఫర్ రేషన్ సంస్థ ఆధ్వర్యంలో అవగాహన నిర్వహించాలని తెలిపారు ఆ కుటుంబాలకు ఆర్థిక భరోసా కల్పించిన సంస్థ ప్రాజెక్టు డైరెక్టర్ వి ఆంజనేయులు ప్రాజెక్టు మేనేజర్ వి అశోక్ కుమార్ స్టేట్ కోఆర్డినేటర్ హరిబాబు విశాఖ అనకాపల్లి అల్లూరి జిల్లా కోఆర్డినేటర్ సురేంద్ర బాలకృష్ణకు బాధిత కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలియజేశారు

# రేల (పండూం) పండుగ వాయిదా ఏపీ ఆదివాసీ జేఏసీ ప్రకటన



రంపచోడవరం,ఫిబ్రవరి 03;(అఖండ భూమి న్యూస్)పోలవరం జిల్లా రంపచోడవరం నియోజకవర్గం దేవీపట్నం మండలంలో ఈనెల 6, 7 తేదీల్లో నిర్వహించాల్సిన రేల (పండూం) పండుగను అనివార్య కారణాల నేపథ్యంలో వాయిదా వేస్తున్నట్లు ఏపీ ఆదివాసీ జేఏసీ నాయకులు ప్రకటించారు. దేవీపట్నం మండల పరిధిలోని బోడిగూడెం, పరగాసానిపాడు, డి. రావిలంక ఆర్ అండ్ ఆర్ కాలనీలలో ఉన్న ప్లేగ్రౌండ్‌లలో రంప ఆదిమ తెగల సాంస్కృతిక సమ్మేళనంగా రేల పండుగను ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేసినప్పటికీ, కొన్ని అనివార్య పరిస్థితుల కారణంగా కార్యక్రమాన్ని వాయిదా వేయాల్సి వచ్చిందని తెలిపారు. రేల పండుగను తిరిగి ఎప్పుడు నిర్వహించనున్నారన్న విషయాన్ని త్వరలో మీడియా ద్వారా తెలియజేస్తామని ఏపీ ఆదివాసీ జేఏసీ రాష్ట్ర వైస్ చైర్మన్ తెల్లం శేఖర్ వెల్లడించారు. ఈ నేపథ్యంలో గ్రామ పెద్దలు, కళాకారులు, ప్రజలు, ప్రజాప్రతినిధులు, అధికారులు, మహిళలు, యువతీ యువకులు, విద్యార్థులు తదితరులు ఈ వాయిదా నిర్ణయాన్ని గమనించి సహకరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ ప్రకటన కార్యక్రమంలో ఏపీ ఆదివాసీ జేఏసీ రాష్ట్ర కార్యదర్శి కారం రామన్న దొర, దేవీపట్నం మండల కార్యదర్శి యలగాడ నాగేశ్వరావు తదితర నాయకులు పాల్గొన్నారు.

# దేవునిపై విశ్వాసం, నమ్మకమున్నవారు దారి తప్పరు : ప్రత్తిపాటి

సన్మార్గంలో నడుస్తూ ప్రజాక్షేమం.. సమాజ హితానికి పాటుపడతారు.

గత పాలకులు అందుకు విరుద్ధంగా డబ్బు వ్యామోహంతో దైవంతో ఆటలాడారు.

పెద వడ్లపూడి శ్రీ సత్యషిరిడిసాయి 20వ వార్షికోత్సవంలో పాల్గొన్న ప్రత్తిపాటి.



చిలకలూరిపేట ఫిబ్రవరి 03 (అఖండ భూమి న్యూస్): తల్లిదండ్రులపై గౌరవం, దేవుడంటే భయభక్తులు లేనివారు సమాజ విచ్ఛిన్నానికి కారకులు అవుతారని చెప్పడానికి గత పాలకులే నిదర్శనమని మాజీమంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు తెలిపారు. మంగళగిరి మండలం పెదవడ్లపూడి కేంద్రంలోని శ్రీ సత్య షిరిడిసాయి మందిర 20వ వార్షికోత్సవ కార్యక్రమానికి మంగళవారం ఆయన ప్రత్యేక అతిథిగా హాజరయ్యారు. షిరిడిసాయి ఆలయంలో ప్రత్యేక పూజల్లో పాల్గొన్న ప్రత్తిపాటిని దేవస్థానం కమిటీ సభ్యులు ఘనంగా సత్కరించారు. అనంతరం ప్రత్తిపాటి గ్రామస్తులు, భక్తులను ఉద్దేశించి మాట్లాడారు.

**గత పాలకులు తిరుమలను అపవిత్రం చేశారు..**

జన్మనిచ్చిన తల్లిదండ్రులపై ప్రేమాభిమానాలు, గౌరవ మర్యాదలు, నమ్మిన దైవంపై అచంచలమైన నమ్మకం, విశ్వాసం, భయభక్తులున్న ఏ మనిషి దారితప్పడని, సన్మార్గంలో తన జీవితాన్ని కొనసాగిస్తూ, ప్రజాక్షేమం.. సమాజ హితానికి పాటుపడతాడని ప్రత్తిపాటి పేర్కొన్నారు. అందుకు విరుద్ధంగా అంతులేని ధనాశ, అహంకారం, అధికార వ్యామోహంతో ప్రవర్తించేవారు, తమ కోరికలు నెరవేర్చుకునేందుకు ఎంతకైనా తెగిస్తారని ఆయన చెప్పారు. గత పాలకులు కేవలం డబ్బు వ్యామోహంతో పవిత్రమైన తిరుమల క్షేత్రాన్ని అవినీతి, రాజకీయ కార్యకలాపాలకు కేంద్రబిందువుగా మార్చి అపవిత్రం చేశారని, చివరకు స్వామివారి లడ్డూ ప్రసాదాన్ని కల్తీ చెయ్యడానికి కూడా వెనుకాడలేదని ప్రత్తిపాటి పేర్కొన్నారు. చేసిన పాపాలు వారిని ఊరికే వదిలపెట్టవని, జీవితాంతం వాటి తాలూకా ఫలితాలను వారు అనుభవించి తీరాల్సిందేనని ప్రత్తిపాటి స్పష్టంచేశారు. శ్రీ సత్య షిరిడిసాయి మందిర ఆలయ నిర్మాణం, నిర్వహణనే సత్కార్యంతో బీజేపీ నాయకులు పాతూరి నాగభూషణం ప్రజలకు ఆధ్యాత్మిక సేవలను అందిస్తున్నారని ప్రత్తిపాటి కొనియాడారు.

అఖండ భూమి

బుధవారం 04-02-2026

## వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అభివృద్ధికి అంకితభావంతో కృషి చేస్తా పండా నాగన్న దొర



**రంపచోడవరం, ఫిబ్రవరి 03 (అఖండ భూమి న్యూస్):** పోలవరం జిల్లా రంపచోడవరం మండలం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలో కీలక బాధ్యతలు అప్పగించినందుకు కృతజ్ఞతలు తెలుపుతూ మండల ఎస్టీ సెల్ అధ్యక్షుడు, పార్టీ మండల ఉపాధ్యక్షుడు పండా నాగన్న దొర ఒక ప్రకటన విడుదల చేశారు. 2015లో తొలిసారి మండల ఎస్టీ సెల్ అధ్యక్షుడిగా నియామకం పొందిన తనకు, 2026లో రెండవసారి అదే బాధ్యతతో పాటు పార్టీ మండల ఉపాధ్యక్షునిగా అవకాశం కల్పించడంపై ఆయన ఆనందం వ్యక్తం చేశారు. అప్పగించిన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహిస్తూ పార్టీ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తానని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా ఎమ్మెల్సీ అనంత బాబు, రంపచోడవరం నియోజకవర్గ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ నాగులపల్లి ధనలక్ష్మి, మండల అధ్యక్షుడు జల్లేపల్లి రామన్న దొర, నియోజకవర్గ ఎస్టీ సెల్ అధ్యక్షుడు పండా రామకృష్ణ దొరలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అలాగే ఎంపీపీ బంధం శ్రీదేవి, జడ్పిటిసి పండా వెంకటలక్ష్మి, వైస్ ఎంపీపీ బాలకృష్ణతో పాటు మండలంలోని సర్పంచులు, ఎంపీటీసీలు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు. పార్టీ బలోపేతమే లక్ష్యంగా ముందుకుసాగుతానని, ప్రజల కోసం పార్టీ విధానాలను మరింత బలంగా ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు కృషి చేస్తానని పండా నాగన్న దొర ఈ సందర్భంగా తెలిపారు.

## కొయ్యూరు వ్యవసాయ అధికారిగా శివరాం ప్రసాద్ నియామకం



**కొయ్యూరు అల్లూరు జిల్లా ఫిబ్రవరి 03 (అఖండ భూమి న్యూస్):** కొయ్యూరు మండల వ్యవసాయ అధికారిగా శివరాం ప్రసాదు బాధ్యతలు స్వీకరించారు ఇప్పటివరకు జిల్లా కేంద్రమైన పాడేరు వ్యవసాయ శాఖలో ఏఈఓ గా పనిచేస్తున్న రాజకుమారుడు డిప్యూషన్ పై కొయ్యూరు వ్యవసాయ అధికారిగా విధులు నిర్వహించారు. ఉన్నతాధికారులు ఆదేశాల మేరకు రాజకుమార్ తిరిగి తన మాతృ శాఖకు వెళ్ళిపోయారు ఈ నేపథ్యంలో ఇటీవల జరిగిన అంతర్రాష్ట్ర బదిలీల్లో తెలంగాణ రాష్ట్రం నుండి చింతపల్లి ఏ డి ఏ కార్యాలయానికి టెక్నికల్ ఏవో గా వచ్చిన శివరాం ప్రసాద్ ను కొయ్యూరు వ్యవసాయ అధికారిక నియమించారు

## ఉత్తమ ఎంప్లాయ్ అవార్డు గ్రహీత నందికొట్కూరు మున్సిపల్ అసిస్టెంట్ ఇంజనీర్..బి.దినేష్ కుమార్




**నందికొట్కూరు ఫిబ్రవరి 03 (అఖండ భూమి న్యూస్):** నందికొట్కూరు మున్సిపల్ కార్యాలయంలో పనిచేస్తున్న అసిస్టెంట్ ఇంజనీర్ బి.దినేష్ కుమార్ నందికొట్కూరు మున్సిపల్ కమిషనర్ జి.వెంకట రామిరెడ్డి చేతుల మీదుగా ఉత్తమ ఎంప్లాయ్ ప్రశంస పత్రం అవార్డు తీసుకున్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేను ప్రజలకు చేసే సేవ ప్రభుత్వం గుర్తించి నాకు ఈ అవార్డు ఇవ్వడం జరిగిందని,ఈ అవార్డు రావడం నాకు చాలా సంతోషం ఉందని, కావున మన ముఖ్యమంత్రి నారా.చంద్రబాబు నాయుడుకు, టి.డి.పి నాయకులకు,ఉన్నతాధికారులకు కృతజ్ఞతలు తెలిపారు.

## పట్టుబడ్డ నిషేధిత మద్యం ధ్వంసం.



**డోన్ ప్రతినిధి గణేష్, ఫిబ్రవరి 03 (అఖండ భూమి న్యూస్):** ప్రభుత్వ ఆదేశాల మేరకు, అక్రమంగా తయారీ, నిల్వ మరియు రవాణా చేయబడిన నిషేధిత మద్యం నిర్మూలన కార్యక్రమాన్ని డోన్ పట్టణంలో చట్టబద్ధంగా నిర్వహించడం జరిగింది.

కార్యక్రమంలో అసిస్టెంట్ ఎక్సైజ్ సూపరింటెండెంట్ శ్రీ రాముడు,

డోన్ ఎక్సైజ్ సీఐ శ్రీమతి వరలక్ష్మి,

నంద్యాల ఎక్సైజ్ సీఐ శ్రీ లక్ష్మణ్,

ధోనే టౌన్ పోలీస్ స్టేషన్ ఎస్ఐ శ్రీ సోమశేఖర్, సీఐ ఇంటితాజ్ గారు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

డోన్ టౌన్ పోలీస్ స్టేషన్ కేసులు

32 కేసులు -- 680 లీటర్ల నాటు సారా

11 కేసులు -- 180 క్వార్టర్ మద్యం బాటిళ్లు (సుమారు 90 లీటర్లు)

డోన్ ఎక్సైజ్ స్టేషన్ కేసులు --

×ఐ కేసులు : 08 కేసులు -- 95 లీటర్ల మద్యం

ఐూా కేసులు : 44 కేసులు -- 66.25 లీటర్ల ×మీా (ఇండియన్ మేడ్ లిక్కర్) అలాగే 8 వాహనాలకు వేలం వేయగా 7 వాహనాలు వేలంపాటలో అమ్ముడుపోయాయి.

అధికారుల హెచ్చరిక నిషేధిత మద్యం వల్ల ప్రజారోగ్యం, శాంతిభద్రతలకు ముప్పు ఏర్పడుతున్నందున, అక్రమ మద్యం తయారీ, రవాణా మరియు విక్రయాలపై కఠిన చర్యలు కొనసాగుతాయని అధికారులు హెచ్చరించారు. ప్రజలు అక్రమ మద్యం కార్యకలాపాలపై సమాచారం అందించాలని కోరారు.

## ప్రత్తిపాడు సిఐ బిఎస్ అప్పారావుకు వైసీపీ ఇంచార్జి ముద్రగడ గిరిబాబు ఫిర్యాదు

తిరుమల లడ్డుపై అసత్య ప్రసారం చేస్తున్న నాయకులపై చర్యలు తీసికోవాలని గిరిబాబు డిమాండ్



**ప్రత్తిపాడు,ఫిబ్రవరి 03 (అఖండ భూమి న్యూస్):** కలియుగ దైవం ?తిరుమల తిరుపతి దేవస్థానం శ్రీ వెంకటేశ్వర స్వామి వారి పవిత్ర లడ్డూ ప్రసాదంపై కొందరు కావాలని చేస్తున్న తప్పుడు ప్రచారాలను అరికట్టాలని కోరుతూ ప్రత్తిపాడు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ముద్రగడ గిరిబాబు మంగళవారం ప్రత్తిపాడు సిఐ బిఎస్ అప్పారావుకు ఫిర్యాదు చేశారు.ఈ సందర్భంగా ముద్రగడ గిరిబాబు మాట్లాడుతూ ?కోట్లాది మంది భక్తుల మనోభావాలతో ఆడుకుంటూ,సామాజిక సామరస్యాన్ని దెబ్బతీసేలా అసత్య ఆరోపణలు చేస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.పట్టణ కేంద్రాలలో నెయ్యి కల్తీ అంశంపై సిట్ చార్ట్ షీట్ కు విరుద్ధంగా వైయస్ జగన్మోహన్ రెడ్డి,వై వి సుబ్బారెడ్డి,భూమన కరుణాకర్ రెడ్డి ఫోటోలతో తప్పుడుగా పోస్టర్లు ఏర్పాటు చేసి ప్రజల్లో శాంతిభద్రతలకు భంగం కలిగే విధంగా వాటిని సామాజిక మాధ్యమాల్లో ప్రచారం చేస్తున్న తెలుగుదేశం పార్టీ నాయకులు,కార్యకర్తలపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ఏలేశ్వరం పట్టణ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రెసిడెంట్ శిడగం వెంకటేశ్వరరావు,ప్రత్తిపాడు మాజీ ఏఎంసీ చైర్మన్ గొల్లపల్లి కాశీ విశ్వనాథ్,ప్రత్తిపాడు మండల వైసీపీ అధ్యక్షులు రామిశెట్టి నాని,ఏలేశ్వరం రూరల్ వైసీపీ అధ్యక్షులు గొల్లపల్లి సురేష్, అల్లం ఆదినారాయణ,అధిక సంఖ్యలో వైసీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# కొండవీడు ఉత్సవాల నిర్వహణపై జాతీయస్థాయిలో చర్చ జరగాలి : ప్రత్తిపాటి

5న పట్టణంలో నిర్వహించే ఉత్సవాల కర్టెన్ రైజర్ ప్రత్యేక 2.కె రన్ భారీస్థాయిలో విజయవంతం కావాలి.

ఆర్డీవో, ఇతర అధికారులతో కొండవీడు ఉత్సవాల నిర్వహణ, ఏర్పాట్లపై సమీక్ష నిర్వహించిన మాజీమంత్రి.





**చిలకలూరిపేట ఫిబ్రవరి 03 (అఖండ భూమి న్యూస్);** 7, 8 తేదీల్లో భారీ ఎత్తున నిర్వహించనున్న కొండవీడు ఉత్సవాల నిర్వహణపై జాతీయస్థాయిలో చర్చ జరగాలని, ప్రజలు.. ముఖ్యంగా పర్యాటకులు తమ జీవితానికి సరిపడా సరికొత్త అనుభూతులతో ఉత్సవాలను ఆస్వాదించాలని, అందుకు తగిన ఏర్పాట్లలో ఎక్కడా చిన్నలోపం తలెత్తడానికి వీల్లేదని మాజీమంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు స్పష్టం చేశారు. మంగళవారం ఆయన తన నివాసంలో స్థానిక ఆర్డీవో ఇతర అధికారులు, వివిధ శాఖల ప్రధానాధికారులతో కొండవీడు ఉత్సవాల ఏర్పాట్లపై సమీక్ష నిర్వహించారు. ఉత్సవాలకు వచ్చేవారు కొండవీడు మార్గంలో కాలుమోపింది మొదలు.. తిరిగి వెళ్లేవరకు తమ మనసు నిండా ప్రభుత్వం నిర్వహించే వివిధ రకాల కార్యక్రమాల ఆనందాన్నే నింపుకోవాలని, అందుకు తగినట్టుగా అన్నిశాఖల యంత్రాంగం సమన్వయంతో ఏర్పాట్లు చేయాలని ప్రత్తిపాటి ఆదేశించారు. ఉత్సవాలకు అతిథులుగా వచ్చే మంత్రులు, ఎమ్మెల్యేలు, ఇతర ప్రధాన నాయకుల పర్యటన, కార్యక్రమాల్లో ఎక్కడా ఎలాంటి సమస్యలు లేకుండా చూడాలని ప్రత్తిపాటి సూచించారు. ఆర్టీసి అధికారులు పర్యాటకుల్ని కొండపైకి తరలించి, కిందకు తీసుకురావడంలో ప్రణాళికాబద్ధంగా నిబద్ధతతో పనిచేయాలన్నారు. పర్యాటకులకు అవసరమైన తాగునీరు, ఆహారం, ఇతరత్రా ఏర్పాట్లలో యంత్రాంగం మనసుపెట్టి పనిచేయాలని ప్రత్తిపాటి సూచించారు. ఈ సందర్భంగా ఆయన అధికారులు, కూటమినాయకులతో కలిసి కొండవీడు ఫెస్ట్ -2026 గోడ పత్రికలు, ప్రచార పత్రాలను ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఆర్డీవో మధులత, ఎమ్మార్వోలు విజయ శ్రీ, మహమ్మద్ హుస్సేన్, మున్సిపల్ కమిషనర్ పతి శ్రీహరిబాబు, పర్యాటకశాఖ అధికారి నాయుడమ్మ, ఆర్టీసీ ఆర్ఎం అజిత్ కుమారి, నాయకులు నాగండ్ల రాంబాబు, కొత్తూరి ప్రదీప్, తుబాటి శ్రీహరి, వినాయక ట్రస్టు సభ్యులు మణి, తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు కొత్త పట్టాదారు పాసు పాసు పుస్తకాలు పంపిణీ...





**డోన్ ప్రతినిధి గణేష్, ఫిబ్రవరి 03 (అఖండభూమి న్యూస్ ):** చంద్రబాబు నాయుడు గారికి కృతజ్ఞతలు తెలియజేసిన రైతులు,ప్యాపిలీ మండలం వెంగళంపల్లె గ్రామంలో మీ భూమి-- మీ హక్కు కార్యక్రమం లో ఎమ్మెల్యే కోట్ల సూర్య ప్రకాశ్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆర్డీవో, ప్యాపిలి ఎమ్మార్వో, రాము, శ్రీనివాసులు ప్రభాకర్ రెడ్డి,జైశీలమ్మా, వెంకటప్ప, వెంగళం పల్లె టిడిపి నాయకులు కార్యకర్తలు మరియు రైతులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సూర్య ప్రకాష్ రెడ్డి మరియు వై. నాగేశ్వరరావు యాదవ్ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం రైతులకు కొత్త పట్టాదారు పాసుపుస్తకాలు పంపిణీ కార్యక్రమం చేపట్టడం జరిగింది . అందులో భాగంగా ప్యాపిలి మండలంలోని వెంగళం పల్లె గ్రామంలో రి సర్వే ద్వారా పూర్తయిన రైతులకు డోన్ ఎమ్మెల్యే కోట్ల సూర్య ప్రకాష్ రెడ్డి గారి ఆధ్వర్యంలో కొత్త పట్టాదారు పాసుపుస్తకాలు పంపిణీ కార్యక్రమం చేపట్టడంజరిగింది. పట్టాదారు పాసు పుస్తకాలు భూమి యాజమాన్యపు హక్కు పత్రాలు, గ్రామంలో ఎవరెవరికి ఎంతెంత భూమి ఉంది. ఏ సర్వే నంబర్లో ఉంది. ఆ వ్యక్తి ఎలా ఉంటాడు అనే వివరాలతో పట్టాదారుల ఫోటోలు అతికించి 1-బి రిజిస్టర్ను తయారు చేసి దానిని బట్టి తహసీల్దారు పట్టాదారు పాసు పుస్తకాలు జారిచేసారు. ఈ 1-బి రిజిస్టర్ ను పూర్వం 10 (1) ఖాతాల రిజిస్టర్ అనేవారు. గ్రామంలోని ప్రభుత్వభూమిని మినహాయించి మొత్తం ప్రైవేటు భూమి ఈ పుస్తంలోకి లెక్కలోకి వస్తుంది. వ్యవసాయానికి ఉపయోగించే మొత్తం ప్రైవేటు భూమికి పట్టాదారు పాసు పుస్తకాలు తహసీల్దార్ జారిచేయడం జరిగింది. గత ప్రభుత్వంలో వైయస్ జగన్మోహన్ రెడ్డి ఫోటోలు ఉన్న పాస్ పుస్తకాలు రద్దు చేసి, తెలుగుదేశం ప్రభుత్వం దాని స్థానంలో కొత్త రాజముద్రతో చట్టబద్ధ గుర్తింపు ఉన్న పాస్ పుస్తకాలు పంపిణీ చేయడం జరిగింది. పరదర్శకంగా రెవెన్యూ రికార్డులు పరిశీలించి భూమి యజమాన్యం పై స్పష్టత కల్పించడం జరిగింది. తహసిల్దార్ ఆధార్ మరియు భూమి వివరాలు పరిశీలించి అక్కడికక్కడే సవరణలు చేయడం జరుగుతుంది. చనిపోయిన రైతుల స్థానంలో వారి వారసులకు పాస్ పుస్తకాలు అందించడం జరుగుతుందని సందర్భంగా తెలియజేశారు. అలాగే మండలానికి చెరువుల ద్వారా నీటిని అందించినందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారికి, ఎమ్మెల్యే కోట్ల సూర్య ప్రకాశ్ రెడ్డి గారికి మండలం రైతులు ఆనందం తో కృతజ్ఞతలు తెలియజేశారు. అనంతరం ప్యాపిలి ప్రాథమిక సహకార సంఘం ద్వారా రైతుల అభివృద్ధి కొరకు 52 లక్షల లోన్ చెక్కులను డీసీఎంఎస్ చైర్మన్ వై.నాగేశ్వరరావు యాదవ్ రైతులకు పంపిణీ చేయడం జరిగింది.

## నూతన తహసీల్దార్ ను మర్యాద పూర్వకంగా కలిసిన వైసిపి నాయకులు.



**కొయ్యూరు అల్లూరి జిల్లా ఫిబ్రవరి 03 (అఖండ భూమి న్యూస్):** అల్లూరి జిల్లా కొయ్యూరు మండలం నూతన తహసీల్దార్ గా నియమితులైన పి. మురళీబాబు ను మండల వైసిపి పార్టీ అధ్యక్షుడు బిడిజాన అప్పారావు,ఉపాధ్యక్షులు నర్సి కృష్ణా, రాష్ట్ర ఎస్టీ సెల్ సెక్రటరీ గోవర్ధన్ గిరి, సర్పంచ్ ల ఫోరం అధ్యక్షులు రెగటి ముసిలినాయుడు తదితరులు ఆయనను మర్యాద పూర్వకంగా కలిసి అభినందనలు తెలియజేశారు.ఈ సందర్భంగా తహసీల్దార్ ను దుశాలువ కప్పి సత్కరించి పుష్ప గుచ్ఛం అందించి స్వాగతించారు. అనంతరం మండలంలో ఉన్న పలు నీటి, భూ సమస్యలు,పంచాయితీ పరిధిలో ఉన్న సమస్యలపై దృష్టి సారించి పరిష్కరించాలని కోరారు. వైసిపి నాయకులు తెలిపిన సమస్యలపై సానుకూలంగా నూతన తహసీల్దార్ స్పందించినట్టు వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో పెట్ల గాంధీ, ఉల్లి రాంమూర్తి, సూరబోయిన సత్యారావు తదితరులు పాల్గొన్నారు.

## లోక్ సభ స్పీకర్ ఓం ప్రకాష్ బిర్లాను మర్యాద పూర్వకంగా కలిసిన టీ.డీ.పీ ఎం.పీలు...!!

లోక్ సభ స్పీకర్ అనుభవం,ఆలోచనలు మాకు ప్రేరణ... నంద్యాల ఎం.పీ.డాక్టర్.బైరెడ్డి.శబరి...



**నందికొట్కూరు ఫిబ్రవరి 03 (అఖండ భూమి న్యూస్):** న్యూ ఢిల్లీలోని భారత పార్లమెంట్ భవనం లోని లోక్ సభ స్పీకర్ ఛాంబర్ లో మంగళవారం లోక్ సభ స్పీకర్ ఓం ప్రకాష్ బిర్లాను నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు,లోక్ సభ టీ.డీ.పీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ డాక్టర్ బైరెడ్డి.శబరి, సహచర టి.డి.పి ఎం.పీలతో మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది.ఈ సందర్భంగా నంద్యాల ఎం.పీ డాక్టర్ బైరెడ్డి.శబరి మాట్లాడుతూ ప్రజాస్వామ్య విలువలు,పార్లమెంటరీ సంప్రదాయాలు,ప్రజాప్రతినిధుల పాత్రపై లోక్ సభ స్పీకర్ ఓం ప్రకాష్ బిర్లా తో సార్థకమైన చర్చ జరిగిందనీ,భారత దేశానికి మార్గదర్శకంగా నిలుస్తున్న స్పీకర్ ఓం ప్రకాష్ బిర్లా అనుభవం,ఆలోచనలు మాకు మరింత ప్రేరణనిచ్చాయని నంద్యాల ఎం.పీ డాక్టర్ బైరెడ్డి.శబరి చెప్పారు.ఈ కార్యక్రమంలో టి.డి.పి ఎం.పీలు తదితరులు పాల్గొన్నారు.

## రాతి దూలం విజేత యస్. కొత్తూరు వృషభాలు





**క్రిష్ణగిరి ఫిబ్రవరి 03 (అఖండ భూమి న్యూస్):** మండల పరిధిలోని చిట్యాల గ్రామంలో నిర్వహించిన పాలపళ్ళ రాతిదూలం పోటీలో నంద్యాల జిల్లా పాణ్యం మండలం ఎస్. కొత్తూరు గ్రామానికి చెందిన బీరం సుబ్రహ్మణ్యేశ్వర రెడ్డి వృషభాలు ప్రథమ స్థానంలో నిలిచాయి. శ్రీ తాత లాలు స్వామి ఉరుసును పురస్కరించుకొని మంగళవారం పాలపళ్ళ రాతిదూలం పోటీలను ఉత్సవ కమిటీ సభ్యులు గ్రామ ప్రజలు నిర్వహించారు. ఈ పోటీలో ప్రథమ విజేత అయిన ఎస్. కొత్తూరు వృషభాలు 50వేల రూపాయలు సొంతం చేసుకోగా రెండవ బహుమతి కర్నూలు జిల్లా వెంకటగిరి గ్రామానికి చెందిన బి ఎల్ కే బుల్స్ శశాంక్ శ్రేయ ల వృషభాలు 30 వేల రూపాయలు దక్కించుకున్నాయి. మూడవ బహుమతి నంద్యాల జిల్లా బేతంచర్ల గ్రామానికి చెందిన మేకల భానుజీ వృషభాలు 20వేలు, 4వ బహుమతి కర్నూలు జిల్లా సి.బెళగల్ మండలం యనగండ్ల గ్రామానికి చెందిన విజయ భాస్కర్ బ్రదర్స్ వృషభాలు 15వేలు మరియు ఏడవ బహుమతి 6000, 5వ బహుమతి కంచుపాడు గ్రామానికి చెందిన ఆంజనేయ రెడ్డి తుగ్గలి మండలం మారెళ్ళ గ్రామానికి చెందిన రామలింగడు వృషభాలు సంయుక్తంగా 10వేలు, 6వ బహుమతి నంద్యాల జిల్లా పెద్ద కొట్టాల గ్రామానికి చెందిన బోరెడ్డి జనార్దన్ రెడ్డి వృషభాలు 8వేల రూపాయలు దక్కించుకున్నాయి. విజేతలకు శ్రీ తాత లాలు స్వామి ఉత్సవ కమిటీ సభ్యులు గ్రామ ప్రజలు శాలువలు కప్పి బహుమతులు అందజేశారు.

## అనాధలకు అన్నదానం అభినందనీయం



**యర్రగొండపాలెం ఫిబ్రవరి 03 (అఖండ భూమి న్యూస్):** అనంతపురం అడిషనల్ ఎస్పీ (రిటైర్డ్ )వారు తన తండ్రిగారైన మొగల్ ఖాసీం బేగ్ గారి 26వ వర్ధంతి సందర్భంగా మంగళవారం యర్రగొండపాలెంలోని సాన్ జో అనాధ ఆశ్రమంలో ఆశ్రయం పొందుతున్న మానసిక అనాథ వృద్ధులకు షఫీ వుర్ రహమాన్ అన్నదానం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మాది యర్రగొండపాలెం స్వస్థలమని, ఉద్యోగరీత్యా జైల్స్ డిపార్ట్మెంట్లో పనిచేస్తూ అనంతపురం జిల్లా జైలు సూపరింటెండెంట్ గా పనిచేసి పదవి విరమణ పొంది కర్నూలులో నివాసం ఉంటూ మా నాన్న 26 వర్ధంతి సందర్భంగా మా స్వస్థలమైన యర్రగొండపాలెం లోని మానసిక అనాథ వృద్ధులకు భోజనాలు ఏర్పాటు చేయుట మాకు చాలా ఆనందంగా ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో షఫీ ధర్మపత్ని హసీనా, మరియు మిత్రులు విట్టా కోటేశ్వర్లు , అన్నం రాజు మురళీకృష్ణ, షేక్ అతహర్ భాష, దేవయ్య , కందగట్ల వెంకటనారాయణ ,జ్యోతి ప్రసాద్ రావు తదితరులు పాల్గొన్నారు.

## రోడ్ కం రైలు వంతెన మీద నిన్న రాత్రి జరిగిన రోడ్ ప్రమాదం చాలా దారుణం ...

ముగ్గురు దుర్మరణం అందులో ఇద్దరు 20 సంవత్సరాల యువకులు..మిగిలిన ఒక వ్యక్తి హాస్పటలో చికిత్స ...




**రాజమహేంద్రవరం; ఫిబ్రవరి 03 (అఖండ భూమి న్యూస్):** బ్రిడ్జి మీద రోడ్ అధ్వాన్న స్థితిలో, లైట్లు కూడా సరిగా పనిచేయక జరిగిన ప్రమాదం... మృతుల కుటుంబాలకు తన ప్రగాఢ సంతాపం తెలిపిన రాజమండ్రి మాజీ ఎంపీ మార్గాని భరత్ రామ్ .. గత రాత్రి రాజమండ్రి కొవ్వూరు మధ్య గల రోడ్ కం రైలు వంతెన మీద జరిగిన రోడ్ ప్రమాదం పైన వై యస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ జాతీయ అధికార ప్రతినిధి రాజమండ్రి మాజీ ఎంపీ మార్గాని భరత్ భరత్ రామ్ గారు దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు... చనిపోయిన బాధితుల కుటుంబాలకు తన ప్రగాఢ సంతాపం వ్యక్తం చేశారు... కొన్ని ఏళ్ల నుంచి ఒకప్పటి తూర్పు పశ్చిమ జిల్లాలను కలిపే పేరు ప్రఖ్యాతలు గాంచిన ఈ వంతెన తూర్పు గోదావరి జిల్లాల ప్రజలతో నిత్యం ఎప్పుడూ రద్దీగా ఉండే మార్గం, గత జగన్ ప్రభుత్వంలో ఈ వంతెన మరమత్తులు చేయడానికి రైల్వే శాఖ వారు రహదారుల శాఖ వారితో మాట్లాడి పనులు ప్రారంభించడం జరిగింది. కానీ కూటమి ప్రభుత్వం వచ్చి రెండు సంవత్సరాలు కావస్తున్నా గుంతలు పడిన రోడ్ ను కానీ, భద్రతపరంగా బారికేడ్లను ఏర్పాటు చేసిన దాఖలాలు లేవు. ఆ పనులను గాలికి వదిలేసి ఈ రోజున ప్రమాదాలకు కారణం ఈ కూటమి ప్రభుత్వ తీరు అని భరత్ మండిపడ్డారు... అప్పట్లో భారీ వాహనాలను ఈ బ్రిడ్జి మీద అనుమతి లేకుండా బారికేడ్లను ఏర్పాటు చేసాము ఎందుకని అంటే ఎన్నో ఏళ్ల క్రితం నిర్మితమైన ఈ రహదారి భారీ వాహనాల నిత్యం రద్దీతో ఉంటే ఆ బరువుని తట్టుకునే అవకాశం తక్కువ ఉంటుంది అలాగే భారీ ప్రమాదాలకు దారి తీయవొచ్చునే ముందు చూపుతో చేపట్టిన చర్య అని దానిని కూడా గాలికి వదిలేసి ప్రజల ప్రాణాలు అంటే విలువ లేకుండా ప్రవర్తిస్తున్న ఈ కూటమి ప్రజా ప్రతినిధులు అని భరత్ అన్నారు.. రహదారి గోతులతో, సరి అయిన విద్యుత్ దీపాలు లేకుండా నిత్యం రద్దీగా ఉండే ప్రాముఖ్యమైన రహదారిని అలా వదిలెయ్యడం ప్రజల ప్రాణాలతో చెలగాటం అడటమే!! ఇప్పటికైనా కూటమి ప్రభుత్వం కనులు తెరిచి తక్షణమే రహదారి మరమ్మత్తు పనులను యుద్ధ ప్రాతిపదికన పూర్తిచేయాలని భరత్ డిమాండ్ చేశారు...

## తిరుమల లడ్డు వ్యవహారంలో సీబీఐ సిట్ తీర్పు విషయంలో కూటమికి చుక్కెదురు...

అయినా మారని పచ్చ బ్యాచ్ తీరు....



**రాజమహేంద్రవరం; ఫిబ్రవరి 03 (అఖండ భూమి న్యూస్):** రాజమండ్రి సిటీ పరిధి లోనీ పోలీస్ స్టేషన్ లలో ఫిర్యాదులు చేసిన వై యస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ శ్రేణులు.. హిందువుల మనోభావాలు దెబ్బతినేలా వ్యవహరించకండి...వై యస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ జాతీయ అధికార ప్రతినిధి రాజమండ్రి మాజీ ఎంపీ మార్గాని భరత్ రామ్ గారి ఆదేశాలు మేరకు పార్టీ నాయకులు శ్రేణులు సిటీ లోని పోలీస్ స్టేషన్లలో ఫిర్యాదు చేసిన పార్టీ శ్రేణులు...కూటమి ప్రభుత్వానికి చెంప పెట్టులా సీబీఐ సిట్ తీర్పు వచ్చినా వీళ్ల తీరు మారడం లేదు. పదే పదే కల్తీ అంటూ ఫ్లెక్సీలు, సోషల్ మీడియాలో పోస్టులు ఇంకా హిందువుల మనోభావాలు దెబ్బతినేలా ప్రవర్తిస్తున్నారు.. పచ్చ గూండాల వీరంగం సృష్టించిన మాజీ మంత్రులు అంబటి రాంబాబు, జోగి రమేష్ ఇళ్లపైన దాడులు, అరెస్టులు అమానుషమని ఇటువంటి చర్యలు పాల్పడకుండా పోలీస్ శాఖ చేయాలని, వాళ్ళకు శిక్ష పడేలా తగు చర్యలు తీసుకోవాలని ఈ వైఖరిని ఆపాలని వీళ్ల ఆగడాలు కట్టడి చేయాలని సిటీ పరిధిలో ఉన్న పోలీస్ స్టేషన్ లలో ఇవాళ ఫిర్యాదు చేయడం జరిగింది.. ఇకనైనా రాజకీయాలలోకి దేవుళ్ళను లాగొద్దని, డైవర్షన్ పాలిటిక్స్ మానేలా దేవుడు వాళ్ళకు మంచి బుద్ధినివ్వాలని కోరిన పార్టీ నాయకులు.. ఈ కార్యక్రమంలో సిటీ పార్టీ శ్రేణులు కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు

# మా అధినేత గురించి మాట్లాడే అర్హత నీకు లేదు

అసెంబ్లీకి వెళ్లి వైపాల నియోజకవర్గ ప్రజల సమస్యల గురించి మాట్లాడు దమ్ముంటే

పదే పదే తప్పుడు ప్రచారం ప్రజలను తప్పుదో పట్టిస్తే సహించం

అందుకే మీ పార్టీకి ప్రజలు కనీసం ప్రతిపక్ష హోదా కూడా కల్పించలేదు

జనసేన పార్టీ ఉమ్మడి ప్రకాశం జిల్లా ప్రధాన కార్యదర్శి సయ్యద్ సాదిక్

**మార్కాపురం జిల్లా ఫిబ్రవరి 03 (అఖండ భూమి న్యూస్):** మార్కాపురం జిల్లా కేంద్రంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మైనార్టీస్ ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టర్ మరియు జనసేన పార్టీ ఉమ్మడి ప్రకాశం జిల్లా ప్రధాన కార్యదర్శి సయ్యద్ సాదిక్ తన కార్యాలయం నందు మీడియా సమావేశం నిర్వహించారు.జనసేన పార్టీని ఆంధ్రప్రదేశ్ గౌరవ ఉప ముఖ్యమంత్రి వర్యులు కొణిదెల పవన్ కళ్యాణ్ ని మరియు జనసేన నాయకులు పై విమర్శించిన యర్రగొండపాలెం వైసిపి ఎమ్మెల్యే తాడిపర్తి చంద్రశేఖర్ పై తీవ్రంగా మండిపడ్డారు.ఈ సందర్భంగా



సాదిక్ మాట్లాడుతూ వైసిపి ఎమ్మెల్యే చంద్రశేఖర్ పనిపాట లేకుండా మీడియా ముందు కాలయాపన చేస్తున్నారని తీవ్రంగా విమర్శించారు. ఎమ్మెల్యేగా మీరు మీ నియోజకవర్గ ప్రజల సమస్యల గురించి ఏనాడైనా అసెంబ్లీలో మాట్లాడారా అని ప్రశ్నించారు. ప్రజా సమస్యలను మాట్లాడకుండా కేవలం జగన్మోహన్ రెడ్డి భజన మాత్రమే చేస్తూ తప్పుడు విధానాలను ఎంచుకొని ప్రవర్తిస్తున్నారని వ్యాఖ్యానించారు. జనసేన పార్టీ మీద పవన్ కళ్యాణ్ మీద అధికార పార్టీ మీద విమర్శలు చేస్తే ఊరుకునేది లేదని హెచ్చరించారు. గతంలో కూడా మీరు జనసేన పార్టీ మీద గౌరవ ఉప ముఖ్యమంత్రి వర్యులు పవన్ కళ్యాణ్ పై మాట్లాడడం జరిగిందని అప్పుడు కూడా స్పష్టంగా పద్ధతి కాదని చెప్పడం జరిగిందన్నారు. మీ ఇష్టం వచ్చినట్లు మాట్లాడడం మీకే కాదు మాకు కూడా వస్తుంది ఆ విధంగా మేము మాట్లాడితే ఈ ప్రాంతంలో తిరగలేరని గుర్తుంచుకోవాలన్నారు. పదే పదే తప్పుడు ప్రచారం ప్రజలను తప్పుదో పట్టిస్తే సహించేది లేదన్నారు.మా అధినేత రాష్ట్ర కార్యవర్గ సమావేశంలో రాష్ట్ర అభివృద్ధి కోసం మహిళల అభివృద్ధి కోసం ఏమి చెప్పారో అది మాకు తెలుస్తుంది. అది తెలుసుకోకుండా మీ ఇష్టం వచ్చినట్లు మాట్లాడడం సరైన విధానం కాదన్నారు.గత ప్రభుత్వంలో ఎంపీలు ఎమ్మెల్యేలు మహిళలను ఏ విధంగా ఇబ్బందులకు గురి చేశారు అందరికీ తెలుసు అన్నారు. అందుకే ప్రజలు కనీసం ప్రతిపక్ష హోదా కూడా కల్పించలేదని విమర్శించారు. జనసేన పార్టీ అదొక పార్టీయా అన్న మీకు ప్రభుత్వం ఏర్పడడానికి జనసేన పార్టీ ముఖ్య భూమిక పోషించిన విషయం మీకు తెలియదా అన్నారు. రాజకీయంగా మాట్లాడండి పాలనపరంగా ఏమన్నా లోపాలు ఉంటే చూపండి అంతేకానీ ఇష్టం వచ్చినట్లు మాట్లాడటం మానుకోండి అని హితవు పలికారు. వైయస్సార్ పార్టీ ఒక పార్టీ ఏనా మీ ప్రభుత్వం వస్తుందని కలలగంటున్నారా అంటూ తీవ్రంగా ధ్వజమెత్తారు ఇప్పటికైనా పద్ధతి మార్చుకొని పార్టీలను విమర్శించడం మానుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు బి కొండల్ ప్రజాపతి, డి కాశిం, దుమ్మని చందు, షేక్ హుస్సేన్ పాల్గొన్నారు.

# శ్రీ విజయదుర్గ ఆలయానికి శ్రీవాణి ట్రస్ట్ నిధులు మంజూరు

ఎమ్మెల్యే సత్య ప్రభకు, పర్వత సురేష్ కు కృతజ్ఞతలు తెలిపిన ఆలయ కమిటీ

**శంఖవరం ఫిబ్రవరి 03 (అఖండ భూమి న్యూస్):** మండల కేంద్రం శంఖవరంలోని కృష్ణాలయం వీధిలో శ్రీ విజయదుర్గ అమ్మవారి నూతన ఆలయ నిర్మాణానికి తిరుమల తిరుపతి దేవస్థానంలోని శ్రీ వాణి ట్రస్ట్ ద్వారా నిధులు మంజూరు కావడానికి కృషిచేసిన ప్రత్తిపాడు ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభను, టిడిపి సీనియర్ నేత పర్వత సురేష్ ను ఆలయ కమిటీ ధర్మకర్త కారుకొండ శ్రీను, సభ్యులు ఘనంగా సత్కరించి, కృతజ్ఞతలు తెలిపారు. స్థానిక కృష్ణాలయం వీధికి చెందిన కారుకొండ శ్రీను అనే భక్తుడు తన గృహంలో నెలకొల్పిన విజయ దుర్గ అమ్మవారి పీఠంలో గడిచిన 20 ఏళ్లుగా విశేష పూజలు చేపడుతున్నారు. ఎంతో మహిమగల విజయదుర్గ అమ్మవారి నూతన ఆలయం నిర్మాణం కోసం స్థలం కేటాయించమని, స్థానిక అమ్మవారి భక్తులు ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభను కోరారు. అమ్మవారి భక్తుల కోరిక మేరకు ఎమ్మెల్యే



సత్యప్రభ స్పందించి స్థానిక టిడిపి సీనియర్ నేత పర్వత సురేష్ ను వివరాలు అడిగి తెలుసుకుని, అమ్మవారి ఆలయానికి ఆరు సెంట్లు భూమి కేటాయించారు. గతేడాది అక్టోబర్ 15న కారుకొండ శ్రీను ఆధ్వర్యంలో ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ చేతుల మీదుగా నూతన ఆలయ నిర్మాణానికి శంకుస్థాపన చేసారు. తదనంతరం స్థానిక టిడిపి నేత పర్వత సురేష్ పనితీరు, ఎమ్మెల్యే సత్యప్రభ కృషితో అమ్మవారి నూతన ఆలయ నిర్మాణానికి నిధులు కోసం తిరుమల తిరుపతి దేవస్థానం అధికారులకు ఆలయ కమిటీ దరఖాస్తు చేశారు. అమ్మవారి ఆలయ నిర్మాణం గ్రామస్తుల సమిష్టి సంకల్పం, జగన్మాత ఆశీస్సులు కలిసి రావడంతో ఆలయ నిర్మాణానికి తిరుమల తిరుపతి దేవస్థానం శ్రీవాణి ట్రస్టు ద్వారా సుమారు 15 లక్షల రూపాయల నిధులను మంజూరు చేశారు. దీనితో అమ్మవారి ఆలయ నిర్మాణానికి ఎంతో కృషి చేసిన ఎమ్మెల్యే సత్యప్రభను మంగళవారం పర్వత సురేష్ ఆధ్వర్యంలో శంఖవరం గ్రామానికి చెందిన భక్తులు ఎమ్మెల్యేను కలిసి కృతజ్ఞతలు చెప్పడంతో పాటు, సాలువాతో ఘనంగా సత్కరించి, తమ అభిమానాన్ని చాటుకున్నారు. కార్యక్రమంలో శంఖవరం గ్రామానికి చెందిన యాదవులు, అమ్మవారి భక్తులు పాల్గొన్నారు.

# రంప గ్రామంలో మహాశివరాత్రి ఉత్సవాలకు శుభారంభం ఆహ్వాన పత్రిక ఆవిష్కరణ





చారిత్రక ఆలయానికి ప్రత్యేక ప్రాధాన్యం

**రంపచోడవరం,ఫిబ్రవరి 03;(అఖండ భూమి న్యూస్)**పోలవరం జిల్లా కేంద్రం రంపచోడవరం రూరల్ మండల పరిధిలోని రంప గ్రామంలో 12వ శతాబ్దంలో చోళుల కాలంలో నిర్మితమైన శ్రీ భ్రమరాంబికా సమేత మల్లికార్జున స్వామి ఆలయం ఉంది. శైవ సంప్రదాయానికి ప్రతీకగా నిలిచిన ఈ ఆలయం ప్రతి ఏటా మహాశివరాత్రి సందర్భంగా భక్తులతో కళకళలాడుతుంది.

### మహాశివరాత్రి ఉత్సవాల ఏర్పాట్లు

రాబోయే మహాశివరాత్రి ఉత్సవాలను ఘనంగా నిర్వహించేందుకు ఆలయ అర్చకుల ఆధ్వర్యంలో రంపశివరాత్రి ఉత్సవ కమిటీ ప్రత్యేక ఏర్పాట్లు చేపట్టింది. భక్తులకు మరింత సౌకర్యవంతమైన దర్శనం కల్పించేందుకు ముందస్తు ప్రణాళికలు రూపొందించారు.



ఆహ్వాన పత్రిక ఆవిష్కరణ

ఉత్సవాల నిర్వహణలో భాగంగా మహాశివరాత్రి ఆహ్వాన పత్రికను కమిటీ సభ్యులు ప్రముఖులకు అందజేశారు. రాష్ట్ర ఎస్టీ కమిషన్ చైర్మన్ సోళ్ళబొజ్జి రెడ్డి, శాసన సభ్యులు మిరియాల శిరీష, మాజీ శాసన సభ్యులు శీతంశెట్టివేంకటేశ్వరరావు, ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి జాయింట్ కలెక్టర్ బచ్చు స్మరణ రాజ్ (ఐఏఎస్)లకు ఆహ్వాన పత్రికను అందజేశారు.

### పోలీసు అధికారులకు ఆహ్వానం

భద్రతా ఏర్పాట్ల దృష్ట్యా స్థానిక పోలీసు ఉన్నతాధికారులు డీఎస్పీ శ్రీసాయి ప్రశాంత్, సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీసన్యాసినాయుడు, సబ్ ఇన్స్పెక్టర్ వెంకట్రావులకు కూడా ఉత్సవాల ఆహ్వాన పత్రికను కమిటీ సభ్యులు అందించారు.



భక్తుల పాల్గొనాలని పిలుపు

మహాశివరాత్రి సందర్భంగా నిర్వహించనున్న ప్రత్యేక పూజలు, అభిషేకాలు, ఆధ్యాత్మిక కార్యక్రమాల్లో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఉత్సవాలను విజయవంతం చేయాలని కమిటీ విజ్ఞప్తి చేసింది.

### నిర్వాహకుల సందేశం

ఈ కార్యక్రమానికి రంపచోడవరం హిందూ ధర్మ ప్రచార భక్త మండలి కో--ఆర్డినేటర్ నల్లమిల్లి వెంకటరామారెడ్డి ముఖ్య సమన్వయకర్తగా వ్యవహరిస్తూ, ఉత్సవాల నిర్వహణకు పూర్తి సహకారం అందిస్తున్నట్లు తెలిపారు.

# నోరు అదుపులో పెట్టుకోకపోతే వైసీపీకి రాజకీయ సమాధి తప్పదు

కూటమి ప్రభుత్వంపై కుట్రల్ని జనసైనికులు తిప్పికొట్టాలి

అభివృద్ధిని చూసి ఓర్వలేకనే వైసీపీ విష కక్కుతోంది

జనసేన పార్టీ సెంట్రల్ ఆంధ్ర కో-కన్వీనర్ పెంటేల బాలాజి

**చిలకలూరిపేట ఫిబ్రవరి 03 (అఖండ భూమి న్యూస్):** వైసీపీ, దాని అనుబంధ మీడియా చేస్తున్న కూటమి ప్రభుత్వంపై చేస్తున్న విష ప్రచారాన్ని తిప్పి కొట్టాల్సిన అవసరం ఉందని జనసేన పార్టీ సెంట్రల్ ఆంధ్ర కో-కన్వీనర్ పెంటేల బాలాజి అన్నారు. మంగళవారం ఆయన కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో బాలాజి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వంపై ప్రణాళికాబద్ధంగా విష ప్రచారం చేస్తున్నాయని బాలాజి ఆరోపించారు. కూటమి ప్రభుత్వం ప్రజల కోసం చేస్తున్న మంచి పనులను పక్కనపెట్టి, ఉద్దేశపూర్వకంగా తప్పుడు వార్తలను ప్రచారం చేస్తూ ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని ఆయన మండిపడ్డారు. ఈ ప్రచారాన్ని జనసైనికులు సమర్థవంతంగా తిప్పికొట్టాలన్నారు.

### నోరు అదుపులో పెట్టుకోకపోతే రాజకీయ సమాధి..

వైసీపీ నేతలు చట్టాలను గౌరవించడం లేదని, ప్రతి విషయంలోనూ తప్పులు చేస్తూ మళ్లీ ఎదురుదాడికి దిగడం వారి నైజమని బాలాజి విమర్శించారు. వైసీపీ నేతలు అసభ్య పదజాలంతో,



నోటికి వచ్చినట్లు మాట్లాడుతూ రాజకీయ విలువలని దిగజారుస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.నిబంధనలను అతిక్రమిస్తూనే, బాధ్యతాయుతమైన పదవుల్లో ఉన్న వారిపై అనుచిత వ్యాఖ్యలు చేయడం సరికాదని హితవు పలికారు. అంబటి రాంబాబు, జోగి రమేష్ వంటి వైసీపీ నేతలు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, మంత్రి లోకేష్‌లపై అత్యంత నీచమైన రీతిలో అనుచిత వ్యాఖ్యలు చేస్తున్నారని బాలాజి ఆగ్రహం వ్యక్తం చేశారు. వీరి భాషా సంస్కృతి సమాజం తలదించుకునేలా ఉందని విమర్శించారు.చట్టాన్ని గౌరవించకుండా, ఇష్టానుసారంగా మాట్లాడుతూ ప్రజల్లో అలజడి సృష్టిస్తున్నారని పేర్కొన్నారు. అంబటి రాంబాబు గతంలో మంత్రిగా పనిచేసినా కనీస గౌరవం లేకుండా మాట్లాడుతున్నారని, జోగి రమేష్ అనుసరిస్తున్న తీరు అరాచకత్వానికి నిదర్శనమని మండిపడ్డారు.అధికారం కోల్పోయిన విద్వేషంతో, కేవలం తమ రాజకీయ ఉనికిని కాపాడుకోవడానికే ఇలాంటి విష ప్రచారాలకు ఒడిగడుతున్నారని బాలాజి దుయ్యబట్టారు. వైసీపీ నేతలు చేస్తున్న తప్పులను కప్పిపుచ్చుకోవడానికి ఇలాంటి వివాదాలను సృష్టిస్తున్నారని ఆయన ఆరోపించారు. ప్రజలు భారీ మెజారిటీతో కూటమి ప్రభుత్వాన్ని గెలిపించారని, అభివృద్ధి పనులకు ఆటంకం కలిగించేలా వైసీపీ చేస్తున్న కుట్రలను ప్రజలు గమనిస్తున్నారని ఆయన పేర్కొన్నారు. సంక్షేమం, అభివృద్ధిని సమన్వయం చేస్తూ ప్రభుత్వం ముందుకు వెళుతుంటే, ఓర్వలేకనే ఇలాంటి ఆరోపణలు చేస్తున్నారని విమర్శించారు. ఇప్పటికైనా వైసీపీ నేతలు నోరు అదుపులో పెట్టుకోకపోతే ప్రజలే వారిని రాజకీయంగా సమాధి చేస్తారని హెచ్చరించారు.



# చేనేతవస్త్ర తయారీలో చెరుకుపల్లికి ప్రత్యేక గుర్తింపు

**( రేపల్లె నియోజకవర్గ ఇన్చార్జ్: సిహెచ్ రాంబాబు. ఫిబ్రవరి 03 (అఖండ భూమి న్యూస్):** బాపట్ల జిల్లా చెరుకుపల్లి గ్రామానికి చెందిన సాంప్రదాయ వస్త్రం అయిన చెరుకుపల్లి షర్టింగ్ (అరుంబాక చెక్ అంగడి షర్టింగ్) కు భౌగోళిక సూచిక (జీఐ) గుర్తింపు నమోదు సాధించేందుకు అవసరమైన సమాచారం సేకరణ కోసం బుధవారం ఉదయం విస్తృత స్థాయిలో క్షేత్రస్థాయి అధ్యయనం (ఫీల్డ్ స్టడీ) నిర్వహించబడి.ఫీల్డ్ స్టడీని రిసాల్యూట్ ఐపీ సర్వీసెస్ ( ఎల్ ఎల్ పి ), హైదరాబాద్ కు చెందిన కన్సల్టెంట్ శ్రీ పి. శాంతి సాగర్ రావు అధ్యక్షత వహించగా జీఐ నిపుణులు శ్రీ సుభజిత్ సాహా , సీఈఓ -- రిసాల్యూట్ ఐపీ సర్వీసెస్ ( ఎల్ ఎల్ పి ) వారి మార్గదర్శకత్వంలో కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూసాంప్రదాయ చెరుకుపల్లి షర్టింగ్‌కు సంబంధించిన చరిత్ర, సంప్రదాయ నెయ్యడం విధానాలు, ప్రత్యేక లక్షణాలు, తయారీ ప్రక్రియలు, అలాగే సామాజిక--ఆర్థిక ప్రాధాన్యత వంటి అంశాలను సమగ్రంగా లిఖితపూర్వకంగా డాక్యుమెంటేషన్ చేయడమే ఈ కార్యక్రమం యొక్క ప్రధాన లక్ష్యమని ఆయన అన్నారు. ఈ జీఐ నమోదు ప్రక్రియ ద్వారా చెరుకుపల్లి షర్టింగ్‌కు ప్రత్యేక గుర్తింపు కల్పించడం, చట్టబద్ధమైన రక్షణ పొందడం, అలాగే స్థానిక నేసే వారికి స్థిరమైన జీవనోపాధి అవకాశాలు కల్పించడమే ముఖ్య ఉద్దేశ్యమని వారు పేర్కొన్నారు.ఈకార్యక్రమంలో జిల్లా చేనేత మరియు జౌళి శాఖ అధికారులు, వెంకట్రావు, ఏడిఓ మరియుసహాయ సంచాలకులు రఘునంద , హ్యాండ్లూమ్స్ ఉ టెక్స్టైల్స్ ,బాపట్ల కార్యాలయ ప్రతినిధులు, వేవర్స్ సంఘం సభ్యులు పాల్గొని తమ సంప్రదాయ నెయ్యడం కళకు సంబంధించిన చారిత్రక ఆధారాలు, సాంకేతిక వివరాలు మరియు తరతరాలుగా కొనసాగుతున్న సంప్రదాయ జ్ఞానాన్ని కార్యక్రమం ద్వారా వివరించారు. ఫీల్డ్ స్టడీ ద్వారా సేకరించిన సమాచారాన్ని సంబంధిత శాఖలు మరియు నేసే వారి సంఘంతో పూర్తిగా ధృవీకరించిన అనంతరం, చెరుకుపల్లి షర్టింగ్‌కు సంబంధించిన భౌగోళిక సూచిక (జీఐ) నమోదు దరఖాస్తును త్వరలో ఆన్‌లైన్ ద్వారా అధికారికంగా దాఖలు చేయనున్నట్లు అధికారులు తెలిపారు. సాంప్రదాయ చేనేత వారసత్వ పరిరక్షణకు, స్వదేశీ కళలకు మేధోసంపత్తి హక్కుల రక్షణకు, అలాగే నెయ్యేవారి సముదాయాలకు మెరుగైన ఆర్థిక భవిష్యత్తు కల్పించేందుకు దోహదపడుతుందని వారు తెలిపారు. కార్యక్రమంలో మాజీ ఆప్కో డైరెక్టర్, అరుంబాక చేనేత సహకార సంఘం అధ్యక్షులు దివి రాంబాబు, సొసైటీ సభ్యులు నేత కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

# బోయలపల్లి, గురుజేపల్లి గ్రామాలలో పొలం పిలుస్తుంది

**యర్రగొండపాలెం ఫిబ్రవరి 03 (అఖండ భూమి న్యూస్):** పొలం పిలుస్తుంది కార్యక్రమంలో భాగంగా వ్యవసాయ శాఖ మరియు అనుబంధ శాఖల అధికారులు మండలంలో బోయలపల్లి మరియు గురిజేపల్లో గ్రామాలలో గ్రామసభలు నిర్వహించారు. ముందుగా మండల వ్యవసాయ అధికారి కే నీరజ మాట్లాడుతూ, గ్రామంలో పంట సాగు చేస్తున్న ప్రతి రైతు తప్పనిసరిగా పంట నమోదు చేయించుకోవాలని సూచించారు.





ప్రభుత్వం వారు వ్యవసాయ సహాయకులతో సంబంధం లేకుండా రైతే తమ పంట నమోదు చేసుకునే అవకాశం కల్పించారు. దీనికి రైతులు స్మార్ట్ ఫోన్ లోని ప్లే స్టోర్ నుండి ఏపిఏఐఎం ఎస్ 2.శీ అనే యాప్ ను డౌన్లోడ్ చేసుకుని వారి పంట నమోదు చేసుకోవచ్చు.కౌలు రైతులు సంబంధిత రెవెన్యూ శాఖ ద్వారా కౌలు రైతు గుర్తింపు కార్డులు పొంది ఈ పంట నమోదు చేయించుకోవచ్చు.కంపెనీల ద్వారా మొక్కజొన్న మరియు పొగాకు పండించే రైతులు తప్పనిసరిగా కంపెనీల నుండి ఒప్పంద పత్రాలు తీసుకోవాలని సూచించారు. రైతులు ఎవరు కూడా నల్ల బర్లీ పొగాకు సాగు చేయవద్దని సూచించారు. ఎవరైనా నల్ల బర్లీ పొగాకు సాగు చేసినా లేదా ప్రోత్సహించినా వారి మీద చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. రైతులందరూ ఏపీ ఎఫ్ ఆర్ పోర్టల్ నందు తప్పనిసరిగా రిజిస్ట్రేషన్ చేపించుకోవాలి లేదంటే ప్రభుత్వం నుండి అందుతున్న పథకాలు కోల్పోయే అవకాశం ఉంది కావున భూమి ఉన్న ప్రతి రైతు మీ గ్రామంలోని వ్యవసాయ సహాయకులను సంప్రదించి రిజిస్ట్రేషన్ చేపించుకోవాల్సిందిగా సూచించారు. అనంతరం రైతులతో కలిసి సాగు చేసిన పంటలను క్షేత్ర స్థాయిలో పరిశీలన చేసారు. మండలంలో రైతులు పొగాకు సాగును తగ్గించుకోవాలని సూచించారు.ప్రత్యామ్నాయం గా మొక్క జొన్న మరియు మినుము పంట సాగు చేసుకోవాలని అన్నారు. పొలం గట్ల మీద మరియు పొలంలో కలుపు మొక్కలు లేకుండా చూసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఆయా గ్రామ వ్యవసాయ సహాయకులు మరియు రైతులు పాల్గొన్నారు.

# అక్రమ సారా తరలిస్తున్న వ్యక్తి అరెస్ట్



15 లీటర్ల సారా, మోటర్ సైకిల్ స్వాధీనం

**గోకవరం ఫిబ్రవరి 03 (అఖండ భూమి న్యూస్):** అక్రమంగా సారా తరలిస్తున్నారన్న సమాచారంతో గోకవరం ఠాణా సెంటర్, ఫారెస్ట్ చెక్ పోస్ట్ వద్ద తనిఖీలు చేసి రామ్మన్నపాలెం గ్రామానికి చెందిన అండిబోయిన రవికుమార్, గా/శీ దత్తాత్రేయుడు అనువానిని అదుపులోనికి తీసుకుని, అతని వద్ద నుండి 15 లీటర్ల సారా, మోటర్ సైకిల్ స్వాధీనం చేసుకున్నట్లు గోకవరం ఎస్సై వి. ఎన్.వి.పవన్ కుమార్ మంగళవారం తెలిపారు. దీనిపై కేసు నమోదు చేసి, రవికుమార్ ను రిమాండ్ నిమిత్తం రాజమహేంద్రవరం 1వ అడిషనల్ జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ వారి వద్ద హాజరుపరిచినట్లు ఆయన తెలిపారు.

# రంప ఎర్రంపాలెంలో ముమ్మరంగా ప్రకృతి వ్యవసాయ భూమి నమోదు

సకాలంలో సేంద్రియ ఎరువుల వినియోగంపై రైతులకు అవగాహన

**గోకవరం, ఫిబ్రవరి 03 (అఖండ భూమి న్యూస్):** రంప ఎర్రంపాలెం యూనిట్ పరిధిలో ప్రకృతి వ్యవసాయ సిబ్బంది మంగళవారం విస్తృత పర్యటన చేపట్టారు. ఈ సందర్భంగా రైతుల పొలాల వద్దకు వెళ్లి, వారి భూములను ప్రకృతి వ్యవసాయ సాగు కింద నమోదు చేసే కార్యక్రమాన్ని



నిర్వహించారు. ఈ సందర్భంగా సిబ్బంది రైతులకు పలు సూచనలు చేశారు. ప్రధానంగా పంటలకు సకాలంలో అందవలసిన పోషకాల గురించి వివరించారు. రసాయన ఎరువులపై ఆధారపడకుండా, స్థానికంగా దొరికే వనరులతో తయారు చేసుకున్న సేంద్రియ ఎరువులను సరైన పద్ధతిలో, సరైన సమయంలో ఎలా అందించాలో రైతులకు అవగాహన కల్పించారు. భూమి సారాన్ని కాపాడుకుంటూ, తక్కువ ఖర్చుతో అధిక దిగుబడి సాధించేందుకు ప్రకృతి వ్యవసాయమే మార్గమని వారు తెలిపారు. యాప్ ద్వారా రైతుల భూమి వివరాలు, పంటల వివరాలను నమోదు ప్రక్రియను పూర్తి చేశారు. ఈ కార్యక్రమంలో ప్రకృతి వ్యవసాయ ఇల్లపు సోమేశ్వరి, జాజుల సూరి కుమారి, ఆకుల దొరబాబు, కర్ణం మాధవి, కొండేపూడి సుష్మ మరియు స్థానిక రైతులు పాల్గొన్నారు

# 6న పాలుట్ల విచ్చేస్తున్న గొట్టిపాటి రవికుమార్ సభ స్థలం పరిశీలన



**యర్రగొండపాలెం ఫిబ్రవరి 03 (అఖండ భూమి న్యూస్):** మంగళవారం రోజు యర్రగొండపాలెం నియోజక వర్గ టిడిపి ఇంచార్జి గూడూరి ఎరిక్షన్ బాబు ఆదేశాల మేరకు మార్కెట్ యార్డ్ చైర్మన్ చేకూరి సుబ్బారావు , టిడిపి మండల అద్యక్షుడు చిట్యాల. వెంగళ్ రెడ్డి ఆధ్వర్యంలో పాలుట్ల గ్రామానికి 6 వ తేదీన విచ్చేసి విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ పర్యటన కోసం ఏర్పాటు చేసే సభ స్థలానికి పరిశీలించటం జరిగింది.ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు పాల్గొన్నారు.

# తూపాటి బాబ్జి పలకరించిన మురళిరాజు

**ప్రత్తిపాడు ఫిబ్రవరి 03 (అఖండ భూమి న్యూస్):** ప్రతిపాడు మండలం ధర్మవరం గ్రామానికి చెందిన తూపాటి బాబ్జి ఇటీవల కాలంలో కాకినాడ లక్ష్మి హాస్పటల్లో ఆపరేషన్ చేయించుకున్నారు ఈ విషయం తెలిసిన వెంటనే మురళిరాజు హాస్పిటల్ కి వెళ్లి పలకరించి ఆరోగ్య వివరాలు అడిగి తెలుసుకుని ధైర్యం చెప్పి మెరుగైన వైద్యం కోసం డాక్టర్స్ ను సంప్రదించిన ప్రత్తిపాడు



నియోజకవర్గ వైయస్సార్ సిపి నాయకులు నరసాపురం పార్లమెంటు పరిశీలకులు ఎంఎంఆర్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ శ్రీ ముదునూరి మురళీకృష్ణం రాజు ఈ కార్యక్రమంలో లక్ష్మీ హాస్పిటల్ మేనేజ్మెంట్ పార్ట్నర్ వెంకటనగరం రాంబాబు దోమలంక బాబ్జి సాయి ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు

# ఫిబ్రవరి 12న దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయండి





**-యర్రగొండపాలెం :** ఫిబ్రవరి 12న దేశ వ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలని ఏఐటియుసి నియోజకవర్గ అధ్యక్ష కార్యదర్శులు బాణాల రామయ్య, మన్నె సాంబశివరావు తెలిపారు. మంగళవారం స్థానిక సీపీఐ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. కార్మికులను బానిసలుగా చేసే 4 లేబర్ కోడ్స్ రద్దు చేయాలన్నారు. విశాఖ స్టీల్ ప్లాంట్కు ప్రాంత గనులు కేటాయించాలన్నారు. ప్రభుత్వరంగ సంస్థలు ప్రైవేటీకరణ అపాలన్నారు. కనీన వేతనం 26 వేలు చెల్లించాలన్నారు. ఆశ, అంగన్వాడి, మధ్యాహ్న భోజన పథకం, వివోప, అర్పి తదితర స్కీం వర్కర్లను ప్రభుత్య ఉద్యోగులుగా గుర్తించాలన్నారు. విద్యుత్ సవరణ, విత్తవాల పవరణ జిల్లులను రద్దు చేయాలన్నారు. రైతుల పంటలకు గిట్టుబాటు ధర కల్పించాలన్నారు. గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని పటిష్టంగా అమలు చేయాలన్నారు. పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలన్నారు. కనీస పెన్షన్ రూ.9000 తక్కున లేకుండా చెల్లించాలన్నారు. ఈ సమావేశంలో ఏఐటియుసి నాయకులు ఆవుల యోగయ్య, వై వెంకట శివయ్య తదితరులు పాల్గొన్నారు.

## గ్రామీణ ఉద్యాన పంట రైతులకు అవగాహన రైతు సదస్సు




**కాకినాడ జిల్లా జగ్గంపేట ఎఫి(బ్రవరి 03 (అఖండ భూమి న్యూస్):** జగ్గంపేట మండలం కాట్రావులపల్లి, తిమ్మాపురం గ్రామంలో మన్యం జిల్లా పార్వతీపురం కు చెందిన బిఎస్సి హార్టికల్చర్ చివరి సంవత్సరం చదువుతున్న విద్యార్థులతో ఉద్యాన పరిశోధన కేంద్రం, ఉద్యాన శాఖ ఆధ్వర్యంలో గ్రామీణ ఉద్యాన పంటలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. విద్యార్థులకు అవగాహన కల్పించడం, రైతులకు ఉద్యాన పంట సాగులో మెలకువలు, నూతన సాగు పద్ధతులపై సస్యరక్షణపై అవగాహన కల్పించారు.మెట్ట ప్రాంతంలో ఉద్యాన పంటలపై అవగాహన - ఉద్యాన పంటల సాగు పద్ధతులునీటి నిర్వహణ మరియు సాగునీటి సద్వినియోగపంటల రక్షణ పురుగు నివారణ పైన రైతులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో కాట్రావులపల్లి గ్రామ టిడిపి అధ్యక్షులు ముసిరెడ్డి నాగేశ్వరరావు,పెద్దాపురం పరిశోధనా కేంద్రం సీనియర్ శాస్త్రవేత్త డాక్టర్ పి సునీత, సీనియర్ శాస్త్రవేత్త డాక్టర్ వి శివకుమార్, రిప్రజెంటివ్ డాక్టర్ టి శాంత కుమార్, ఉద్యాన శాఖ అధికారి శైలజ, వి శ్రావణి, ఉద్యాన శాఖ సహాయ సంచాలకులు సిహెచ్ విజయదుర్గ, తేజస్విని, హారిక .మెట్ట ప్రాంత రైతులు, ఉద్యాన పంటల సాగుదారులు, కాట్రావులపల్లి, తిమ్మాపురం రైతులు, కూటమి నాయకులు, పాల్గొన్నారు.

## జగ్గంపేట రావులమ్మ తల్లి తోపుడు బండ్లు, చిన్న వర్తకుల సంక్షేమ సంఘం అధ్యక్షుడిగా చుండ్రు సత్తిబాబు

ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలియజేసిన తెలుగుదేశం పార్టీ నేతలు



**కాకినాడ జిల్లా జగ్గంపేట ఫిబ్రవరి 03 (అఖండ భూమి న్యూస్):** జగ్గంపేట శ్రీ రావులమ్మ తల్లి తోపుడుబండ్ల చిన్న వర్తకుల సంక్షేమ సంఘం అధ్యక్షుడిగా చుండ్రు సత్తిబాబును ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా సత్తిబాబును తెలుగుదేశం పార్టీ రాష్ట్ర టిడిపి కార్యదర్శి ఎస్ వి ఎస్ అప్పలరాజు, మండల టిడిపి అధ్యక్షులు జీనుమణి బాబు, టౌన్ టిడిపి అధ్యక్షులు పాండ్రంగి రాంబాబు, నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షులు దేవరపల్లి మూర్తి తదితరులు పూలమాలతో ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా జీను మణిబాబు మాట్లాడుతూ జగ్గంపేట తోపుడుబండ్ల చినవర్తకుల సంక్షేమ సంఘం 150 మంది సభ్యులతో తోపుడు బండ్ల పైన, సైకిళ్లపైన చిన్న చిన్న వ్యాపారాలు చేసుకుంటూ జీవనం సాగిస్తూ ఎన్నో సేవా కార్యక్రమాలు చేస్తూ అందరికీ ఆదర్శంగా నిలుస్తున్నారని అన్నారు.ఈకార్యక్రమంలో రాష్ట్ర డైరెక్టర్ గెద్దాడ సత్యవేణి పీలా మహేష్, నాండ్ల చిరంజీవి, నే దూరి గణేష్, సాంబత్తుల చంద్రశేఖర్, కింగం రామకృష్ణ, మారిశెట్టి గంగ, కొండ్రోతు శ్రీను, కోడూరి రమేష్, పలివెల ఏసు రాజు, ముక్క పాలు బాబు, వాకారెడ్డి, ముద్దాడ రాజు, అధిక సంఖ్యలో టిడిపి కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీ తాతాలాలు స్వామి ఉరుసు మహోత్సవం



**క్రిష్ణగిరి ఫిబ్రవరి 03 (అఖండ భూమి న్యూస్):** మండల పరిధిలోని చిట్యాల గ్రామంలో వెలసిన శ్రీ తాతాలాలు స్వామి ఉరుసు మహోత్సవాలు మంగళవారం ఘనంగా ముగిసాయి. శ్రీ తాతాలాలు స్వామి ఉరుసు మహోత్సవాల సందర్భంగా స్వామి వారి దర్గాలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని పూజలు నిర్వహించి మొక్కులు తీర్చుకున్నారు. స్వామివారి ఉరుసును పురస్కరించుకొని గ్రామంలో క్రికెట్, కబడ్డీ,పాలపళ్ళ వృషభాల రాతిదూలం పోటీలను ఉత్సవ కమిటీ సభ్యులు గ్రామ ప్రజలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు. గ్రామంలో స్వామి వారి ఉరుసు ఉత్సవాల సందర్భంగా బంధుమిత్రుల సందడితో పండుగ వాతావరణం నెలకొంది. ఉరుసులో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా సీఐ యుగంధర్, ఎస్సై జి. కృష్ణమూర్తి లు తమ సిబ్బందితో పటిష్ట బందోబస్తు నిర్వహించారు. స్వామివారి ఉరుసులో పాల్గొన్న భక్తులకు గ్రామానికి చెందిన కీర్తిశేషులు గుల్లెద్దు కృష్ణయ్య సతీమణి రమణమ్మ నాలుగు రోజులపాటు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. శ్రీ తాత లాలు స్వామి ఉరుసు మహోత్సవాలు దిగ్విజయంగా నిర్వహించిన వ్యక్తులకు ఉత్సవ కమిటీ సభ్యులు, గ్రామ ప్రజలు శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు.

## అడవికి నిప్పు- సమస్త జీవ రాసులకు ముప్పు




**యర్రగొండపాలెం ఫిబ్రవరి 03 (అఖండ భూమి న్యూస్):** యర్రగొండపాలెం అటవీ రేంజ కళా జాతర ద్వారా ప్రజలకి లిఅటవీ సంరక్షణ --అడవికి నిప్పు- సమస్త జీవ రాసులకు ముప్పు- అటవీ సంరక్షణలో ప్రజల భాగస్వామ్యం-అవగాహనా కార్యక్రమంలిఅడవులు భూమికి ఊపిరి.. మానవ జీవనానికి అవసరమైన గాలి, నీరు, వర్షాలు, జీవ వైవిధ్యం అన్నీ అడవులపై ఆధారపడి ఉన్నాయి. కానీ నేడు అడవులు ఎదుర్కొంటున్న అతిపెద్ద ప్రమాదాల్లో అడవికి నిప్పు (ఖీశీతీవర్ ఖీఱతీవ) ఒకటి. ఇది ప్రకృతి సమతుల్యతను తీవ్రంగా దెబ్బతీస్తోంది... అటవీ సంరక్షణ పై అటవీ ఉన్నత అధికారులు నిప్పు పెట్టకుండా అటవీ సమీప గ్రామాలలో భాగంగా అవగాహనా కల్పించే దిశగా మంగళవారం రోజు పుల్లల చెరువు సెక్షన్ పరిధిలోని గార పెంట చెంచు గూడెం నందు మంజు భార్గవి కళాజాతర వారిచే మ్యాజిక్ షో ద్వారా ప్రజలకు అడవులు నశిస్తే నీటి కొరత, వన్యప్రాణులు మన సహజ సంపద అడవికి నిప్పు పెట్టడం నేరం అక్రమ వేట వల్ల భవిష్యత్ నాశనం వంటి వాటిపై అవగాహనా కార్యక్రమం నిర్వహించడమైంది... కార్యక్రమంలో .శివ శంకర్, ఱ౦ఎా పుల్లలచెరువు సెక్షన్ వారు మరియు బీట్ అధికారులు ఖ. కళ్యాణి, నాగేశ్వరరావ్ ఇతర అటవీ సిబ్బంది పాల్గొన్నారు.

## పెద్దపులి సంచారంపై ప్రజలు ఆందోళన చెందనక్కర్లేదు: మంత్రి కందుల దుర్గేష్.



**రాజమహేంద్రవరం; ఫిబ్రవరి 03 (అఖండ భూమి న్యూస్):** రాజానగరం సమీపంలో సంచరిస్తున్న పెద్దపులిని పట్టుకునేందుకు అటవీ శాఖ ముమ్మరంగా గాలింపు ప్రయత్నాలు చేస్తోందని వెల్లడి బోనులు, ట్రాప్ కెమెరాలు, డ్రోన్లతో అటవీశాఖ అప్రమత్తంగా ఉందని, ప్రజలు, రైతులు జాగ్రత్తగా ఉండాలని మంత్రి దుర్గేష్ సూచన ప్రభుత్వ యంత్రాంగం నిరంతరం పరిస్థితిని పర్యవేక్షిస్తోందని, ప్రజల రక్షణే తమ ప్రాధాన్యత అని మంత్రి దుర్గేష్ వెల్లడి అమరావతి తూర్పుగోదావరి జిల్లా రాజానగరం సమీపంలో పెద్ద పులి సంచారంపై ఆందోళన అక్కర్లేదని, పులిని బంధించేందుకు అటవీ శాఖ అధికారులు క్షేత్రస్థాయిలో ట్రాప్, డ్రోన్ కెమెరాలు, బోనులు ఏర్పాటు చేసినట్లు మంత్రి కందుల దుర్గేష్ ప్రజలకు సూచించారు. మంగళవారం కేబినెట్ అనంతరం మంత్రి దుర్గేష్ ఈ విషయమై జిల్లా అటవీ శాఖ అధికారితో ఫోన్ లో మాట్లాడారు. పులి సంచారానికి సంబంధించిన తాజా సమాచారాన్ని అడిగి తెలుసుకుని పరిస్థితిని పర్యవేక్షించారు. గత కొన్ని రోజులుగా తొర్రేడు, సీతానగరం సమీపంలో పులి సంచరిస్తుందని, దాని ఆనవాళ్లు గుర్తించామని, త్వరలోనే పట్టుకుంటామని అధికారి చెప్పారన్నారు. గతంలో ఇదే ప్రాంతంలో ఒకసారి పులి సంచారం చేసిందని మంత్రి దుర్గేష్ గుర్తుచేశారు. తగిన జాగ్రత్తలు తీసుకొని త్వరితగతిన చర్యలు చేపట్టాలని సూచించారు. ప్రజలను అప్రమత్తం చేసేందుకు తక్షణమే హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. వెంటనే సంబంధిత ఏర్పాట్లు చేయాలని తెలిపారు. అటవీ శాఖ పులిని పట్టుకునేందుకు ముమ్మర ప్రయత్నాలు చేస్తున్నారని ఈ సందర్భంగా పెద్దపులి పట్టుబడేంత వరకు ప్రజలు జాగ్రత్తగా ఉండాలని, ఒంటరిగా వ్యవసాయ క్షేత్రాలకు వెళ్లొద్దని, రాత్రి సమయాల్లో పశువుల పాక చుట్టూ ఎక్కువ కాంతినిచ్చే దీపాలు ఏర్పాటు చేసుకోవాలని మంత్రి దుర్గేష్ సూచించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ యంత్రాంగం నిరంతరం పరిస్థితిని పర్యవేక్షిస్తోందని, ప్రజల రక్షణే తమ ప్రాధాన్యత అని మంత్రి దుర్గేష్ తెలిపారు. త్వరితగతిన పులిని పట్టుకునేందుకు ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకున్నట్లు మంత్రి దుర్గేష్ ప్రజలకు భరోసానిచ్చారు.

## పర్మిషన్ గోరంత నిర్మాణాలు కొండంత.

నిబంధనలు విరుద్ధంగా నిర్మాణాలు

అధికారులు అండదండలతోనే అక్రమాలు నిర్మాణం:



**ఫిబ్రవరి 03 (అఖండ భూమి న్యూస్):** గోకవరం అఖండ భూమి న్యూస్ ఫిబ్రవరి 4 నిబంధనలకు విరుద్ధంగా కాలవపై బ్రిడ్జ్ స్థానిక తాసిల్దార్. ఇరిగేషన్ జేఈ సత్యనారాయణలా జాయింట్ ఇన్స్పెక్షన్ నిర్వహించారు. ఇరిగేషన్ సర్వే నెం : 162/4 లో ఇరిగేషన్ కాలవ కబ్జా కి గుర్తైందని జనవరి 26 న నిర్ధరణ చేశారు. నేటికీ ఇరిగేషన్ డిఈ వివరణ కోరగా రిపోర్ట్ అందలేదని డిఈ తెలిపారు. స్థానిక తాసిల్దారుని వివరణ కోరగా ఇరిగేషన్ డిపార్ట్మెంట్ వారు రిపోర్టు కావాలని దరఖాస్తు చేయలేదని అన్నారు. స్మశానవాటికులు కబ్జా గురవుతున్నాయి గోకవరం ఇటీవల కాలంలో రియల్ ఎస్టేట్ బాగా పుంజుకుంది ప్రధాన రహదారులు అనుకున్న భూములు సుమారు 5 కోట్ల దాకా పలుకుతుంది ఇదే అదునుగా పలు కబ్జాదారులు ప్రభుత్వ భూములు పై కన్ను పడ్డాయి ఆర్ అండ్ బి ఇరిగేషన్ భూములు ఆక్రమించి కబ్జా గుర్తైందని గ్రామస్తులు ఆరోపించారు. ఇరిగేషన్ ల్యాండ్ కాలువపై బ్రిడ్జి నిర్మిస్తున్న కళ్యాణ్ మండపానికి మండల సర్వే సర్వే చేశారు ల్యాండ్ కబ్జా గుర్తైందని.అర్జీ దారుడి భూమి సర్వే నెంబరు 165 లో కళ్యాణ మండపం ల్యాండ్ లో కలిసిందని అన్నారు. ఇరిగేషన్ భూమి కబ్జాకు గుర్తైందని దీనిపై ఎన్ని ఫిర్యాదులు వచ్చినా అధికారులు నిర్లక్ష వహిస్తున్నారని సమస్య పెద్దదైతే ఇంచార్జ్ జేఈ ని పంపిస్తున్నారు తప్ప సమస్త పరిష్కారం చూపించడం లేదని అధికారులు మామ మామ అంటూ తప్పించుకుంటున్నారని దీంతో అధికారులు అండదండలతోనే కబ్జాలు జరుగుతున్నాయని గ్రామస్తులు ఆరోపించారు. కబ్జాలపై అధికారులు చర్యలు చేపట్టాలి స్మశానవాటికలను సైతం వదిలిపెట్టండంలేదు జనసేన నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు.పెదవి విరుస్తున్నారు. ఈ కబ్జాల కారణంగా కాలువలు పొంగి, గ్రామం ముంపుకు గురైతే దానికి అధికారులే బాధ్యత వహించాల్సి ఉంటుందన్నారు. గోకవరం మండలంలో జరిగే భూకబ్జాలు, చెరువులు, కాలువలు కబ్జాలపై ఇప్పటికే సంబంధిత అధికారులకు ఫిర్యాదు చేసామని చెబుతున్నారు జనసైనికులు వెల్లడిస్తున్నారు.

**ఆక్రమణల వల్ల జరిగే ముప్పుకు అధికారులదే బాధ్యత**

గోకవరం గ్రామ శివారు కాలవ పై అక్రమంగా వంతెన నిర్మిస్తున్నారని ప్రజలు మాకు తెలియజేయడం జరిగింది. వెంటనే వంతెన నిర్మాణాన్ని గోకవరం గ్రామం జనసేన పార్టీ పరిశీలించడం జరిగింది. ఈ వంతెన నిర్మాణం వల్ల వర్షాకాలంలో వరద నీరు పొంగి, గోకవరం గ్రామం ముంపుకు గురయ్యే ప్రమాదం ఉంది. వంతెన నిర్మాణానికి అధికారులు అనుమతులు ఇచ్చారు కాబట్టి ఏదైనా ప్రమాదం జరిగితే అధికారులే బాధ్యత వహించాల్సి ఉంటుంది. ఈ సమస్యపై అధికారులు చర్యలు తీసుకోకుంటే జిల్లా కలెక్టర్ మరియు మా నాయకుడు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ దృష్టికి ఈ సమస్యను తీసుకువెళ్తాం. గతంలో కాకినాడ జిల్లా పర్యటనలో ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ స్వయంగా గోకవరంలో కాలువలు కబ్జా జరుగుతున్నాయని అన్నారు. అధికారులు స్పందించకపోతే ఈ ఆక్రమణలపై పవన్ దృష్టికి తీసుకెళ్తాం.గ్రామంలో చెరువులు, కాలువలు, బండి దారులు కబ్జాలకు గురవుతున్నాయి. అధికారులకు తెలిసే జరుగుతున్నా వారు మౌనం పాటిస్తున్నారు. గ్రామ శివారులో నిర్మిస్తున్న వంతెన సమీపంలో స్మశాన వాటికను సైతం కబ్జాదారులు వదలకుండా కలిపేసుకున్నారు. ఆ స్మశాన వాటికలో ఎన్నో దహన కార్యక్రమాలకు గతంలో మేము హాజరయ్యాం. ఈ ఆక్రమణ అడ్డుకోకపోతే న్యాయ పరంగా ముందుకెళతాం. గాజంగం రామలింగేశ్వరరావు అడ్వకేట్, అన్నారు. ఎన్నిసార్లు ఫిర్యాదు చేసినా అధికారులకు పట్టడం లేదు. కాలువలపై నిర్మిస్తున్న అక్రమ వంతెనలపై అధికారులకు ఎన్నిసార్లు ఫిర్యాదులు చేసినా పట్టించుకోవడం లేదు. ఆ నిర్మాణాలకు అనుమతులు ఉన్నాయని, ఆ అనుమతులు మేము ఇవ్వలేదని, గతంలో ఇక్కడ పనిచేసిన అధికారులు ఇచ్చిన అనుమతులతో నిర్మాణాలు జరుగుతున్నాయని పొంతన లేని సమాధానాలు చెబుతున్నారు. తక్షణమే గోకవరంలో జరుగుతున్న ఆక్రమణలు,భూ కబ్జాల పై అధికారులు చర్యలు తీసుకోవాలి. లేనిచో ఉన్నతాధికారులకు గాని, సంబంధిత మంత్రులకు గాని ఈ సమస్యను తెలియజేస్తాంని జనసేన టౌన్ కన్వీనర్ పదిలం మురళీకృష్ణ అన్నారు.నిబంధనలకు విరుద్ధంగా కాలవపై బ్రిడ్జ్ స్థానిక తాసిల్దార్. ఇరిగేషన్ జేఈ సత్యనారాయణలా జాయింట్ ఇన్స్పెక్షన్ నిర్వహించారు.

**ఇరిగేషన్ సర్వే నెం :** 162/4 లో ఇరిగేషన్ కాలవ కబ్జా కి గుర్తైందని జనవరి 26 న నిర్ధరణ చేశారు. నేటికీ ఇరిగేషన్ డిఈ వివరణ కోరగా రిపోర్ట్ అందలేదని డిఈ తెలిపారు. స్థానిక తాసిల్దారుని వివరణ కోరగా ఇరిగేషన్ డిపార్ట్మెంట్ వారు రిపోర్టు కావాలని దరఖాస్తు చేయలేదని అన్నారు. స్మశానవాటికులు కబ్జా గురవుతున్నాయి గోకవరం ఇటీవల కాలంలో రియల్ ఎస్టేట్ బాగా పుంజుకుంది ప్రధాన రహదారులు అనుకున్న భూములు సుమారు 5 కోట్ల దాకా పలుకుతుంది ఇదే అదునుగా పలు కబ్జాదారులు ప్రభుత్వ భూములు పై కన్ను పడ్డాయి ఆర్ అండ్ బి ఇరిగేషన్ భూములు ఆక్రమించి కబ్జా గుర్తైందని గ్రామస్తులు ఆరోపించారు. ఇరిగేషన్ ల్యాండ్ కాలువపై బ్రిడ్జి నిర్మిస్తున్న కళ్యాణ్ మండపానికి మండల సర్వే సర్వే చేశారు ల్యాండ్ కబ్జా గుర్తైందని.అర్జీ దారుడి భూమి సర్వే నెంబరు 165 లో కళ్యాణ మండపం ల్యాండ్ లో కలిసిందని అన్నారు. ఇరిగేషన్ భూమి కబ్జాకు గుర్తైందని దీనిపై ఎన్ని ఫిర్యాదులు వచ్చినా అధికారులు నిర్లక్ష వహిస్తున్నారని సమస్య పెద్దదైతే ఇంచార్జ్ జేఈ ని పంపిస్తున్నారు తప్ప సమస్త పరిష్కారం చూపించడం లేదని అధికారులు మామ మామ అంటూ తప్పించుకుంటున్నారని దీంతో అధికారులు అండదండలతోనే కబ్జాలు జరుగుతున్నాయని గోకవరం గ్రామస్తులు ఆరోపించారు. కబ్జాలపై అధికారులు చర్యలు చేపట్టాలి స్మశానవాటికలను సైతం వదిలిపెట్టండంలేదు జనసేన నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు.పెదవి విరుస్తున్నారు. ఈ కబ్జాల కారణంగా కాలువలు పొంగి, గ్రామం ముంపుకు గురైతే దానికి అధికారులే బాధ్యత వహించాల్సి ఉంటుందన్నారు. గోకవరం మండలంలో జరిగే భూకబ్జాలు, చెరువులు, కాలువలు కబ్జాలపై ఇప్పటికే సంబంధిత అధికారులకు ఫిర్యాదు చేసామని చెబుతున్నారు జనసైనికులు నవ నాసి విష్ణు అలాగే మండల ప్రెసిడెంట్ పదిలం మురళి వెల్లడిస్తున్నారు.

## రౌతులపూడి మండలంలో పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే సత్యప్రభ





**రౌతులపూడి ఫిబ్రవరి 03 (అఖండ భూమి న్యూస్):** రౌతులపూడి మండలం,ఆర్.వెంటకాపురం, రామకృష్ణాపురం గ్రామంలో రైతులకు పట్టాదారు పాస్ పుస్తకాల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న శాసనసభ్యురాలు వరుపుల సత్య ప్రభ రాజా ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గత వైసీపీ ప్రభుత్వంలో రైతుల యొక్క పట్టాదారు పాస్ పుస్తకాలపై జగన్ బొమ్మ ముద్రించి ఇవ్వడంతో అనేక విమర్శలు వచ్చాయని, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే పట్టాదారు పాస్ పుస్తకాలపై రాజకీయ నాయకుల బొమ్మలు తొలగించి ప్రభుత్వ రాజముద్రతో పట్టాదారు పాస్ పుస్తకాలు అందిస్తామని మా అధినాయకుడు చంద్రబాబు నాయుడు చెప్పారని, అన్నమాట ప్రకారం జగన్ బొమ్మ తొలగించి ప్రభుత్వ రాజముద్రతో రైతులందరికీ పట్టాదారు పాస్ పుస్తకాలు అందిస్తున్నామని అన్నారు రౌతులపూడి మండలం, రౌతులపూడి గ్రామంలో ఉన్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన వార్షికోత్సవ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది.ఈ సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన పిరమిడ్ ఆకారపు విన్యాసాలు, సాంస్కృతిక నృత్యాలు అందరినీ అబ్బురపరిచాయి. అలాగే, బాల బాలికల బంగారు భవిష్యత్తు కోసం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన వివిధ సంక్షేమ, విద్యా కార్యక్రమాలను వివరించుతూ విద్యార్థులు చేసిన ప్రదర్శనలు సభికులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. రహదారులు మరియు భవనముల శాఖ వారి స్టేట్ హైవే అదనపు ప్లాన్ లో భాగంగా మంజూరు కాబడిన 3.50 కోట్ల రూపాయల వ్యయంతో నిర్మించనున్న రౌతులపూడి - శంఖవరం రోడ్డు నిర్మాణంలో భాగంగా రౌతులపూడి గ్రామంలో శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొన్న శాసనసభ్యురాలు వరుపుల సత్యప్రభ రాజా ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్ర ప్రజల సంక్షేమంతో పాటు రాష్ట్ర అభివృద్ధికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని అన్నారు ఈ కార్యక్రమంలో జనసేన నాయకుడు మేడిశెట్టి సూర్య కిరణ్ బాబి రౌతులపూడి టిడిపి పార్టీ అధ్యక్షుడు తామరల సత్యనారాయణ రాష్ట్ర వెలమ కార్పొరేషన్ డైరెక్టర్ పైలా సాంబశివరావు కత్తిపూడి బుచ్చి సీతయ్యమ్మ సత్రం చంద్రమౌళి మాజీ ఎంపీపీ భాస్కర్ బాబు మాజీ సర్పంచ్ పంచాడ బుజ్జి ఎన్డీఏ కూటమి నాయకులు అధికారులు రైతులు అధిక సంఖ్యలో పాల్గొనారు

## ఇర్రిపాకలో శివ కేశవుల క్షేత్రంలో ఫిబ్రవరి 7, 8,9 తేదీలలో నిర్వహించే కళ్యాణాలను విజయవంతం చేయాలని ఇంటింటికి వెళ్లి ఆహ్వాన పత్రాలు అందించిన జగ్గంపేట టిడిపి నేతలు




**కాకినాడ జిల్లా జగ్గంపేట ఫిబ్రవరి 03 (అఖండ భూమి న్యూస్):** స్థానిక జ్యోతుల నెహ్రూ కాలనీలో తెలుగుదేశం పార్టీ నాయకుల ఆధ్వర్యంలో లక్ష్మి గణపతి ఆలయం వద్ద జగ్గంపేట మండలం ఇర్రిపాక ఏలేరు నది తీరాన వేయించేసి ఉన్న శివ కేశవుల క్షేత్రంలో ఈనెల 7, 8, 9 తేదీలలో నిర్వహించి తలపెట్టి కళ్యాణాలను వీక్షించేందుకు భక్తులను ఆహ్వానించేందుకు ఆహ్వాన పత్రాలను గణనాథుడి వద్ద పెట్టి ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం జగ్గంపేట గ్రామంలో ఇంటింటికి వెళ్లి ఆహ్వాన పత్రాలు అందించి కళ్యాణ మహోత్సవాలను కనులారా వీక్షించి స్వామివారి అమ్మవారి కృపాకటాక్షాలు పొందవలసిందిగా కోరుచున్నామని పుర ప్రజలను ఆహ్వానించారు. ఈ సందర్భంగా టిడిపి నేతలు మాట్లాడుతూ ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ ఆధ్వర్యంలో ఫిబ్రవరి 7, 8, 9 తేదీలలో నిర్వహించే శ్రీనివాస కళ్యాణం, సత్యనారాయణ స్వామి వారి కళ్యాణం శివపార్వతుల కళ్యాణం లకు భక్తులను ఆహ్వానించేందుకు జగ్గంపేట గ్రామంలో ఇంటింటా ఆహ్వానం పత్రం అందించి ఆహ్వానిస్తున్నామని ఫిబ్రవరి 7వ తేదీ సాయంత్రం 6:00 నుండి తిరుమల తిరుపతి దేవస్థానం ఆధ్వర్యంలో శ్రీనివాస్ కళ్యాణం తిరుమలలోని ఉత్సవమూర్తులను ఇక్కడికి తీసుకువచ్చి అక్కడి వేద పండితులతో శ్రీనివాస కళ్యాణం నిర్వహిస్తున్నామని, ఫిబ్రవరి 8వ తేదీ ఉదయం అన్నవరం దేవస్థానం ఆధ్వర్యంలో అన్నవరం సత్యనారాయణ స్వామి వారి సామూహిక వ్రత మహోత్సవం, సాయంత్రం 6:00 నుండి కళ్యాణ మహోత్సవం నిర్వహిస్తున్నామని, ఫిబ్రవరి 9వ తేదీ సాయంత్రం 6:00 నుండి శ్రీశైలం శ్రీ భ్రమరాంబికా సమేత మల్లికార్జున స్వామి వారి దేవస్థానం ఆధ్వర్యంలో శివపార్వతుల కళ్యాణం నిర్వహిస్తున్నామని తెలియజేశారు. మహిళా భక్తులకు ఉచిత బస్సు సౌకర్యం కూడా ఏర్పాటు చేయడం జరిగిందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ వి ఎస్ అప్పలరాజు, జీను మణిబాబు, పాండ్రంగి రాంబాబు, దేవరపల్లి మూర్తి, రాష్ట్ర డైరెక్టర్ గెద్దాడ సత్యవేణి పీలా మహేష్, నాండ్ల చిరంజీవి, నే దూరి గణేష్, సాంబత్తుల చంద్రశేఖర్, కింగం రామకృష్ణ, మారిశెట్టి గంగ, కొండ్రోతు శ్రీను, కోడూరి రమేష్, పలివెల ఏసు రాజు, ముక్క పాలు బాబు, వాకారెడ్డి, ముద్దాడ రాజు, అధిక సంఖ్యలో టిడిపి కార్యకర్తలు పాల్గొన్నారు.

## జిల్లా వ్యాప్తంగా 5 ప్రత్యేక ఈగల్ టీమ్స్ ఏర్పాటు.



ఒక ఇంచార్జ్ మరియు ముగ్గురు సిబ్బందితో రాష్ట్రంలోనే మొదటిసారిగా సబ్ డివిజన్ కి ఒక ఈగల్ టీమ్.



**రాజమహేంద్రవరం; ఫిబ్రవరి 03 (అఖండ భూమి న్యూస్):** ఈ ఈగల్ బృందాలు సాధారణ ప్రజానీకంలా సంచరిస్తూ, మాదకద్రవ్యాలపై నిరంతర నిఘా కొనసాగిస్తారు.ఏర్పాటు చేసిన 5 ప్రత్యేక బృందాలకు విధులపై దిశా నిర్దేశం చేసిన జిల్లా ఎస్పీ గారు. జిల్లా ఎస్పీ శ్రీ డి. నరసింహ కిషోర్ ఐ.పీ.ఎస్., గారు తూర్పుగోదావరి జిల్లాను మాదకద్రవ్య రహిత జిల్లాగా మార్చాలనే లక్ష్యంతో రాష్ట్రంలోనే మొదటిసారిగా సబ్ డివిజన్ వారీగా ఒక ప్రత్యేక ఈగల్ టీం ను ఏర్పాటు చేసి, ఆ టీములకు ద్విచక్ర వాహనాలు ఇవ్వడం జరిగింది. ఈరోజు జిల్లా పోలీస్ కార్యాలయంలో ఏర్పాటుచేసిన ఈగల్ టీం లతో ముఖాముఖి మాట్లాడి వారు చేయవలసిన విధులపై జిల్లా ఎస్పీ గారు దిశా నిర్దేశం చేసినారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ గారు మాట్లాడుతూ... జిల్లా వ్యాప్తంగా మాదకద్రవ్యాల అక్రమ రవాణా, అమ్మకం మరియు వినియోగం వంటి వాటిపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి, వాటిని నిర్మూలించడానికి ఈ ప్రత్యేక టీములను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఏర్పాటు చేసిన ఈగల్ టీం లకు ఈ క్రింది సూచనలు ఇచ్చిన జిల్లా ఎస్పీ గారు. గుర్తించిన గంజాయి హాట్ స్పాట్( మూసి వేయబడిన, పాడుబడిన ఇల్లు, సముదాయాలు మరియు దట్టమైన చెట్లు పొదలు ఉన్న ప్రాంతాలు) ల యందు నిరంతరం నిఘా ఉంచాలి. అవసరమైన చోట ఆకస్మిక వాహన తనిఖీలు నిర్వహించాలన్నారు. ఈ టీమ్ లన్నింటికీ డ్రోన్ వినియోగంలో ప్రత్యేక శిక్షణ ఇచ్చి, తద్వారా నిఘా పటిష్టం చేయాలన్నారు. మాదక ద్రవ్యాల వినియోగం వలన భవిష్యత్తుపై పడే ప్రభావం, చట్టపరమైన నేరాలు, నమోదయ్యే కేసులు, వాటి తీవ్రత మరియు అమలయ్యే శిక్షల గురించి అవగాహన కలిగించాలన్నారు. ఈ టీముల ద్వారా విద్యార్థులు మరియు యువత మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండేలా షార్ట్ ఫిల్మ్ కాంపిటీషన్ కు వచ్చిన వీడియోల ద్వారా విస్తృత స్థాయిలో అవగాహన కల్పించేందుకు జిల్లా పోలీస్ అధికారులకు దిశానిర్దేశం చేశారు. గంజాయి లేదా ఇతర మాదక ద్రవ్యాల కేసు ఒక్కసారి నమోదైతే, జీవితంలో తీవ్ర ప్రభావం పడుతుందని హెచ్చరించారు. అలాంటి కేసులు ఉన్నవారు పాస్‌పోర్ట్, వీసా పొందడంలో, ఉద్యోగ అవకాశాల్లో ఇబ్బందులు ఎదుర్కొంటారని, ఎన్ఓసీ (చీూజ) పొందలేని పరిస్థితులు ఏర్పడతాయని వివరించారు. ఎవరైనా గంజాయి లేదా ఇతర మాదక ద్రవ్యాలకు అలవాటు పడినట్లయితే పోలీస్ వారికి సమాచారం అందిస్తే, సరైన కౌన్సిలింగ్ నిర్వహించి, అవసరమైతే డీ-అడిక్షన్ కేంద్రాలలో చికిత్స అందించేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. గంజాయి మరియు ఇతర మాదక ద్రవ్యాల కార్యకలాపాలపై ఏదైనా సమాచారం ఉన్నట్లయితే, స్థానిక పోలీస్ స్టేషన్‌కు గానీ, డయల్ 112 లేదా 1972 నంబర్‌లకు గానీ తెలియజేయాలని సూచించారు

అఖండ భూమి

బుధవారం 04-02-2026

# హత్య కేసు ముద్దాయిలకు మూడు నె లలో ఉరిశిక్ష విధించాలి

ఎస్సీ ఎస్టీలకు ఫాస్ట్ ట్రాక్ కోర్టు ను తక్ష ణమే ఏర్పాటు చేయాలి.

మాదిగలపై దాడులు జరిగితే సహించే దే లేదు.

ఏపి.ఎమ్మార్పీఎస్ రాష్ట్ర వ్యవస్థాపక అ ధ్యక్షులు దాసరి సువర్ణరాజ్.



**పత్తికొండ ఫిబ్రవరి 03 (అఖండ భూమి న్యూస్):** ఎమ్మార్పీఎస్.ఎస్.రాష్ట్ర వర్కిం గ్ ప్రెసిడెంట్ టిఎం.రమేష్ ను జనవరి 30న దుండగులు కాపు కాచి అతి కిరా తకంగా దారుణంగా హత్య చేసి చంపిన ముద్దాయిలకు తక్షణమే ఉరిశిక్ష విధిం చే విధంగా పోలీస్ యంత్రాంగం చట్టప రమైన చర్యలు చేపట్టాలని ఏపీ ఎమ్మా ర్పీఎస్ రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు దాసరి సువర్ణ రాజు డిమాండ్ చేశారు. మంగళవారం మద్దికేర మండలంలో ఎ మ్మార్పీఎస్ జేఏసీ ఆధ్వర్యంలో విలేకరు ల సమావేశం నిర్వహించారు.ఈ సమా వేశానికి ఎమ్మార్పీఎస్ ఆల్ ఇండియా రాష్ట్ర కో-కన్వీనర్ రామకొండ వెంకటేష్ అధ్యక్షత వహించగా ముఖ్య అతిధులు గా దాసరి సువర్ణ రాజు మాదిగ హాజరై వారు మాట్లాడుతూ కర్నూలు జిల్లాలో దళితులపై రోజు రోజుకు దాడులు పెట్రే గిపోయి రెండు సంవత్సరాల కాలపరి మితిలోని చిప్పగిరి.ఆదోని. కర్నూలు.ఎ మ్మిగనూరు ప్రాంతాలలో అగ్రవర్ణ కులా లవారు దళితులను అతి దారుణంగా హత్య చేశారని మండిపడ్డారు.అందుచే త దేశంలో ఎస్సీ,ఎస్టీలకు ప్రత్యేక ఫాస్ట్ ట్రాక్ కోర్టు ఏర్పాటు చేయాలని డిమాం డ్ చేశారు.రాష్ట్రంలో ఏ రాజకీయ పార్టీ లు అధికారంలో ఉన్న దళిత నాయకు లపై దళిత మహిళలపై హత్యలు పెరిగి పోయాయని విమర్శించారు.సమాజం లో జరిగే అక్రమాలపై ప్రశ్నించే గొంతుక తుగ్గలి మండలం బొందిమడుగుల గ్రా మానికి చెందిన టి.ఎం.రమేష్ ను దుం డగులు పక్కా ప్లాన్ ప్రకారం కాపుకాచి, ట్రాక్టర్ తో ఢీ కొట్టి,ఇనుప రాడ్లు, బండ రాళ్లతో విచక్షణ రహితంగా దాడి చేసి అతి దారుణంగా హత్య చేయడం జరి గిందని ఆవేదన వ్యక్తం చేశారు.రమేష్ హత్య వెనకాల కొంతమంది రాజకీయ పెద్దల అండదండలు ఉన్నాయని అ న్నారు,రమేష్ ను హత్య చేసిన నింది తులపై సెక్షన్ 120 బి 34,సెక్షన్,149 ల క్రింద కేసు నమోదు చేసి కఠినంగా శిక్షిం చాలని డిమాండ్ చేశారు.హత్యకు గురై న రమేష్ కుటుంబ సభ్యులకు కోటి రూ పాయలు ఎక్స్ గ్రే షియా చెల్లించి,కు టుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం ఇ వ్వాలని డిమాండ్ చేశారు.అంతేకాకుం డా హత్య కాబడిన రమేష్ ఇంటిని బొం దిమడుగుల గ్రామాన్ని జిల్లా ఉన్నతాధి కారులు పర్యవేక్షించి ఆకుటుంబానికి కా వలసిన అవసరాలను నియమించే వి ధంగా చూడాలని అన్నారు.ఈ కార్యక్ర మంలో ఎంఎస్ పి జిల్లా అధ్యక్షులు సు భాష్ చంద్ర,మాదిగ ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు బురుజల పులికొండ మాది గ,జిల్లా అధ్యక్షులు పారా రాఘవేంద్ర,చి న్న అంజనేయులు,ఆనందు రాముడు, సుధాకర్,ఆస్పరి సంజప్ప నెల్లూరు జి ల్లా అధ్యక్షులు ప్రవీణ్, గోపాలు,వివిధ దళిత సంఘాల నాయకులు తదితరు లు పాల్గొన్నారు.

# కర్నూలుకు వెళ్లిన కిషన్ మోర్చా అసెంబ్లీ ఇన్చార్జి సిసి రంగన్న.



**పత్తికొండ ఫిబ్రవరి 03 (అఖండ భూమి న్యూస్):** బిజెపి రాష్ట్ర కిషన్ మోర్చా రా ష్ట్ర అధ్యక్షుడు చిగురుపాటి కుమార స్వామి జిల్లా పర్యటన వస్తున్న సంద ర్భంగా మంగళవారం పత్తికొండ బిజెపి కిషన్ మోర్చా అసెంబ్లీ ఇన్చార్జి సీసీ.రం గన్న ఆధ్వర్యంలో కర్నూల్ కు బయలు దేరారు.ఈ సందర్భంగా వారు మాట్లా డుతూ రాష్ట్ర కిషన్ మోర్చా అధ్యక్షులు జిల్లా పర్యటన లో పెండింగ్ ప్రాజెక్టుల సందర్శన,కర్నూల్ మార్కెట్ యార్డ్ లో రైతులతో గిట్టుబాటు ధరపై ముఖాము ఖి కార్యక్రమం,100 రోజుల జి రాంజీ ఉపాధి పని దినాలు125 రోజులు వర కు పెంపుపై రైతులకు అవగాహన కల్పిం చడం కార్యక్రమం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్య క్షులు శంకరయ్య,ఆర్కే సురేంద్ర, గోరం ట్లయ్య,తదితరులు వెళ్లారు

# ఒక్క అవకాశం ఇవ్వండి... ప్రజాల ఆశీర్వాదంతో గెలిచి చూపిస్తా...

సేవే లక్ష్యం ... కాంగ్రెస్ యువ నాయకురాలి మల్లేశ్వరి వరుణ్



**మహబూబబ్ నగర్ ఉమ్మడి జిల్లా ఫిబ్రవరి 03 (అఖండ భూమి న్యూస్):** ప్రజల సేవ కోసమే రాజకీయాల్లోకి వచ్చాను. ఒక్క అవకాశం ఇస్తే ప్రజల ఆశీర్వాదంతో 9 వ వార్డ్ కౌన్సిలర్గా గెలిచి చూపిస్తా అంటూ కాంగ్రెస్ పార్టీ యువ నాయకురాలి మల్లేశ్వరి వరుణ్ పేర్కొన్నారు.మహబూబ్ నగర్ పురపాలక ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో ఆయన ప్రజల్లో విస్తృతంగా పర్యటిస్తూ మద్దతు కూడగట్టుకుంటున్నారు. ఈ సందర్భంగా యువ నాయకురాలు మల్లీశ్వరి వరుణ్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అవకాశం ఇచ్చింది తమ శక్తి సామర్థ్యాలను నిరూపించుకునే సమయం ఇదేనన్నారు. ప్రజా సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకొని వాటి పరిష్కారానికి కృషి చేయడమే తన ప్రధాన లక్ష్యమని స్పష్టం చేశారు ప్రజల మధ్య సేవా కార్యక్రమాలు నిర్వహించానని తెలిపారు.కాలనీల్లో తాగునీటి సమస్యలు, డ్రైనేజీ ఇబ్బందులు, రోడ్ల మరమ్మతులు, విద్యుత్ అంతరాయాలు వంటి అనేక సమస్యలను ఎమ్మెల్యే సహకారంతో పరిష్కరించామని గుర్తు చేశారు. ప్రజలే తన బలం, వారి ఆశీస్సులే తన నమ్మకమని పేర్కొన్నారు.యువతకు ఉపాధి అవకాశాలు, మహిళలకు సంక్షేమ పథకాలు, వార్డ్ అభివృద్ధికి ప్రత్యేక ప్రణాళికలతో ముందుకు సాగుతానని, గెలిస్తే ప్రతి ఇంటి సమస్యను తన బాధ్యతగా తీసుకుంటానని హామీ ఇచ్చారు.రాజకీయాలను సేవామార్గంగా తీసుకుని ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టుకుంటానన్నారు.సుదీర్ఘ కాలంగా ఎమ్మెల్యే వెంటే ఉంటూ పార్టీ కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొంటున్నట్లు తెలిపారు. చేపడుతున్న ప్రజా పర్యటనలకు స్థానిక యువత,పార్టీ కార్యకర్తలు మంచి స్పందన తెలుపుతున్నారు.ఆయనకు అవకాశం ఇస్తే పూర్తి మద్దతు అందిస్తామని స్థానికులు చెబుతున్నారు.

# ముదిరాజ్ జాతి హక్కుల సాధనకై నిరంతర ఉద్యమం..!

డా. భట్టు విఠల్ ముదిరాజ్..

బి సి ఏ బి సాధించే వరకు పోరాటం ఆగదు...

ప్రభుత్వ హామీల అమలుకు డిమాండ్..

స్థానిక సంస్థల ఎన్నికల్లో జాతి శక్తి నిరూపణ --

వందలాది ప్రజాప్రతినిధుల గెలుపు..

యువత, మహిళలు, విద్యార్థులే ఉద్యమ బలం --

గ్రామగ్రామాన ఐక్యతకు పిలుపు..



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి; ఫిబ్రవరి 03 (అఖండ భూమి న్యూస్):** జాతి ఐక్యతతోనే ముదిరాజ్ జాతి హక్కుల సాధన సాధ్యమని తెలంగాణ ముదిరాజ్ మహాసభ కామారెడ్డి జిల్లా అధ్యక్షుడు డాక్టర్ భట్టు విఠల్ ముదిరాజ్ స్పష్టం చేశారు. ఎల్లారెడ్డి మండలం అజామాబాద్ గ్రామంలో మంగళవారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ, ముదిరాజ్ జాతికి జరుగుతున్న అన్యాయాలపై ఉద్యమం మరింత ఉధృతం చేయాల్సిన అవసరం ఉందన్నారు. ప్రభుత్వంలో ఉన్న ప్రతినిధులు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. 2014 నుంచి 2026 వరకు కామారెడ్డి జిల్లా వ్యాప్తంగా అనేక గ్రామాల్లో జాతి జెండాల ఆవిష్కరణలు, సాంస్కృతిక కార్యక్రమాలతో ఐక్య ఉద్యమాన్ని కొనసాగిస్తున్నామని తెలిపారు. 2025లో జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల్లో 65 మంది సర్పంచులు, 172 మంది ఉపసర్పంచులు, 364 మంది వార్డు సభ్యులు గెలుపొందడం జాతి ఐక్యతకు నిదర్శనమన్నారు. డీజ–ూ సాధన కోసం ర్యాలీలు, ధర్నాలు, కలెక్టర్ కార్యాలయ ముట్టడులు, భారీ బహిరంగ సభలు నిర్వహించామని, అట్రాసిటీ కేసుల అంశంలో అంబేద్కర్ సంఘాలతో సమన్వయం వల్ల కేసులు తగ్గాయని తెలిపారు. 78 గ్రామాల్లో మత్స్యశాఖలో 689 మందికి సభ్యత్వాలు కల్పించడం ఉద్యమ విజయంగా పేర్కొన్నారు. రాబోయే స్థానిక మున్సిపల్ ఎన్నికల్లో పార్టీలకు అతీతంగా ముదిరాజ్ జాతి బిడ్డల విజయానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. డీజ–ూ సాధించే వరకు పోరాటం నిరంతరంగా కొనసాగుతుందని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ అధ్యక్షులు యాదయ్యా ముదిరాజ్, ఎల్లారెడ్డి మండల అధ్యక్షుడు ప్యాలాల రాములు ముదిరాజ్, జిల్లా యువజన కార్యదర్శి వెల్లుట్ల సంతోష్ కుమార్ ముదిరాజ్, మండల యూత్ ఉపాధ్యక్షులు నీల రవి ముదిరాజ్, లక్ష్మణ్ ముదిరాజ్, నాగరాజు ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

# గ్రామానికి సేవ చేసే అవకాశం ఇవ్వండి... లక్కం సాని అనిల్ కుమార్ గౌడ్..



**వెల్దుర్తి ఫిబ్రవరి 03 (అఖండ భూమి న్యూస్):** గ్రామానికి సేవచేసే అవకాశం ఇస్తే రుణం తీర్చుకుంటానని లక్కం సాని అనిల్ కుమార్ గౌడ్ ఆర్ఎన్ఐ తెలిపారు. అఖండ భూమి ఏర్పాటుచేసిన ఇంటర్వ్యూలో భాగంగా లక్కం సాని అనిల్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ... గ్రామంలో ఎన్నో సమస్యలు ఉన్నాయన్నారు. నేడు కాలంతోపాటు అభివృద్ధి కూడా పరుగులు తీయాలని అన్నారు. ఎన్నో సంవత్సరాల నుండి గ్రామానికి సేవలు చేయాలని దృఢ సంకల్పంతో ఉన్నామని అన్నారు. నేటి యువత తప్పు దోవలో నడుస్తున్నారని అన్నారు. గ్రామంలో యువతను చెడు మార్గంలో నడవనివ్వకుండా మంచి మార్గంలో నడిపించేందుకు అహర్నిశలు కృషి చేస్తామని అన్నారు. గ్రామంలోని పెద్దలతో కలిసి చదువుకున్న యువకుల ద్వారా సమాచారం తీసుకొని అభివృద్ధి ఏ విధంగా చేయాలో సలహాలు సూచనల మేరకు పనిచేస్తానని అన్నారు. గ్రామంలో మౌలిక సదుపాయాలు సక్రమంగా లేక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. గ్రామ ప్రజలకు తగ్గట్టుగా సేవలు అందించే భాగ్యం కల్పించాలని ప్రజలను అభ్యర్థించారు. నేటి కాలం కంప్యూటర్ యుగం బుల్లెట్ ట్రైన్ మాదిరిగా దూసుకెళ్తుందని వాటికి తోడుగా ప్రజల ఆలోచనల మేరకు ప్రతి ఒక్క నాయకుడు కృషి చేస్తే బాగుంటుందని అన్నారు. నేను కూడా రాజకీయ కుటుంబం నుండి వస్తున్నానని అన్నారు. ప్రజల పైన గ్రామం పైన రాజకీయాల పైన అవగాహన కలిగి ముందుకు వస్తున్నాను అన్నారు. మీ అందరి సహకారంతో గ్రామంలోని సమస్యలన్నీ చేసేందుకు మేము మా కుటుంబ సభ్యులం సిద్ధంగా ఉన్నామని తెలిపారు. గ్రామంలో మా నాన్నగారు అయినటువంటి రమణ గౌడ్ గారికి మంచి పేరు ఉందని అన్నారు. గ్రామానికి సేవ చేయడం అంటే కన్నతల్లి రుణం తీర్చుకోవడమే అని అన్నారు. ప్రజలు మాకు ఒక అవకాశం ఇస్తే నేను అభివృద్ధి ఏమిటో చేసి చూపిస్తానని పేర్కొన్నారు.

# 58వ డివిజన్ కార్పొరేటర్ రమాదేవి శ్రీనివాసులుకు ఘన సన్మానం

ప్రజాసేవే లక్ష్యంగా ముందుకు సాగుతానన్న రమాదేవి



**మహబూబ్ నగర్. ఫిబ్రవరి 03 (అఖండ భూమి న్యూస్):** మహబూబ్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో 58వ డివిజన్ నుంచి ఏకగ్రీవంగా కార్పొరేటర్గా ఎన్నికైన శ్రీమతి చలువగాలి రమాదేవి శ్రీనివాసులును మంగళవారం ఆమె నివాసంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రూడావత్ రఘు నాయక్తో పాటు పలువురు గిరిజన సంఘాల నాయకులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, ప్రజల పట్ల రమాదేవి శ్రీనివాసులుకు ఉన్న నిబద్ధత, సేవా దృక్పథం మరియు కాంగ్రెస్ పార్టీపై ఉన్న విశ్వాసమే ఆమె ఏకగ్రీవ ఎన్నికకు కారణమని కొనియాడారు. 58వ డివిజన్ అభివృద్ధి కోసం ఆమె నిరంతరం కృషి చేస్తారని, ప్రజా సమస్యల పరిష్కారంలో ముందుండి పని చేస్తారని ఆకాంక్షించారు. ఈ విజయం కాంగ్రెస్ పార్టీ శ్రేణుల్లో నూతన ఉత్సాహాన్ని నింపిందని వారు పేర్కొన్నారు.అనంతరం చలువగాలి రమాదేవి శ్రీనివాసులు మాట్లాడుతూ, తనపై నమ్మకం ఉంచి ఏకగ్రీవంగా ఎన్నుకున్న డివిజన్ ప్రజలకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. తనకు ప్రోత్సాహం అందించిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రూడావత్ రఘు నాయక్కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ప్రజల నమ్మకాన్ని వమ్ము చేయకుండా 58వ డివిజన్ను అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి ఆదర్శ డివిజన్గా తీర్చిదిద్దుతానని ఆమె స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో గిరిజన విద్యార్థి సేవా సంఘం రాష్ట్ర నాయకులు రామావత్ రవి రాథోడ్, గిరిజన హక్కుల పరిరక్షణ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శేరావత్ రాజేష్ నాయక్, మహబూబ్ నగర్ జిల్లా కాంగ్రెస్ నాయకులు మరియు గిరిజన సేవా సంఘం ఉపాధ్యక్షులు పాత్లవాత్ తిరుపతి నాయక్, గిరిజన హక్కుల పరిరక్షణ సంఘం సమాచార విభాగం బాధ్యులు రత్నవత్ సుమన్ నాయక్తో పాటు పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొని రమాదేవి శ్రీనివాసులుకు శుభాకాంక్షలు తెలిపారు.

# ఆపరేషన్ స్మైల్--12లో విశేష సేవలు

బాల కార్మికత్వ నిర్మూలనకు కృషి చేసిన వారికి ప్రశంసలు











**మహబూబ్నగర్. ఫిబ్రవరి 03 (అఖండ భూమి న్యూస్):** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా అమలు చేస్తున్న ఆపరేషన్ స్మైల్--12 కార్యక్రమంలో భాగంగా బాల కార్మికత్వ నిర్మూలనకు విశేషంగా కృషి చేసిన వివిధ శాఖల సిబ్బందికి జిల్లా ఎస్పీ డి. జానకి ప్రశంసాపత్రాలు అందజేశారు. మంగళవారం జిల్లా పోలీసు కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆమె ఈ ప్రశంసాపత్రాలు ప్రదానం చేశారు. గత నెల జనవరి ఒకటో తేదీ నుంచి ముప్పై ఒకటో తేదీ వరకు జిల్లా వ్యాప్తంగా చేపట్టిన ఈ కార్యక్రమం ద్వారా బాల కార్మికత్వాన్ని నియంత్రించడంతో పాటు పిల్లల భవిష్యత్తును కాపాడే దిశగా గణనీయమైన పురోగతి సాధించామని జిల్లా ఎస్పీ తెలిపారు. బాల కార్మికత్వం సమాజానికి తీవ్ర ముప్పుగా మారుతున్న నేపథ్యంలో, పిల్లల హక్కుల పరిరక్షణకు అన్ని శాఖలు కలసి పనిచేయడం అత్యవసరమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమం విజయవంతం కావడంలో పోలీసు శాఖతో పాటు బాల సంక్షేమ కమిటీ, కార్మిక శాఖ, జిల్లా బాల సంరక్షణ విభాగం, స్వచ్ఛంద సంస్థలు, ఆశ్రయ గృహాల సిబ్బంది సమన్వయంతో పనిచేశారని ప్రశంసించారు. క్షేత్రస్థాయిలో బృందాలుగా ఏర్పడి అంకితభావంతో పని చేయడం వల్లే సానుకూల ఫలితాలు సాధ్యమయ్యాయని తెలిపారు. భవిష్యత్తులో కూడా ఇదే విధమైన సమన్వయాన్ని కొనసాగిస్తూ బాలల హక్కుల పరిరక్షణకు నిరంతరం కృషి చేయాలని సూచించారు. ఈ విషయంలో పోలీసు శాఖ ఎప్పటికీ ముందుండి పనిచేస్తుందని జిల్లా ఎస్పీ స్పష్టం చేశారు. ఆపరేషన్ స్మైల్--12 కార్యక్రమానికి నోడల్ అధికారిగా అదనపు ఎస్పీ ఎన్.బి. రత్నం సమర్థవంతంగా బాధ్యతలు నిర్వహించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో అంకితభావంతో పనిచేసిన అన్ని శాఖల సిబ్బందికి ప్రత్యేక అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మహిళా పోలీసు స్థానం అధికారి శ్రీనివాస్, బాల సంక్షేమ కమిటీ అధ్యక్షుడు నయీముద్దీన్, ఆపరేషన్ స్మైల్ ఉప తనిఖీ అధికారి రామ్లాల్, కార్మిక శాఖ అధికారి అల్తాఫ్, ఆశ్రయ గృహాల సిబ్బంది, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, జిల్లా బాల సంరక్షణ విభాగం సిబ్బంది, అక్రమ రవాణా నిరోధక బృందం సిబ్బంది పాల్గొన్నారు.

# మున్సిపల్ ఎన్నికలు: పరిగిలో పోలీసుల ఫ్లాగ్ మార్చ్

శాంతిభద్రతల పరిరక్షణకు కట్టుదిట్టమైన ఏర్పాట్లు



**పరిగి. ఫిబ్రవరి 03 (అఖండ భూమి న్యూస్):** మున్సిపల్ ఎన్నికలను ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు పోలీస్ శాఖ పటిష్ట చర్యలు చేపట్టింది. జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా, ఐపీఎస్ ఆదేశాల మేరకు పరిగి పోలీస్ స్టేషన్ పరిధిలో ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. ఎన్నికల సమయంలో శాంతిభద్రతలను కట్టుదిట్టంగా అమలు చేస్తామని, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావు ఇవ్వబోమని పోలీస్ అధికారులు ప్రజలకు భరోసా కల్పించారు. పరిగి పట్టణంతో పాటు సమస్యాత్మక, సున్నిత ప్రాంతాల్లో నిర్వహించిన ఈ ఫ్లాగ్ మార్చ్లో పరిగి డీఎస్పీ శ్రీనివాస్, పరిగి సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్ రెడ్డి పాల్గొన్నారు. పట్టణ వీధుల్లో పోలీసుల కవాతు ప్రజల్లో భద్రతా భావనను పెంచిందని అధికారులు తెలిపారు.ఈ సందర్భంగా డీఎస్పీ శ్రీనివాస్ మాట్లాడుతూ, ఎన్నికల ప్రవర్తనా నియమావళిని ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా పాటించాలని సూచించారు. చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ముఖ్యంగా ఎన్నికల సమయంలో అసాంఘిక శక్తులు రెచ్చిపోకుండా, మద్యం అక్రమ రవాణా, నగదు పంపిణీ, బెదిరింపులు వంటి అంశాలపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు. అలాగే ప్రజలు ఎలాంటి భయాందోళనలకు లోనుకాకుండా స్వేచ్ఛాయుత వాతావరణంలో తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని సూచించారు. ఎన్నికలు శాంతియుతంగా, న్యాయంగా జరిగేందుకు పోలీస్ శాఖ పూర్తి స్థాయిలో సిద్ధంగా ఉందని తెలిపారు. ఈ ఫ్లాగ్ మార్చ్ కార్యక్రమంలో పరిగి, కుల్కచెర్ల, దోమ పోలీస్ స్టేషన్లకు చెందిన ఎస్.ఐలు, పరిగి సబ్డివిజన్ పోలీస్ సిబ్బంది, ఏఆర్ పోలీస్ బలగాలు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ యూనివర్సిటీ సౌత్ క్యాంపస్ లో మొదలైన 3 వ సెమిస్టర్ పరీక్షలు...



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి;ఫిబ్రవరి 03 (అఖండ భూమి న్యూస్):** బి టి ఎస్ తెలంగాణ యూనివర్సిటీ సౌత్ క్యాంపస్ లో నేడు 3 వ సెమిస్టర్ పరీక్షలు మొదలయ్యాయి. పరీక్ష జరుగుతున్న గదులను ప్రిన్సిపల్ డా. సుధాకర్ గౌడ్ సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రెండో సంవత్సరం విద్యార్థులకు 3 వ సెమిస్టర్ పరీక్షలు నేటి నుండి 13 వ తేదీ వరకు మధ్యాహ్నం 2 గం. ల నుండి సాయంత్రం 5 గంటల వరకు జరుగుతున్నాయని అన్నారు. మొత్తం 163 మంది విద్యార్థులకు గాను 161 మంది పరీక్షలకు హాజరయ్యారని, ఇద్దరు గైర్హాజరయ్యారని తెలిపారు.

# నామినేషన్ ఉపసంహరణ వేళ పటిష్ట బందోబస్తు

మున్సిపల్ కార్యాలయంలో భద్రతా ఏర్పాట్ల పరిశీలన -- జిల్లా ఎస్పీ డి.జానకి, ఐపీఎస్



**మహబూబ్నగర్. ఫిబ్రవరి 03 (అఖండ భూమి న్యూస్):** మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో నామినేషన్ ఉపసంహరణ, బీ--ఫారం సమర్పణ ప్రక్రియ కొనసాగుతున్న దృష్ట్యా మహబూబ్నగర్ జిల్లా ఎస్పీ డి.జానకి, ఐపీఎస్ సోమవారం మహబూబ్నగర్ మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా అక్కడ ఏర్పాటు చేసిన భద్రతా బందోబస్తును స్వయంగా పరిశీలించి, పోలీసు అధికారులకు, సిబ్బందికి పలు కీలక సూచనలు చేశారు. నామినేషన్ ఉపసంహరణతో పాటు బీ--ఫారం సమర్పణ ప్రక్రియ పూర్తిగా ప్రశాంతంగా, సజావుగా సాగేందుకు జిల్లా పోలీస్ శాఖ అన్ని రకాల ముందస్తు భద్రతా చర్యలు చేపట్టినట్లు జిల్లా ఎస్పీ తెలిపారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా అప్రమత్తంగా విధులు నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. ప్రజల రాకపోకలను క్రమబద్ధీకరించడంతో పాటు, గందరగోళ పరిస్థితులు తలెత్తకుండా ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. అభ్యర్థులు, వారి అనుచరులు మరియు ప్రజలు ఎన్నికల నియమావళిని కచ్చితంగా పాటిస్తూ పోలీసు శాఖకు పూర్తి సహకారం అందించాలని జిల్లా ఎస్పీ కోరారు. శాంతిభద్రతలకు భంగం కలిగించే చర్యలపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. నామినేషన్ ఉపసంహరణ, బీ--ఫారం సమర్పణకు చివరి రోజు కావడంతో ఎలాంటి అసౌకర్యాలు తలెత్తకుండా అదనపు బందోబస్తు ఏర్పాటు చేసినట్లు తెలిపారు.ఈ తనిఖీలో వన్టౌన్ ఇన్స్పెక్టర్ అప్పయ్యతో పాటు ఇతర పోలీసు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# బీజేపీ కౌన్సిలర్ అభ్యర్థులకు బీ ఫారమ్ల పంపిణీ

పరిగి మున్సిపాలిటీలో కాషాయ జెండా ఎగరవేయడమే లక్ష్యం: మారుతి కిరణ్ బూనేటి





**పరిగి. ఫిబ్రవరి 03 (అఖండ భూమి న్యూస్):** పరిగి మున్సిపాలిటీలో పోటీ చేస్తున్న భారతీయ జనతా పార్టీ కౌన్సిలర్ అభ్యర్థులకు మంగళవారం బీ--ఫారమ్లను అందజేశారు. ఈ కార్యక్రమం పరిగి పట్టణంలోని బీజేపీ కార్యాలయంలో ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా వికారాబాద్ జిల్లా బీజేపీ కన్వీనర్ కరణం ప్రహ్లాద రావు, పరిగి మున్సిపల్ ప్రభారి ఎగ్గిని నర్సింలు, బీజేపీ పరిగి అసెంబ్లీ ఇంచార్జ్ మారుతి కిరణ్ బూనేటి అభ్యర్థులకు అధికారికంగా బీ--ఫారమ్లు అందజేశారు. అనంతరం జరిగిన సమావేశంలో మారుతి కిరణ్ బూనేటి మాట్లాడుతూ, రానున్న మున్సిపల్ ఎన్నికల్లో పరిగి మున్సిపాలిటీలో బీజేపీ జెండా ఎగరవేయడమే లక్ష్యంగా ప్రతి కార్యకర్త, అభ్యర్థి సమిష్టిగా పనిచేయాలని పిలుపునిచ్చారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ప్రజాహిత కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లి విజయం సాధించాలని సూచించారు. కరణం ప్రహ్లాద రావు మాట్లాడుతూ, పార్టీపై నమ్మకంతో అభ్యర్థులకు బాధ్యతలు అప్పగించామని, క్రమశిక్షణతో ఎన్నికల ప్రచారం నిర్వహించి గెలుపు సాధించాలని దిశానిర్దేశం చేశారు. అభ్యర్థులకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు శరత్ కుమార్ రెడ్డి, సీనియర్ నాయకులు, పార్టీ కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

Editor, Printed, Published and Owned by"MASAPOGU ESWARAIAH ,"H.No - 77/1361-E-2-2-E, Faruk Nagar, (Srinivasa Nagar), Aditya Nagar, Kallur Estate, Kallur(M), Kurnool Dist-518003, Andhra Pradesh, R N I , APTEL 2 0 2 2 / 8 4 0 4 2"Printed at SK PUBLICATIONS, S.NO-46-683-A, BUDHAWARA PETA, KURNOOL DIST-518002, AP. E-mail : akhandabhoomitelugudaily@gmail.com, Cell : +91 9440912389, 9490315559

అఖండ భూమి

బుధవారం 04-02-2026

## తిరుమలలో ఫిబ్రవరి 26 నుండి మార్చి 2 వరకు శ్రీవారి తెప్పోత్సవాలు...



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి; ఫిబ్రవరి 03 (అఖండ భూమి న్యూస్):** తిరుమలలో శ్రీవారి సాలకట్ల తెప్పోత్సవాలు ఫిబ్రవరి 26 నుండి మార్చి 02వ తేదీ వరకు జరుగనున్నాయి. ఈ ఉత్సవాల్లో భాగంగా రాత్రి 7 నుండి 8 గంటల వరకు పుష్కరిణిలో స్వామి, అమ్మవారు భక్తులకు దర్శనమిస్తారు. తొలిరోజు శ్రీరామచంద్రమూర్తి, రెండవ రోజు శ్రీకృష్ణస్వామి, మూడవ రోజు శ్రీభూ సమేతంగా మలయప్పస్వామివారు, నాలుగో రోజు ఐదుసార్లు, చివరి రోజు ఏడుసార్లు తెప్పపై పుష్కరిణిలో విహరించి భక్తులను కటాక్షిస్తారు.

## దోమకొండలో ముగిసిన 5 రోజుల ఊర పండగ సంబరాలు



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి; ఫిబ్రవరి 03 (అఖండ భూమి న్యూస్):** కామారెడ్డి జిల్లా దోమకొండ మండల కేంద్రంలో గత నెల 30న ప్రారంభమైన దోమకొండ ఊర పండగ సంబరాలు మంగళవారంతో 5 రోజులకు చేరుకుంది. గతంలో ఎప్పుడు లేని విధంగా కూర పండగను భక్తిశ్రద్ధలతో ఐద రోజుల పండగ ను ఘనంగా జరుపుకుంటున్నారు. ఈనెల 30న ప్రారంభమైన ఉత్సవాలు ,సార్గమ్మ విగ్రహ ప్రతిష్ట, గ్రామంలోని ఊరడమ్మ వద్ద సోమవారంతో ముగిశాయి. మంగళవారం దోమకొండ గుండ్ల చెరువు ప్రాంతంలోని కట్ట మైసమ్మ వద్ద డప్పు వాయిద్యాలతో, శివసత్తుల నాట్య నృత్యములతో, మహిళల బోనాలతో, పోతరాజుల విన్యాసాలతో, బైండ్ల వారి విన్యాసాలతో, రంగసాని సే రంగమెక్కించి బహుశా వాని వినిపించడం అందర్నీ ఆకట్టుకున్నాయి. గ్రామంలో బోనాలను తీసుకువచ్చి కట్టమైసమ్మకు సమర్పించారు. గ్రామాన్ని చల్లగా చూడమ్మా అమ్మలగన్న అమ్మ కట్ట మైసమ్మ దీవించు అమ్మ అని భక్తులు మొక్కులు చెల్లించుకున్నారు. గ్రామంలోని భక్తులే కాకుండా వేలాది మంది భక్తులు ఇతర గ్రామాల నుండి వచ్చి అమ్మవారిని దర్శించుకున్నారు. ఈ 5 రోజుల పండగను గ్రామ సర్పంచ్ ఐరేని నరసయ్య పర్యవేక్షణలో కుల సంఘాల ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా నిర్వహించారు. మొత్తానికి ఐదు రోజుల దోమకొండ ఊరు పండగ గ్రామ చరిత్రలో నిలిచిపోయే విధంగా గ్రామస్తుల అన్ని కుల సంఘాల సహకారంతో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దోమకొండ కుల సంఘాల సభ్యులతో పాటు, ఆయా గ్రామాల భక్తులు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## రుసుంపల్లి పాఠశాలలో ఆకస్మిక తనిఖీ

విద్యార్థుల అభ్యాస స్థాయిపై జిల్లా విద్యాధికారి ప్రత్యేక దృష్టి



**గండీడ్. ఫిబ్రవరి 03 (అఖండ భూమి న్యూస్):** మహబూబ్‌నగర్ జిల్లా గండీడ్ మండలంలోని రుసుంపల్లి ప్రాథమికోన్నత పాఠశాలను జిల్లా విద్యాధికారి ప్రవీణ్‌కుమార్ సోమవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. పాఠశాలలో జరుగుతున్న బోధన విధానాలు, విద్యార్థుల హాజరు, తరగతి గది నిర్వహణ తదితర అంశాలను ఆయన సమగ్రంగా పరిశీలించారు. తరగతుల్లోకి వెళ్లి విద్యార్థులతో నేరుగా మాట్లాడిన జిల్లా విద్యాధికారి, పాఠ్యాంశాలపై ప్రశ్నలు వేసి వారి అవగాహన స్థాయిని పరీక్షించారు. విద్యార్థుల చదువు సామర్థ్యాన్ని మెరుగుపరచడంలో ఉపాధ్యాయుల పాత్ర కీలకమని పేర్కొన్నారు. ముఖ్యంగా మూడో తరగతి విద్యార్థులను ఎఫ్.ఎల్.ఎస్. పరీక్షకు పక్కాగా సిద్ధం చేయాలని ఉపాధ్యాయులకు స్పష్టమైన సూచనలు చేశారు. ప్రతి విద్యార్థికి పాఠాలు సులభంగా అర్థమయ్యేలా బోధన జరగాలన్నారు. పుస్తకాలకే పరిమితం కాకుండా బోధనోపకరణాలు, చిత్రాలు, ఉదాహరణలు ఉపయోగించి విద్యార్థుల్లో ఆసక్తి పెంపొందించాలని తెలిపారు. బలహీన విద్యార్థులను గుర్తించి ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని, వారిని ముందుకు తీసుకురావాల్సిన బాధ్యత ఉపాధ్యాయులపై ఉందన్నారు. అలాగే పాఠశాల పరిసరాలు పరిశుభ్రంగా ఉంచాలని, విద్యార్థులకు అనుకూలమైన విద్యావాతావరణం కల్పించాలని ఆదేశించారు. ప్రభుత్వ పాఠశాలలపై ప్రజలకు మరింత విశ్వాసం పెరిగేలా నాణ్యమైన విద్య అందించాల్సిన అవసరం ఉందని జిల్లా విద్యాధికారి స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక మండల విద్యాశాఖ అధికారి రుద్రారం జనార్దన్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు చంద్రకాంత్‌తో పాటు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## భక్తిశ్రద్ధలతో మాస కల్యాణ మహోత్సవం

పాల్గొన్న పరిగి ఎమ్మెల్యే టీఆర్ఆర్ దంపతులు





**పరిగి. ఫిబ్రవరి 03 (అఖండ భూమి న్యూస్):** తెలంగాణ దేవాదాయ ధర్మాదాయ శాఖ ఆధ్వర్యంలో పరిగి పట్టణంలోని శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవస్థానంలో నిర్వహించిన మాస కల్యాణ మహోత్సవం అత్యంత వైభవంగా, భక్తిశ్రద్ధలతో జరిగింది. ఈ పవిత్ర మహోత్సవంలో పరిగి ఎమ్మెల్యే డాక్టర్ టి. రామ్మోహన్ రెడ్డి (టీఆర్ఆర్) సతీమణి ఉమా రామ్మోహన్ రెడ్డి తో కలిసి పాల్గొని స్వామివారి దర్శనం చేసుకున్నారు. ఈ సందర్భంగా స్వామివారికి ప్రత్యేక పూజలు, అర్చనలు నిర్వహించి వేద మంత్రోచ్చారణల మధ్య ఆశీస్సులు పొందారు. కల్యాణోత్సవ కార్యక్రమాన్ని భక్తిపూర్వకంగా వీక్షించిన ఎమ్మెల్యే దంపతులు అనంతరం ఆలయ ప్రాంగణంలో కొంతసేపు గడిపారు. ఆలయ అర్చకులు ఎమ్మెల్యే టీఆర్ఆర్ దంపతులకు శాస్త్రోక్తంగా తీర్థ ప్రసాదాలు అందించి ఆశీర్వచనాలు ఇచ్చారు.స్వామివారి కృపాకటాక్షాలు పరిగి నియోజకవర్గ ప్రజలపై ఎల్లప్పుడూ ఉండాలని, ప్రజలంతా సుఖశాంతులతో, ఆరోగ్యంతో, సమృద్ధిగా జీవించాలని ఎమ్మెల్యే ఈ సందర్భంగా ఆకాంక్షించారు. దేవస్థానం అభివృద్ధి చెందాలని, భక్తులకు మరిన్ని సౌకర్యాలు కల్పించే దిశగా ప్రభుత్వం కృషి చేస్తుందని కూడా ఆయన పేర్కొన్నారు.మాస కల్యాణ మహోత్సవాన్ని దర్శించుకునేందుకు పరిగి పట్టణంతో పాటు పరిసర గ్రామాల నుంచి పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చారు. ఆలయ పరిసరాలు భక్తుల జయజయధ్వానాలతో, ఆధ్యాత్మిక వాతావరణంతో నిండిపోయాయి. కార్యక్రమం ప్రశాంతంగా, ఘనంగా ముగిసింది.

## మన్యంకొండలో స్వామివారి దర్శనం చేసిన ఏపీ మిథున్‌రెడ్డి







**మహబూబ్‌నగర్.ఫిబ్రవరి 03 (అఖండ భూమి న్యూస్):** మహబూబ్‌నగర్ జిల్లాలో తెలంగాణ తిరుపతిగా ప్రసిద్ధిగాంచిన మహిమాన్విత పుణ్యక్షేత్రం శ్రీ మన్యంకొండ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి వారి బ్రహ్మోత్సవాలు భక్తిశ్రద్ధల మధ్య వైభవంగా కొనసాగుతున్నాయి. ఈ బ్రహ్మోత్సవాల సందర్భంగా టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఏపీ మిథున్‌రెడ్డి స్వామివారి దర్శనం చేసుకుని ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. అనంతరం స్వామివారి ఆశీస్సులు పొంది, రాష్ట్ర ప్రజల శ్రేయస్సు కోసం ప్రార్థించారు. బ్రహ్మోత్సవాల సందర్భంగా ఆలయాన్ని విద్యుద్దీపాల అలంకరణతో సర్వాంగ సుందరంగా ముస్తాబు చేయగా, తెల్లవారుజాము నుంచే భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి స్వామివారి దర్శనం చేసుకున్నారు. ఆలయ ప్రాంగణం అంతా భక్తి పరవశంతో నిండిపోయి, హరిహర నామస్మరణలతో మార్మోగింది. ఈ సందర్భంగా ఏపీ మిథున్‌రెడ్డి మాట్లాడుతూ, శ్రీ మన్యంకొండ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి ఆలయం తెలంగాణ ప్రజల ఆరాధ్య దైవక్షేత్రంగా విరాజిల్లుతుందని పేర్కొన్నారు. స్వామివారి కృపతో రాష్ట్రంలో శాంతి, సౌభాగ్యం, సుభిక్షం నెలకొనాలని ఆకాంక్షించారు. భక్తులకు సౌకర్యాలు మరింత మెరుగుపడేలా చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందని ఆయన అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో నరేందర్‌రెడ్డి, అనిల్‌రెడ్డి, చిన్న అనిల్, శేఖర్‌రెడ్డి, సత్యనారాయణరెడ్డి, మోహన్‌రెడ్డి, శ్రీనాథ్‌రెడ్డి, తోట శివ, సాయి, సంతోష్ తదితరులు పాల్గొని స్వామివారి దర్శనం చేసుకున్నారు. బ్రహ్మోత్సవాలు విజయవంతంగా కొనసాగాలని వారు ఆకాంక్షించారు.

# కొత్తగూడెం కార్పోరేషన్‌పై ఎర్రజెండా ఎగరాలి

శ- ఎంఎల్ఏ కూనంనేని సాంబశివరావు

- సీపీఐ అభ్యర్థులకు బీ-ఫారాల అందజేత





**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా,ఫిబ్రవరి 03 (అఖండ భూమి న్యూస్):** కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్‌పై ఎర్రజెండా ఎగరాలని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం ఎంఎల్ఏ కూనంనేని సాంబశివరావు పిలుపునిచ్చారు. కార్పొరేషన్ ఎన్నికల నేపథ్యంలో బరిలో ఉన్న సీపీఐ అభ్యర్థులకు మంగళవారం స్థానిక శేషగిరి భవన్‌లోని సీపీఐ కార్యాలయంలో ఆయన బీ-ఫారాలను అందజేశారు.ఈ సందర్భంగా కూనంనేని మాట్లాడుతూ,ఈ నెల 11న జరగనున్న కొత్తగూడెం కార్పొరేషన్ ఎన్నికల కోసం సీపీఐ తన అభ్యర్థులను ప్రకటించిందన్నారు. టీడీపీ,ప్రజా సంఘాల మద్దతుతో భారత కమ్యూనిస్టు పార్టీ (సీపీఐ) ప్రజాక్షేత్రంలోకి దిగుతుందని తెలిపారు.సీపీఐ బలపరిచిన అభ్యర్థుల విజయానికి ప్రతి కార్యకర్త సైనికుల్లా పనిచేయాలని, విజయమే లక్ష్యంగా ముందుకు సాగాలని ఆయన పిలుపునిచ్చారు. పూర్తిగా పార్టీ కార్యకర్తల ఆకాంక్షలకు అనుగుణంగానే కొత్తగూడెం కార్పొరేషన్ వ్యాప్తంగా అభ్యర్థులను నిలబెట్టినట్లు తెలిపారు.ఈ నిర్ణయం ముఖ్యమంత్రి లేదా మంత్రులకు వ్యతిరేకంగా తీసుకున్నదన్న భావన అవసరం లేదని,స్థానిక పరిస్థితులు, రాజకీయ సమీకరణాలను దృష్టిలో పెట్టుకుని ఈ నిర్ణయం తీసుకున్నామని స్పష్టం చేశారు.గత రెండేళ్లలో కొత్తగూడెం నియోజకవర్గ వ్యాప్తంగా అనేక సంక్షేమ,అభివృద్ధి పథకాలు అమలయ్యాయని,మారుమూల ప్రాంతాల్లో కూడా మౌలిక సదుపాయాల కల్పనకు నిరంతరం కృషి చేశామని చెప్పారు.ఎన్నడూ జరగని అభివృద్ధి ఈ ప్రాంతంలో జరిగిందని, ప్రజాసంక్షేమమే లక్ష్యంగా పని చేస్తున్నామని తెలిపారు. కార్పొరేషన్ ఏర్పాటుతో పాల్వంచ పరిధిలో 25వ వార్డు తర్వాత మళ్లీ ఎన్నికలు జరుగుతున్నాయని,దీని ద్వారా ఆ ప్రాంత అభివృద్ధి మరింత వేగవంతం కానుందని అన్నారు. కార్పొరేషన్ ఏర్పాటుకు వ్యతిరేకంగా కొందరు శక్తులు కుట్రలు పన్నాయని,వాటిని తిప్పికొట్టుతూ సీపీఐ సమర్పించిన నివేదిక ఆధారంగా ప్రభుత్వం అనతికాలంలోనే కొత్తగూడెం కార్పొరేషన్‌ను ప్రకటించిందన్నారు. ఈ ఎన్నికల్లో ప్రజలు అభివృద్ధిని చూసి ఓటు వేయాలని,సీపీఐ అభ్యర్థులు గెలిస్తే కొత్తగూడెం కార్పొరేషన్ మరింత అభివృద్ధి పథంలో ముందుకు సాగుతుందని చెప్పారు. కార్పొరేషన్‌పై ఎర్రజెండా ఎగరాలంటే ప్రతి కార్యకర్త సైనికుల్లా పనిచేయాలని మరోసారి పిలుపునిచ్చారు.

## అభ్యర్థులకు ఎమ్మెల్యేలతో కలిసి బీఫారాలను అందజేసిన మల్లేశం....





**జనగామ ఫిబ్రవరి 3.(అఖండభూమి న్యూస్):** జనగామ జిల్లా కేంద్రంలోని మున్సిపాలిటీలో బిఆర్ఎస్ తరపున పోటీ చేస్తున్న అభ్యర్థులకు మంగళవారం నాడు జనగామ మున్సిపల్ ఎన్నికల ఇంచార్జి , భువనగిరి పార్లమెంటు నియోజకవర్గం టీఆర్ఎస్ పార్టీ ఇంచార్జి క్యామ మల్లేశం జనగామ ఎమ్మెల్యే పల్ల రాజేశ్వర్ రెడ్డి కార్యాలయంలో బి ఫారాలను అందజేశారు, ఈ కార్యక్రమంలో టీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభ్యర్థులు, తదితరులు పాల్గొన్నారు....

## మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేసిన సర్పంచ్ జ్యోతి



**బొమ్మలరామారం ఫిబ్రవరి 3. (అఖండభూమి న్యూస్):** ది భువనగిరి జిల్లా బొమ్మలరామారం మండలంలోని నాగినేనిపల్లి గ్రామానికి చెందిన గంగారబోయిన నరసింహ ఇటీవల అనారోగ్యంతో మరణించిన విషయం తెలుసుకున్న గ్రామ సర్పంచ్ బట్కిరి జ్యోతి బీరప్ప మంగళవారం నాడు ఉప సర్పంచ్, వార్డు సభ్యులు, పార్టీ నాయకులతో కలిసి నరసింహ నివాసానికి వెళ్లి, కుటుంబ సభ్యులను పరామర్శించి, మనోధైర్యం కల్పించారు. అనంతరం ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్, వార్డు సభ్యులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు....

## అభ్యర్థులకు బీ ఫారమ్‌లను అందజేసిన ప్రభుత్వ విప్ బీర్ల





**యాదగిరిగుట్ట ఫిబ్రవరి 3.(అఖండభూమి న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట పట్టణ కేంద్రంలోని ప్రభుత్వ విప్ కార్యాలయంలో మంగళవారం ప్రత్యేక పూజలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా యాదగిరిగుట్ట మున్సిపాలిటీలో కాంగ్రెస్ పార్టీ తరపున పోటీ చేస్తున్న అభ్యర్థులకు ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బీర్ల ఐలయ్య బి ఫారమ్‌లను అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు ప్రజల ఆశీర్వాదంతో తప్పనిసరిగా గెలుపొందుతారనే విశ్వాసాన్ని వ్యక్తం చేశారు. నామినేషన్ దశలో ఎలా ఉత్సాహంగా బీ ఫారమ్‌లు స్వీకరించామో, అదే ఉత్సాహంతో గెలుపొందిన అనంతరం గెలుపు ధ్రువీకరణ పత్రాలను కూడా ఇదేవిధంగా కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ప్రజల సంక్షేమం, పట్టణ అభివృద్ధి లక్ష్యంగా కాంగ్రెస్ పార్టీ నిరంతరం పనిచేస్తుందని హామీ ఇచ్చారు, యాదగిరిగుట్ట మున్సిపాలిటీలో కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించి అభివృద్ధి పథంలో పట్టణాన్ని ముందుకు తీసుకెళ్లాలని ఆయన ప్రజలను కోరారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభ్యర్థులు, అభిమానులు, పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు....

## పులి భయం నుండి ప్రజలకు రక్షణ కల్పించాలి

పులి సంచారంపై ప్రభుత్వ విప్ బీర్ల మరోసారి స్పందన...

పులి సంచారంపై కలెక్టర్ హనుమంతరావుకు ఫోన్ చేసిన అయిలయ్య...



**యాదగిరిగుట్ట ఫిబ్రవరి 3. (అఖండభూమి న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లాలో ఇటీవల పులి సంచారం నేపథ్యంలో ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బీర్ల అయిలయ్య మరోసారి స్పందించారు. ఈ విషయంపై ఆయన జిల్లా కలెక్టర్ హనుమంతరావుతో చరవాణిలో మాట్లాడి పరిస్థితిని సమీక్షించారు. పులి సంచారం వల్ల ప్రజల్లో భయాందోళనల నుండి కాపాడాలని సూచించారు., వెంటనే అటవీ శాఖ అధికారులతో రివ్యూ సమావేశం ఏర్పాటు చేయాలని కలెక్టర్‌ను ఆదేశించారు. పులి దాడులను కట్టడి చేసేందుకు తక్షణమే అవసరమైన చర్యలు చేపట్టాలని సూచించారు, ఇందుకోసం ప్రత్యేక బృందాన్ని ఏర్పాటు చేసి ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేయాలని చెప్పారు. ఈ ప్రాంత రైతులు, ప్రజల పశువుల రక్షణకు ప్రభుత్వం పూర్తి బాధ్యత తీసుకోవాలని ఆదేశించారు, ఎలాంటి నష్టం జరగకుండా ముందస్తు చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందని ఈ సందర్భంగా ఆయన స్పష్టం చేశారు. ప్రజలు ఆందోళన చెందకుండా అధికారులు అప్రమత్తంగా వ్యవహరించాలని ఆదేశించారు....

## ముత్యంపేటలో వాడవాడలా ఎల్లమ్మకు బోనాలు ఊరేగింపు



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి; ఫిబ్రవరి 03 (అఖండ భూమి న్యూస్):** కామారెడ్డి జిల్లా దోమకొండ మండలం ముత్యంపేట్ గ్రామంలో ఈనెల 2న ప్రారంభమైన ఎల్లమ్మ ఉత్సవాలు గౌడ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా జరుపుకుంటున్నారు. మంగళవారం ఉదయం రేణుక ఎల్లమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మవారికి అభిషేకాలు, తీర్థ ప్రసాద వినియోగం నిర్వహించారు. ఆలయం కు వచ్చిన భక్తులకు ఆలయ కమిటీ వారు భారీ ఏర్పాట్లు చేశారు. సాయంత్రం గౌడ సంఘం ఆధ్వర్యంలో అన్ని వాడాల నుండి బోనాలను తీసి డప్పు వాయిద్యాలతో, శివసత్తులు నాటి నృత్యములతో అమ్మవారికి భక్తిశ్రద్ధలతో సమర్పించారు. నాలుగవ తేదీన చక్కర తీర్థం, జాతర ఉత్సవాలు, ఒగ్గు కథ కాలక్షేపం నిర్వహిస్తారు. రాత్రి 8 గంటలకు మిద్దె రామ గౌడ్ మనవడి మిత్ర బృందంతో ఒగ్గు కథ కాలక్షేపం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ముత్యంపేట్ గ్రామ గౌడ సంఘం ప్రతినిధులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఆలేరు మున్సిపల్ అభ్యర్థులకు బీ ఫారమ్‌లను అందజేసిన ఎమ్మెల్యే అయిలయ్య....



**ఆలేరు ఫిబ్రవరి 3.(అఖండభూమి న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణ కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మంగళవారం నాడు ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బీర్ల ఐలయ్య ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆలేరు మున్సిపాలిటీలో కాంగ్రెస్ పార్టీ తరపున పోటీ చేస్తున్న అభ్యర్థులకు బి ఫారమ్‌లను అందజేశారు. అనంతరం మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు ప్రజల ఆశీర్వాదంతో విజయం సాధించాలని పిలుపునిచ్చారు. అభ్యర్థుల నామినేషన్ ప్రక్రియలో చూపించిన ఉత్సాహాన్ని మరింత ముందుకు తీసుకు వెళ్తూ, విజయోత్సవాలు నిర్వహించాలని ఈ సందర్భంగా ఆయన పార్టీ శ్రేణులకు సూచించారు. మున్సిపాలిటీ అభివృద్ధి కోసం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తుందని హామీ ఇచ్చారు. ప్రతిపక్షాల కుట్రలను తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి ప్రధాన కార్యదర్శిలు జనగాం ఉపేందర్ రెడ్డి, పల్లె శ్రీనివాస్, పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభ్యర్థులు, తదితరులు పాల్గొన్నారు....

## బిఆర్ఎస్ పార్టీలో చేరిన పలువురు....





**ఆలేరు ఫిబ్రవరి 3. (అఖండభూమి న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా పాలేరు మున్సిపాలిటీ పరిధిలోని రెడ్డిగూడెంకు చెందిన కిష్టపాటి పున్నారెడ్డి, ఎర్రం శ్రీకాంత్ రెడ్డి, కిష్టపాటి నరేందర్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డిలతో కలిసి సుమారు 50 మంది నాయకులు మంగళవారం నాడు ఆలేరు మాజీ ఎమ్మెల్యే, బిఆర్ఎస్ పార్టీ ఆలేరు నియోజకవర్గం ఇంచార్జి గొంగిడి సునీత మహేందర్ రెడ్డి సమక్షంలో గులాబీ గూటికి చేరారు. ఈ సందర్భంగా ఆమె వారికి బిఆర్ఎస్ పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మున్సిపల్ ఎన్నికలలో బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థుల గెలుపు కోసం కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆలేరు మాజీ మున్సిపల్ చైర్మన్ వస్పరి శంకరయ్య, బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు పుట్ట మల్లేష్ గౌడ్, మాజీ జెడ్పిటిసి సభ్యులు బోట్ల పరమేశ్వర్, యాదగిరిగుట్ట సింగిల్ విండో చైర్మన్ ఇమ్మడి రామ్ రెడ్డి, 12 వార్డ్ అభ్యర్థి మోర్తల సునీత రమణారెడ్డి, ఎనిమిదవ వార్డు అభ్యర్థి పాషకంటి శ్రీనివాస్, నాయకులు మాదాని ఫిలిప్స్, కొలుపుల హరినాథ్, ఆడెపు బాలస్వామి, కర్రే అశోక్, ఎలుగల హరికృష్ణ, యాట విజయలక్ష్మి, జ్యోతి, బేతి రాములు, ఎన్నికల ఇంచార్జ్ శ్రీనివాసులు, నిర్మల, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు....

## కాంగ్రెస్ పార్టీ మెజార్టీ స్థానాలు గెలవబోతోంది ఎమ్మెల్యే బీయంఆర్





**తాండూర్. ఫిబ్రవరి 03. (అఖండ భూమి న్యూస్ ) :** తాండూర్ మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ మెజార్టీ స్థానాలు సాధించి మున్సిపల్ పీఠాన్ని కైవసం చేసుకుంటుందని ఎమ్మెల్యే బీయంఆర్ ధీమా వ్యక్తం చేశారు. పట్టణంలోని తన క్యాంప్ కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థులు, పార్టీ ఇంచార్జీలతో నిర్వహించిన సమావేశంలో ఆయన అభ్యర్థులకు దిశానిర్దేశం చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే బీయంఆర్ మాట్లాడుతూ... కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల ఎంపికలో సామాజిక న్యాయాన్ని కచ్చితంగా పాటించిందన్నారు. బీసీలకు 15, మైనారిటీలకు 9, ముదిరాజ్ సామాజిక వర్గానికి 5, కుర్మ సామాజిక వర్గానికి 1, గౌడ సామాజిక వర్గానికి 1, బ్రాహ్మణ సమాజానికి 1, వైశ్యులకు 1, వీరశైవులకు 4, ఎస్టీ సామాజిక వర్గానికి 1, ఎస్సీ సామాజిక వర్గానికి 3, ఉప్పరి సామాజిక వర్గానికి 1, మున్నూరు కాపులకు 3, రెడ్డి సామాజిక వర్గానికి 1 స్థానాన్ని కేటాయిస్తూ అన్ని వర్గాలకు సముచిత ప్రాతినిధ్యం కల్పించామని తెలిపారు. కష్టపడి పనిచేసిన కార్యకర్తలకు కాంగ్రెస్ పార్టీ తరపున బీ--ఫారాలు అందించడం జరిగిందన్నారు. ప్రజల ఆశీర్వాదం పూర్తిగా కాంగ్రెస్ పార్టీపై ఉందని, అభ్యర్థులు ప్రతి ఓటరును ప్రత్యక్షంగా కలిసి ఆశీర్వాదం కోరాలని సూచించారు. చివరి ఓటు బ్యాలెట్ బాక్సులో పడే వరకు అప్రమత్తంగా ఉండాలని, ప్రతిపక్షాలు రెచ్చగొట్టే ప్రయత్నాలు చేస్తున్నా వాటిని పట్టించుకోకుండా సంయమనం పాటించాలని హితవు పలికారు. రెండేళ్ల ప్రజాపాలనలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతి కుటుంబానికి సంక్షేమ పథకాలు అందించిందని తెలిపారు. గతంలో ఎప్పుడూ చేయని అభివృద్ధి పనులను ఈ రెండేళ్లలో తాండూర్ మున్సిపాలిటీలో అమలు చేశామని అన్నారు. ప్రభుత్వం చేసిన పనులు ప్రజలకు అర్థమయ్యే విధంగా ఓటర్లకు వివరించే బాధ్యత అభ్యర్థులు, పార్టీ నాయకులదేనని స్పష్టం చేశారు. మొత్తం 30 స్థానాలకు పైగా కాంగ్రెస్ పార్టీ విజయం సాధిస్తుందని, మున్సిపల్ పీఠం కాంగ్రెస్ వశమేనని ఎమ్మెల్యే బీయంఆర్ ధీమా వ్యక్తం చేశారు. అభ్యర్థులు పార్టీ ఇంచార్జీలతో సమన్వయంతో పనిచేసి విజయాన్ని సాధించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ధారా సింగ్, మున్సిపల్ ఎన్నికల పరిశీలకుడు నరేందర్ రాంశెట్టి, కోఆర్డినేటర్లు ఇఫ్తాకర్, అశోక్ కుమార్, పట్టణ అధ్యక్షుడు హబీబ్ లాల్‌తో పాటు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు, వార్డు ఇంచార్జీలు, పట్టణ నాయకులు పాల్గొన్నారు.

## మున్సిపాలిటీ అభివృద్ధి కోసం టిఆర్ఎస్ పార్టీ అభ్యర్థులను గెలిపించాలి



**యాదగిరిగుట్ట ఫిబ్రవరి 3.(అఖండభూమి న్యూస్):** మున్సిపల్ ఎనికలలో భాగంగా ఈరోజు యాదగిరిగుట్ట మున్సిపాలిటీలోని 5వ వార్డులో మంగళవారం నాడు ఆలేరు మాజీ ఎమ్మెల్యే, బిఆర్ఎస్ పార్టీ ఆలేరు నియోజకవర్గం ఇంచార్జి గొంగిడి సునీత మహేందర్ రెడ్డి గడప గడప తిరుగుతూ బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి మానుపాటి పరుశరాములు కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభ్యర్థులు, తదితరులు, పాల్గొన్నారు....